

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

## ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

గురువారం | 9 | అక్టోబర్ | 2025 | పేజీలు : 22





# స్థానిక ఎన్నికలకు లైన్ క్లియర్

- నేటి నుండి అక్టోబర్ 11 వరకు నామినేషన్ల స్వీకరణ
- స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని
- నోటిఫికేషన్ జారీ నిలిపి వేయాలని కోరిన పిటిషనర్
- యథావిధిగా నోటిఫికేషన్ ఇచ్చుకోవచ్చన్న హైకోర్టు
- కేసు విచారణ నేటి మధ్యాహ్నానికి వాయిదా
- పల్లెల్లో ఎన్నికల కోలాహలం

**సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, అక్టోబర్ 8, మేజర్ న్యూస్:** స్థానిక ఎన్నికలకు లైన్ క్లియర్ అయింది. పల్లెలో ఎన్నికల కోలాహలం నెలకొంది. . ఎంపిటిసి, జెడ్పిటిసి ఎన్నికలకు సంబంధించి మొదటి విడత ఎన్నికల నోటిఫికేషన్ నేడు(అక్టోబర్ 9) ఉదయం 10.30 గంటలకు విడుదల చేయాలని ఎన్నికల సంఘం అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. అక్టోబర్ 9 (నేటి) నుండి అక్టోబర్ 11 వరకు ప్రతి రోజు ఉదయం 10,30 సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్లను స్వీకరించాలన్నారు. ఎంపిటిసి , జెడ్పిటీసీ స్థానాలకు సంబంధిత రిటర్నింగ్ అధికారుల వద్ద నామినేషన్ దాఖలు చేసేందుకు వీలుగా అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఎన్నికల సంఘం ఆదేశించింది. ప్రతి నామినేషన్ కేంద్రల వద్ద పూర్తి స్థాయిలో బందోబస్తు కల్పించాలన్నారు మిగతా 2లో..

## బాణాసంచా విక్రయ కేంద్రాల అనుమతికై దరఖాస్తు చేసుకోండి

వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్




2 లో

## నాటు బాంబు పేలి కాలుకు తీవ్ర గాయాలు



3 లో

## జిల్లా ఆసుపత్రిలో నిర్లక్ష్యం తారాస్థాయికి..!

- ల్యాబ్ రిపోర్టులు ఆలస్యం, పేషెంట్లకు ఇబ్బందులు
- స్కానింగ్ పరిమితం, మూలకుపడ్డ 2-డిఈకో మిషన్
- పైకప్పు నుంచి నీరు కారుతుంటే కూడా స్పందనలేని అధికారులు
- మెడికల్ కాలేజీ వచ్చినా సేవలు మాత్రం అంతంతే
- ప్రభుత్వ దవాఖానాలో ప్రైవేటు శాంపిల్స్ టెస్టులు..?



6 లో

## మహబూబాబాద్ కు మహర్దశ

- మెగా ఫ్లైట్ మెయింటెనెన్స్ డిపో ఏర్పాటు
- ఫలించిన ఎంపీ బలరాం కృషి
- వేలాది మంది స్థానికులకు ఉపాధి



2 లో

# స్థానిక ఎన్నికల కు లైన్ క్లియర్

మొదటి పేజీ తరువాయి..

నామినేషన్ల పరిశీలన నవంబర్ 12 న సాయంత్రం 5 గంటల వరకు పూర్తి చేసి చెల్లుబాటైనా నామినేటెడ్ అభ్యర్థుల జాబితాను ప్రకటించాలని, అభ్యర్థుల జాబితా పై అప్పీళ్ల కోసం నవంబర్ 13 సాయంత్రం 5 గంటల వరకు గడువు ఉంటుందని, నవంబర్ 14 నాడి అప్పీళ్ల పరిష్కరించాలని, నామినేషన్ల ఉప సంహరణకు నవంబర్ 15 మధ్యాహ్నం మూడు గంటల వరకు గుడువు ఉంటుందని తెలిపారు. అదే రోజు పోటీ చేసే అభ్యర్థుల జాబితా ప్రచురణ చేయాలని ఎన్నికల సంఘం ఆదేశించినట్లు అధికారులు తెలిపారు. బీసీ రిజర్వేష పై ఉత్కంఠ కొనసాగుతుంది. బీసీ రిజర్వేషన్ బిల్లు పై హై కోర్టులో నాలుగు గంటలకు పైగా వాడీవేడిగా వాదోపవాదనలు జరిగాయి. ఇరు పక్షాల వాదనలను విన్న ఉన్నత న్యాయస్థానం కేసు విచారణ ను నేటి మధ్యాహ్నానికి వాయిదా వేసింది. గురువారం(నేడు) ఉదయం జారీ అయ్యే నోటిఫికేషన్ కు పై స్టే ఇవ్వాలన్ని పిటిషనర్ అభ్యర్థనను కోర్టు పట్టించుకోలేదు. దీంతో షెడ్యూల్ ప్రకారం నోటిఫికేషన్ విడుదల చేయడానికి ఎన్నికల సంఘం అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. ఎంపిటిసి, జెడ్పిటీసీ ఎన్నికలను రెండు విడతలో సర్పంచ్ ఎన్నికలను మూడు విడతల్లో నిర్వహించనున్నట్లు ఎన్నికల కమిషనర్ తెలిపారు.మొదట ఎంపిటిసి, జెడ్పిటీసీ ఎన్నికలు తరువాత వార్డులు, సర్పంచ్ ఎన్నికలు నిర్వహించన ఎన్నారు. అక్టోబర్ 9(నేటి) నుండి ఎన్నికల ప్రక్రియ మొదలవుతుంది

## బాణాసంచా విక్రయ కేంద్రాల అనుమతికై దరఖాస్తు చేసుకోండి

### వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్




హనుమకొండ సూర్య ప్రతినిధి, అక్టోబర్ 8 మేజర్ న్యూస్: తాత్కాలిక బాణాసంచా విక్రయాలతో పాటు బాణాసంచా నిల్వ చేసుకొనేందుకు అనుమతి కోసం ఆసక్తి కల్గిన వ్యక్తులు, సంస్థలు దరఖాస్తు చేసుకోవాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ బుధవారం ప్రకటన విడుదల చేశారు. దరఖాస్తు చేసుకునే వారు దరఖాస్తు ఫారంతో తప్పనిసరిగా అగ్నిమాపక విభాగం అధికారులు జారీచేసిన ఎన్. ఓ. సి తో పాటు, ప్రవేట్ స్థలాల్లో ఏర్పాటు చేస్తున్నట్లు అయితే స్థల యజమాని అనుమతి పత్రం, అలాగే ప్రభుత్వ స్థలాల్లో అయితే సంబందిత ప్రభుత్వ అధికారుల అనుమతి పత్రం, పక్క నిర్మాణాల్లో ఏర్పాటు చేసుకున్నట్లు అయితే పక్కవారి అనుమతితో పాటు పక్క భవన బ్లూ ప్రింట్ తో పాటు స్టేట్ బ్యాంక్ అఫ్ ఇండియా, ఆదాలట్ శాఖలో ఎనిమిది వందల రూపాయలు ప్రభుత్వ ఖజానాకు జామచేసినట్లుగా బ్యాంక్ చాలన్ తో దరఖాస్తుదారులు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. పూర్తి చేసిన దరఖాస్తులను అక్టోబర్ 16వ తేదీలోపు సంబంధిత జోన్లకు చెందిన డీసీపీ స్థాయి అధికారులకు దరఖాస్తు అందజేయాలని పోలీస్ కమిషనర్ తెలిపారు. వచ్చిన దరఖాస్తులను పరిశీలించిన అనంతరం సంబంధిత అధికారులు బాణాసంచా అనుమతులు జారీ చేస్తారని సిపి తెలిపారు.

## నాటు బాంబు పేలి కాలుకు తీవ్ర గాయాలు

ములుగు క్రైమ్,అక్టోబర్ 08: (మేజర్ న్యూస్ సూర్య ): ములుగు జిల్లా ములుగు మండలం మదనపల్లి గ్రామానికి చెందిన కుంటమల్ల సాంబయ్య అనే రైతు జగన్నపేట సమీపంలో ఉన్న తన వరి పంట పొలంలో గట్లకు గడ్డి మందు పిచికారి చేస్తుండగా ఒకసారిగా నాటుబంబు పెరగడంతో సాంబయ్య కాళ్లకు తీవ్ర గాయాలైనవి వెంటనే కుటుంబ సభ్యులు హాస్పిటల్ కు తరలించగా వైద్యులు ప్రధమ చికిత్స అందించిన తర్వాత మెరుగైన వైద్యం కోసం వరంగల్ ఎంజీఎం కు తరలించారు.దీనిపై ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# స్థానిక సంస్థల ఎన్నికలు సజావుగా నిర్వహించుటకు అన్ని ఏర్పాట్లు చేశాం

### నేడు మొదటి విడతలో 5 మండలాల్లోని 64 ఎంపీటీసీ నామినేషన్ల స్వీకరణ

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



వరంగల్, అక్టోబర్ 8 మేజర్ న్యూస్ సూర్య: జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికలు సజావుగా నిర్వహించుటకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ డాక్టర్ సత్య శారద నేడు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రెండు విడతల్లో జడ్పిటిసి, ఎంపిటిసి స్థానాలకు, రెండు విడతల్లో గ్రామ పంచాయతీలకు( సర్పంచ్, వార్డు సభ్యులు)ఎన్నికలు నిర్వహించనున్నామని తెలిపారు. అక్టోబర్ 23 న మొదటి విడతలో వరంగల్ రెవిన్యూ డివిజన్ పరిధిలోని గీసుగొండ, సంగెం, రాయపర్తి, పర్వతగిరి, వర్ధన్నపేట మండలాల్లో ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికలు జరుగుతాయని తెలిపారు. అక్టోబర్ 27 తేదీన రెండవ విడతలో నర్సంపేట రెవెన్యూ డివిజన్ పరిధిలోని చెన్నారావుపేట, దుగ్గొండి, నల్లబెల్లి, నెక్కొండ, నర్సంపేట, ఖనాపూర్ మండలాల్లో జడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికలు జరుగుతాయని పేర్కొన్నారు.సర్పంచ్ లు, వార్డు సభ్యులకు జిల్లాలో రెండు విడతలుగా ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. నవంబర్ 4వ తేదీన రెండవ విడతలో 5 మండలాలలో 157 సర్పంచ్, 1350 వార్డు మెంబర్లకు, నవంబర్ 8వ తేదీన మూడవ విడతలో 6 మండలాలలో 160 సర్పంచ్, 1404 వార్డు సభ్యులకు, ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మొత్తంగా జిల్లాలోని 317 గ్రామపంచాయతీలలో 2 వేల 754 వార్డులకు ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. సర్పంచ్, వార్డు, సభ్యుల ఎన్నికలకు సంబంధించి పోలింగ్ నిర్వహించిన అదే రోజు ఫలితాలు వెలుపడతాయని అన్నారు. జడ్పిటిసి, ఎంపిటిసి ఓట్ల లెక్కింపు నవంబర్ 11న ఉంటుందని అన్నారు.నేడు మొదటి విడతలో జిల్లాలోని 5 మండలాలలోని ఐదు జడ్పిటిసి స్థానాలకు నామినేషన్ సేకరించడం జరుగుతుందన్నారు. జిల్లాలో మొత్తం 130 ఎంపీటీసీ స్థానాలకు 694 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అందులో 303 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి వెబ్ కాస్టింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.అదేవిధంగా జిల్లాలో 317 గ్రామ పంచాయతీలకు గాను 2754 కూలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు , అందులో 69 గ్రామపంచాయతీలలోని 24 వార్డులు క్రిటికల్ గా, 88 గ్రామపంచాయతీల్లోని 780 వార్డులో సెన్సిటివ్ గా, 5 గ్రామపంచాయతీల్లోని 58 వార్డులను హైపర్ సెన్సిటివ్గా గుర్తించి ఎన్నికలు సజావుగా జరుగుటకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. జిల్లాలో మూడు ఎస్ ఎస్ టి బృందాలు, 22 ఎఫ్ ఎస్ టి బృందాలు (ప్రతి మండలానికి ఇద్దరు చొప్పున) , 11 అకౌంటింగ్ బృందాలు,11 అసిస్టెంట్ ఎక్స్పెండిచర్ అబ్జర్వర్లు, 2 కాల్ సెంటర్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.మొదటి విడతలో జరిగే ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికలకు ఐదు మండలాలకు 23 జోన్లుగా 50 లలో 50 మంది పోలీసు సిబ్బంది ఉండేలా, అదేవిధంగా రెండో విడతలో ఆరు మండలాలలో జరిగే ఎన్నికలకు 29 జోన్లు, 56 రూట్లు, 56 పోలీస్ సిబ్బందిని నియమించినట్లు తెలిపారు.నాలుగో తేదీన జిల్లాలోని ఐదు మండలాలలో జరిగే సర్పంచ్ ఎన్నికలకు 25 జోన్లు, 57 రూట్లు, 57 పోలీస్ బలగాలను, అదేవిధంగా 3వ విడతలో నవంబర్ 8వ తేదీన 6 మండలాలలో జరిగే ఎన్నికలకు 27 జోన్లు 55 రూట్లు 55 పోలీస్ సిబ్బందిని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ప్రతి మండల కేంద్రంలో డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ సెంటర్లను ఏర్పాటు చేశామన్నారు.ఎన్నికల నిర్వహణకు జిల్లా కేంద్రంలోని ఏనుమాముల మార్కెట్ యార్డులోని గోడౌన్ నెంబర్ 8ఏ, 17ఏ, 17బి, 17సి కౌంటింగ్ సెంటర్లు, స్ట్రాంగ్ రూములను ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికలకు మొదటి విడతలో 1666 (20% రెజర్వ్ తో కలిపి) పెద్ద జంబో బ్యాలెట్ బాక్స్ లు అవసరం ఉండగా 3319 ఉన్నాయని, 564 మీడియం బ్యాలెట్ బాక్స్ లు మొత్తం 3883 సిద్దంగా ఉన్నాయన్నారు.రెండవ విడతలో 3304 బ్యాలెట్ బాక్స్ లో అవసరం ఉండగా 3319 అందుబాటులో ఉన్నాయని,564 మీడియం బాక్సులు మొత్తం 3883 సిద్ధంగా ఉన్నాయని అన్నారు.ఎం సి సి ఉల్లంఘన ఎన్నికల ఏమైనా సమస్యల పరిష్కారానికి హెల్ప్ డేస్ ద్వారా సహాయం పొందవచ్చని తెలిపారు. ఎన్నికలు నిష్పక్షపాతంగా ప్రశాంతంగా జరుగుటకు అందరూ సహకరించాలని కోరారు.

# సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పై దాడి భారత ప్రజాస్వామ్యం పై దాడి

### ఈ దాడిని ఖండించిన తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు పంతం సురేందర్



తొర్రూరు అక్టోబర్ 8 మేజర్ న్యూస్ (సూర్య) : భారత దేశ ప్రధాన న్యాయమూర్తి పై దాడి యావత్ దేశ ప్రజాస్వామ్యం పై దాడిగా పరిగణిస్తున్నామని దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు పంతం సురేందర్ అన్నారు. 140 కోట్ల మంది భారతీయ ప్రజలకు అత్యంత గౌరవనీయమైన స్థానం లో ఉన్న సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పై దాడి మత ఉన్మాదపు వికృత చర్యాని ఉపేక్షించేది లేదన్నారు. తొర్రూరు డివిజన్ కేంద్రంలో.సురేందర్ మాట్లాడుతూ. శాసన,అధికారిక వర్గం కంటే ఎంతో విలువ ఉన్న న్యాయ వ్యవస్థ పై దేశ ప్రజలకు నమ్మకం ఉన్నదన్నారు. సుప్రీంకోర్టులో నల్లకోటు రూపంలో ఉన్న హిందుత్వ తాలిబాన్ దాడి అనాగరిక చర్య అని అన్నారు. భారత స్వాతంత్ర పోరాటంలో కీలక పాత్ర పోషించి అహింసను బోధించిన మహాత్మా గాంధీని కూడా నాదూరం గాడ్సే హిందూ వాది అత్యంత కిరాతకంగా చంపిన నీచ్చచరిత్ర ఆర్ స్ స్ దన్నారు. ఇటీవల రిటైర్ సుప్రీం కోర్టు జడ్జి సుదర్శన్ రెడ్డి ఉపరాష్ట్రపతిగా పోటీ చేస్తున్న సమయంలో కూడా నేటి దేశ హోం శాఖ మంత్రి బాధ్యత రాహిత్యమైన వ్యాఖ్యలు చేసి తన స్థాయిని దిగజార్చుకున్నారని, నైతికత ఉంటే తన పదవికి ఆనాడే రాజీనామా చేయాల్సిందని అన్నారు. తను నేటికీ హోం శాఖ మంత్రిగా కొనసాగటం ఈ దేశ దౌర్భాగ్యం అని అన్నారు. దాని కొనసాగింపుగానే సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పై గౌరవనీయమైన నల్లకోటు లాయర్ రూపం తో చెప్పు విసరటం ఖచ్చితంగా హిందూ మతోన్మాదుల ఉన్మాద చర్య గా భావిస్తున్నామన్నారు. ఈ దుర్మార్గుడిపై ఉరిశిక్ష విధించాలని సురేందర్ డిమాండ్ చేశారు.అనని మాటలను అన్నారని మనుధర్మాన్ని నిలువెల్లా వంట పట్టించుకున్న హిందుత్వ శక్తుల ప్రోర్బలంతో దేశంలో మరెన్నోఅమానుషం దుర్ఘటనలు జరుగుతున్నాయని అన్నారు. ఇలాంటి వారి మూలంగా దేశవ్యాప్తంగా దళిత బహుజనులపై అనేక దాడులు జరుగుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగ స్ఫూర్తితో దేశ అత్యున్నత న్యాయస్థానానికి ప్రధాన న్యాయమూర్తిగా ఎదిగిన ఒక దళితుడు ఉండటం జీర్ణించుకోవటం లేదన్నారు.ఇలాంటి దుర్మార్గానికి వేరే వ్యక్తులు పాల్పడితే ఈపాటికి దేశం అట్టుడికి పోయేదన్నారు. భారత రాజ్యాంగం మీద ప్రమాణం చేసి అధికారంలోకి వచ్చిన కేంద్ర ప్రభుత్వం ఇలాంటి చర్యలను మొసలి కన్నీరు కార్చడం మానుకొని నిర్దిష్టమైన చర్యలు తీసుకొని ఈ లాంటి ప్లాను ప్రకారం జరుగుతున్న దాడులు పునరావృతం కాకుండా గట్టి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.నిందితునిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని అత్యున్నత న్యాయస్థానం ప్రధానికే రక్షణ లేకపోతే ఈ దేశంలో ఎవరికీ రక్షణ ఉంటదని ఆయన ఎద్దేవా చేశారు కావున నిందితుణ్ణి వెంటనే ఎన్కౌంటర్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు లేనియెడల తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ నుండి దశల వారి ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. ప్రజాస్వామిక వాదులు లౌకిక శక్తులు ప్రజా వెలువలను సృష్టిస్తారని హెచ్చరొచ్చారు. ఇలాంటి మతోన్మాద మూకాలను కుల పిచ్చి గాళ్లను ఈ దేశం నుంచి దేశ బహిష్కరణ చేయాలని డిమాండ్ చేశారు.

# నామినేషన్ల స్వీకరణకు పటిష్ట ఏర్పాట్లు

### రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ. రాణి కుముదిని

### మొదటి విడత ఎన్నికల నోటిఫికేషన్ సజావుగా జారీ చేయాలి

### స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన ఎన్నికల సంఘం కమీషనర్




హనుమకొండ సూర్య ప్రతినిధి, అక్టోబర్ 8, మేజర్ న్యూస్: స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ల స్వీకరణకు పటిష్ట ఏర్పాటు చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ. రాణి కుముదిని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ. రాణి కుముదిని జిల్లా కలెక్టర్ లతో బుధవారం సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ , అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ రాణి కుముదిని మాట్లాడుతూ ఎంపీటీసీ, జెడ్పిటిసి ఎన్నికలకు సంబంధించి మొదటి విడత ఎన్నికల నోటిఫికేషన్ అక్టోబర్ 9న ఉదయం 10.30 గంటల వరకు విడుదల చేయాలని అన్నారు.నోటిఫికేషన్ జారీ చేయడంతో పాటు ఎంపీటీసీ జడ్పిటిసి పరిధిలోని ఓటరు జాబితా వివరాలను ప్రచురించాలని అన్నారు . అక్టోబర్ 9 నుంచి అక్టోబర్ 11 వరకు ప్రతిరోజు ఉదయం 10:30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్లను స్వీకరించాలని అన్నారు.ఎంపీటీసీ, జడ్పిటిసి స్థానాలకు సంబంధిత రిటర్నింగ్ అధికారులు వద్ద నామినేషన్ దాఖలు చేసేందుకు వీలుగా అవసరమైన ఏర్పాట్లు చేయాలని, ప్రతి నామినేషన్ కేంద్రం వద్ద పూర్తి స్థాయి బందోబస్తు కల్పించాలని అన్నారు. నామినేషన్ల పరిశీలన నవంబర్ 12న సాయంత్రం 5 గంటల వరకు పూర్తి చేసి చెల్లుబాటైనా నామినేటెడ్ అభ్యర్థుల జాబితాను ప్రకటించాలని అన్నారు.అభ్యర్థుల జాబితా పై అప్పీళ్ళ కోసం నవంబర్ 13 సాయంత్రం 5 గంటల వరకు గడువు ఉంటుందని, నవంబర్ 14 నాడు ఆపిళ్ళ పరిష్కరించాలని, నామినేషన్ల ఉపసంహరణకు నవంబర్ 15 మధ్యాహ్నం మూడు గంటల వరకు గడువు ఉంటుందని, అదే రోజు పోటీ చేసే అభ్యర్థుల జాబితా ప్రచురణ చేయాలని అన్నారు . నామినేషన్ల స్వీకరణ, పరిశీలన,అప్పీళ్ళ పరిష్కారం, గుర్తుల కేటాయింపు, పోటి చేసే అభ్యర్థుల ప్రకటన పకడ్బందీగా జరిగేలా అవసరమైన మార్గదర్శకాల జిల్లా ఎన్నికల అధికారులు జారీ చేయాలని అన్నారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ స్నేహ శబరీష్, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, ఇతర అధికారులతో కలిసి హాజరైనారు. వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ స్నేహ శబరీష్ జిల్లాకు సంబంధించి ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల నోటిఫికేషన్, నామినేషన్ల స్వీకరణ గురించిన వివరాలు వెల్లడిస్తూ జిల్లాలో మొదటి విడతలో జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల నోటిఫికేషన్, నామినేషన్ల స్వీకరణకు అన్నీ ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. జిల్లాలో మొదటి విడతలో ఆరు మండలాల్లో ఆరు జడ్పిటిసి స్థానాలకు, 67 ఎంపీటీసీ స్థానాలకు నామినేషన్ల స్వీకరణకు ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు. నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ సజావుగా సాగేవిధంగా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలియజేయగా రాష్ట్ర ఎన్నికల అధికారి రాణి కుముదుణి స్పందిస్తూ నామినేషన్ల స్వీకరణ, బందోబస్త్, తదితర అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి ప్రశాంతంగా సాగేవిధంగా చర్యలు చేపట్టాలని సూచించారు.కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మీ రమాకాంత్, జడ్పీ సీఈవో రవి, ఎంసీసీ నోడల్ అధికారి ఆత్మారామ్, తదితరులు పాల్గొన్నారు.



# స్థానిక సంస్థల ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు చేయాలి

### రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుమిదిని

### వీడియో కాన్ఫరెన్స్ లో అధికారులకు ఆదేశాలు



భూపాలపల్లి,సూర్య ప్రతినిధి అక్టోబర్ 08 మేజర్ న్యూస్: జడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికల నామినేషన్ల స్వీకరణకు అన్ని ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుమిదిని ఆదేశించారు. బుధవారం రాష్ట్ర ఎన్నికల కార్యాలయం నుండి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి నోటిఫికేషన్ జారీ, నామినేషన్ల స్వీకరణ, పరిశీలన, ఉపసంహరణ తదితర అంశాలపై సమీక్షించారు.భూపాలపల్లి జిల్లా ఐడిఓసి కార్యాలయం నుండి సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, శ్రీమతి విజయలక్ష్మి, ఏఎస్పి నవీన్ కుమార్, డిపిఓ శ్రీలత, డిపిఆర్వో శ్రీనివాస్, సీపీఓ బాబురావు తదితర అధికారులు ఈ వీడియో కాన్ఫరెన్స్లో పాల్గొన్నారు జిల్లాలో 6 జడ్పిటిసి 58 ఎంపిటిసి స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయని సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్ తెలిపారు. నామినేషన్ల స్వీకరణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. ప్రతి మండలంలో ఎంపీడీవో కార్యాలయంలోనే జడ్పిటిసి, ఎంపిటిసి నామినేషన్ల స్వీకరణ జరుగుతుందని తెలిపారు.జిల్లాలో ఎంపిటిసి ఎన్నికల కోసం 19 రిటర్నింగ్ అధికారులను, జడ్పిటిసి ఎన్నికల కోసం 6 రిటర్నింగ్ అధికారులను నియమించినట్లు ఆయన తెలిపారు. ఎన్నికల ప్రక్రియను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు ఆర్ ఓ, ఏ ఆర్ ఓ లకు శిక్షణా కార్యక్రమాలు పూర్తి చేసినట్లు తెలిపారు. నామినేషన్ల స్వీకరణ సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా తగిన బందోబస్తు ఏర్పాట్లు చేయనున్నట్లు సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్ స్పష్టం చేశారు.



# ఎన్నికల నిర్వహణకు సమిష్టిగా కృషి చేయాలి

### ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా చూడాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



భూపాలపల్లి సూర్య ప్రతినిధి అక్టోబర్ 08 మేజర్ న్యూస్:ఎన్నికల నిర్వహణకు సమిష్టిగా కృషి చేయాలని ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా చూడాలని జిల్లాలో మొదటి విడత జరుగనున్న జడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికల నోటిఫికేషన్ జారీ, నామినేషన్లు స్వీకరణ, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలు, భద్రతా ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ బుధవారం టెలి కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా అధికారులు, రిటర్నింగ్ అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీవోలను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 6 జడ్పిటిసి, 58 ఎంపిటిసి స్థానాలకు మొదటి విడతలో ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అక్టోబర్ 9న నోటిఫికేషన్ జారీ కానున్న నేపథ్యంలో నామినేషన్ల స్వీకరణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మొదటి విడతలో గణపురం, చిట్యాల, రేగొండ, కొత్తపల్లి గోరి, మొగుళ్ల పల్లి, టేకుమట్ల మండలాలకు జరుగనున్నట్లు తెలిపారు. ఇందుకు సంబంధించి జడ్పిటిసి లకు 6, ఎంపిటిసిలకు 19 మంది రిటర్నింగ్ అధికారులను నియమించినట్లు తెలిపారు. నామినేషన్ కేంద్రాలకు 100 మీటర్ల దూరం వరకు ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, నిష్పాక్షికంగా నిర్వహించాలనీ, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులో ఎలాంటి విరుద్ధ చర్యలు చోటు చేసుకోకుండా కఠినంగా పర్యవేక్షించాలని సూచించారు. నామినేషన్ కేంద్రాల వద్ద పటిష్ట భద్రతా ఏర్పాట్లుతో శాంతి భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని పోలీసులు అధికారులకు సూచించారు. అన్ని ఎంపిడిఓ కార్యాలయాల్లో జడ్పిటిసి, ఎంపిటిసి నామినేషన్లు స్వీకరణకు విడివిడిగా కౌంటర్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. అలాగే ఓటరు జాభితా ప్రదర్శించాలని సూచించారు. జిల్లాలో ఎన్నికల ప్రక్రియ సజావుగా, శాంతియుతంగా సాగేందుకు అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.ఈ టెలి కాన్ఫరెన్స్ లో సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ట్రైని డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, ఏ ఎస్ పి నవీన్ కుమార్, రిటర్నింగ్ అధికారులు, జిల్లా అధికారులు, తహసిల్దారులు, ఎంపీడీవోలు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ కు మహర్దశ

### మెగా ఫ్రైట్ మెయింటెనెన్స్ డిపో ఏర్పాటు

### ఫలించిన ఎంపీ బలరాం కృషి

### వేలాది మంది స్థానికులకు ఉపాది

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 8,మేజర్ న్యూస్ (సూర్య): దేశం వ్యాప్తంగా రైలు ప్రయాణానికి గణనీయంగా పెరుగుతున్న డిమాండ్ నేపథ్యంలో, కోచింగ్ మరియు ఫ్రైట్ ట్రాఫిక్ నిర్వహణకు అవసరమైన మౌలిక సదుపాయాలపై దృష్టి సారించిన కేంద్ర రైల్వే శాఖ వరంగల్ – మహబూబాబాద్ మధ్యలో మెగా ఫ్రైట్ మెయింటెనెన్స్ డిపాట్ స్థాపనకు పూనుకోవడం తో మానుకోటకు మహర్దశ పట్టనుంది. దక్షిణ మధ్య రైల్వే (సౌత్ సెంట్రల్ రైల్వే ) ఆధ్వర్యంలో మహబూబాబాద్ జిల్లా పరిధిలోని వరంగల్ –మహబూబాబాద్ మధ్య మెగా ఫ్రైట్ మెయింటెనెన్స్ డిపాట్ స్థాపనతో ప్రత్యక్షం గా పరోక్షం గా వేలాది మందికి ఉపాధి అవకాశాలు కలుగనున్నాయి.ప్రణాళికలో కీలకంగా పనిచేసి అంబ్రెల్లా వర్క్స్ కింద 908.15 కోట్లతో మెగా మెయింటైనెన్స్ డిపో ఏర్పాటుకు శ్రీకారం చుట్టింది.డిపో ఏర్పాటుకు నిధులు మంజూరు సాధించడంలో మాజీ కేంద్ర మంత్రి మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ ఎనలేని కృషి చేశారు.విభిన్న అభివృద్ధి కార్యక్రమాలు మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్ నిరంతర ప్రయత్నాలు,దౌత్యం మరియు సమర్థ ప్రతినిధిత్వం తో సాధ్యమయ్యాయి.దక్షిణ మధ్య రైల్వే శాఖ సంబంధిత అధికారులతో కూడా పలుమార్లు సమావేశమై మహబూబాబాద్ కు ఈ అవకాశాన్ని తీసుకురావడంలో కీలక పాత్ర వహించారు. దక్షిణ మధ్య రైల్వే జోన్ లో తరహా మెయింటైనెన్స్ డిపో రావడం ఇదే తొలిసారి.ప్రాజెక్ట్ అమలులోకి వచ్చాక సుమారు 300 ఎకరాల భూమిలో పీ ఓ హెచ్ వర్క్షాప్, ఆర్ ఓ హెచ్ డిపో, ఫ్రైట్ ఎగ్జామినేషన్ తదితర సదుపాయాలు ఏర్పడనున్నాయి. ఉపాధి అవకాశాలను కల్పించడమే కాక, రవాణా రంగ అభివృద్ధికి అక్షయ పాత్ర గా మారనుంది.ప్రాజెక్ట్ మంజూరు తో పాటు నిధులు కేటాయింపు చేయించడంలో క్రీయాశీలక పాత్ర పోషించిన మాజీ కేంద్ర మంత్రి మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ ను మహబూబాబాద్ జిల్లా ప్రజలుకృతజ్ఞతలు తెలిపారు.

# ఎన్నికల నిర్వహణపై అధికారులకు పూర్తి అవగాహన ఉండాలి

## జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్

ములుగు, సూర్యప్రతినిధి అక్టోబర్ 7 (మేజర్ న్యూస్): గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రారంభం నుండి ముగింపు వరకు సమర్థవంతంగా నిర్వహణపై సిబ్బంది సమగ్రమైన అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తెలిపారు. బుదవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహణపై ఆర్వోలు, ఏఆర్వోల కు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నామినేషన్ నుండి లెక్కింపు వరకు సిబ్బంది అత్యంత అప్రమత్తంగా



ఉండాలని తెలిపారు. ఎన్నికల్లో పోటీ చేయు అభ్యర్థులు నామినేషన్ల దాఖలు, అర్హతలు, పరిశీలన, గుర్తులు కేటాయింపు, నామినేషన్ల ఉపసంహరణ, పోలింగ్ మెటీరియల్ పంపిణీ, కేంద్రాలు స్ట్రాంగ్ రూములు ఏర్పాటు తదుపరి ఎన్నికల నిర్వహణలో పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లు తదితర అన్ని అంశాలపై ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బంది నిర్వహించాల్సిన కార్యక్రమాలపై దిషా నిర్దేశం చేశారు. ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా నిష్పక్షపాతంగా ఎన్నికల నిబంధనల మేరకు జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎన్నికల ప్రక్రియలో నిబంధనలు ఎప్పటికప్పుడు మారుతుంటాయని, మారిన అంశాలపై సమగ్రమైన అవగాహన కలిగి ఉండాలని ఎప్పటికప్పుడు అప్డేట్





కావాలని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో ఏదైనా డౌట్స్ వస్తే చాలా సమస్యలు వస్తాయని, ముందు నుండే సమగ్రమైన స్పష్టమైన అవగాహన కలిగి ఉండటం వల్ల ఎన్నికలను సమర్థవంతంగా ఎలాంటి పొరపాటుకు నిర్వహించొచ్చని వివరించారు. ఎన్నికలు పారదర్శకంగా, విజయవంతంగా జరగాలని ఆయన స్పష్టం చేశారు. అనంతరం మాస్టర్ ట్రైనర్లు సిబ్బందికి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశంలో డిపిఓ దేవ్ రాజ్, ఆర్వోలు, ఏఆర్వోలు, మాస్టర్ ట్రైనర్లు తదితరులు పాల్గొన్నారు.

## మేడారం ప్రాంగణ అభివృద్ధి పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్



తాడ్వాయి అక్టోబర్ 08మేజర్ న్యూస్ సూర్య : సమ్మక్క సారలమ్మ దేవాలయం అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. బుధవారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఆర్ అండ్ బి ఈ ఎన్ సి ప్రహరీ గోడ మార్కింగ్ ను కలెక్టర్ కు చూపించి పని పురోగతి ప్రణాళిక గురించి వివరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మేడారం దేవాలయం ప్రాంగణ అభివృద్ధి పనులలో భాగస్వాములైన అధికారులతో కలసి ప్రారంభించబడిన అభివృద్ధి పనులను నిశితంగా పరిశీలించారు.భక్తుల సౌకర్యార్థం, భక్తుల రద్దీకి సంబంధించి చెయవలసిన పనుల పై పలు సూచనలను అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఆండ్ బి ఇంజనీర్ ఇన్ చీఫ్ మోహన్ నాయక్, ఆర్కిటెక్ట్, కాంట్రాక్టర్, ఆలయ కార్య నిర్వహణ అధికారి వీరస్వామి, పూజారుల సంఘం అధ్యక్షుడు జగ్గారావు, ఆలయ ప్రధాన పూజారి అరుణ్ కుమార్,ఎండోమెంట్ అధికారులు, పూజారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ, నీతి అయోగ్ ఆధ్వర్యంలో వీడియో కాన్ఫరెన్స్

### ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషి యోజన కు తెలంగాణ రాష్ట్రం నుండి ఎంపికైన జనగామ జిల్లా వీసీకి హాజరైన జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

జనగామ జిల్లా సూర్య ప్రతినిధి, అక్టోబర్ 8, మేజర్ న్యూస్ : ప్రధానమంత్రి ధన్-ధాన్య కృషి యోజన' కార్యక్రమం పై కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ, నీతి ఆయోగ్ ఆధ్వర్యంలో బుధవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు .ప్రధానమంత్రి ధన్-ధాన్య కృషి యోజన కు తెలంగాణ రాష్ట్రం నుండి జనగామ జిల్లా ఎంపికైన సందర్భంగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్





వీసీ కి హాజరైనారు. వీసీ లో కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ కార్యదర్శి దేవేష్ చతుర్వేది 'ప్రధాన మంత్రి ధన్-ధాన్య కృషి యోజన' లక్ష్యాలను వివరించారు. కార్యక్రమం ద్వారావ్యవసాయ ఉత్పాదకతను పెంచడం, పంట వైవిధ్యీకరణ, స్థిరమైన వ్యవసాయ పద్ధతులను అవలంభించడం, నీటిపారుదల సౌకర్యాలను మెరుగుపరచడం, దీర్ఘకాలిక, స్వల్పకాలిక రుణ లభ్యతను సులభతరం చేయడం జరుగుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రస్తుతం అమలు చేస్తున్న వ్యవసాయ అనుబంధ శాఖల కార్యక్రమాలన్నీ సమన్వయంతో నిర్వహణ చేయవలసి ఉంటుందని, అన్ని శాఖల సమన్వయం కొరకు చేయవలసిన యాక్షన్ ప్లాన్, విధివిధానాల గురించి వివరించారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ వ్యవసాయ, మత్స్య, ఇరిగేషన్ తదితర శాఖల అధికారులకు దిశ నిర్దేశం చేస్తూ కార్యక్రమానికి మన జిల్లా ఎంపికైనందున అధికారులందరూ సమన్వయంతో పనిచేసి త్వరలో యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని తెలిపారు. జిల్లాను కార్యక్రమ కార్యాచరణలో అగ్రగామిగా నిలపాలని సూచించారు. వీసీ లో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి, డి ఆర్డీ ఓ, మత్స్య శాఖ అధికారి, డి సి ఓ తదితరులు పాల్గొన్నారు



# భూభారతి దరఖాస్తులను

# త్వరితగతిన పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

నల్లబెల్లి (నర్సంపేట), అక్టోబర్ 8, మేజర్ న్యూస్ సూర్య: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న భూభారతి కార్యక్రమం ద్వారా రైతులు సకాలంలో తమ భూ సంబంధిత సమస్యలను పరిష్కరించుకునేలా చొరవ చూపాలని, దరఖాస్తుల పరిశీలనలో జాప్యానికి తావు లేకుండా వెంటనే అర్జీలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ డాక్టర్ సత్య శారద అదనపు కలెక్టర్ సంధ్యారాణితో కలసి నర్సంపేట ఆర్డీఓ కార్యాలయాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా రెవిన్యూ డివిజన్లోని 6 మండలాల తహసిల్దార్లు, ఇతర సిబ్బందితో భూభారతి అమలుపై సమీక్ష నిర్వహించారు. రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులలో ఆయా మాడ్యుల్స్ లో ఎన్ని అర్జీలు పరిష్కరించారు , ఎన్ని పెండింగ్





లో ఉన్నాయి, ఎంత మందికి నోటీసులు ఇచ్చారు, క్షేత్రస్థాయి పరిశీలన ప్రక్రియ పూర్తయ్యిందా.. లేదా అనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. క్షేత్రస్థాయి పరిశీలన నిర్ణీత గడువు లోపు అన్ని దరఖాస్తులు పరిష్కారం అయ్యేలా చూడాలన్నారు. దరఖాస్తులు తిరస్కరణకు గురైనట్టయితే అందుకు గల కారణాలు స్పష్టంగా పేర్కొనాలని సూచించారు. సాదా బైనామా, పీఓటీ లకు సంబంధించిన అప్లికేషన్ లను క్షుణ్ణంగా పరిశీలించి వెంటనే నోటీసులు జారీ చేస్తూ క్షేత్రస్థాయిలో వెరిఫికేషన్ నిర్వహించాలన్నారు. భూభారతి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, అర్జీల పరిష్కారంలో జాప్యం జరుగకుండా రోజువారీగా దరఖాస్తుల పరిశీలనను పర్యవేక్షిస్తూ వేగవంతంగా వాటిని పరిష్కరించేందుకు కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. సమీక్ష సమావేశంలో ఆర్డీఓ ఉమారాణి, తహశీల్దార్లు రవిచంద్ర రెడ్డి, రాజేశ్వరరావు, రాజ్ కుమార్, అలీ, రమేష్, కృష్ణా, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టం పైన

# అధికారులకు అవగాహన కలిగి ఉండాలి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

జనగామ జిల్లా సూర్య ప్రతినిధి, అక్టోబర్ 8, మేజర్ న్యూస్: ప్రభుత్వ అధికారుల పనితీరులో పారదర్శకత , జవాబుదారీతనాన్ని ప్రోత్సహించే లక్ష్యంతో రూపొందించిన సమాచార హక్కు చట్టం, 2005 పైన జిల్లా, మండల, గ్రామ స్థాయి అధికారులందరు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.అక్టోబర్ 5 నుండి 12 వరకు గ్రామ, మండల, జిల్లా స్థాయి లో నిర్వహిస్తున్న సమాచార హక్కు చట్టం వారోత్సవాలలో భాగం గా బుధవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా స్థాయి లో అన్ని శాఖల అధికారులకు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అధ్యక్షతన ఓరియంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ చట్టం ద్వారా పౌరులకు సాధికారత కలిగిందని అధికారులు ఎలా పనిచేస్తున్నారో తెలుసుకునే హక్కు పౌరులకు లభించిందన్నారు. ప్రభుత్వ కార్యకలాపాలలో పారదర్శకతను తీసుకురావడం, ప్రభుత్వ అధికారులు తమ చర్యలకు జవాబుదారీగా ఉండేలా చేసిన ఈ చట్టం పట్ల అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉన్నప్పుడే దరఖాస్తు దారుడు కోరిన






సమాచారాన్ని సరైన విధంగా, నిర్ణీత గడువులో ఇవ్వగలుగుతారన్నారు. ఆర్.టి.ఐ కి సంబందించిన దరఖాస్తు లని పరిష్కరించడం లో ఇప్పటివరకు అన్ని శాఖల అధికారులు బాగా పని చేయడం వల్ల జిల్లా ముందజ లో ఉందన్నారు.ఇప్పటివరకుఏ ఒక్క అప్లికేషన్ పెండింగ్ లో లేదని, మున్ముందు కూడా ఇలాగే ఎప్పటికప్పుడు అప్లికేషన్ లను త్వరగా పరిష్కరించాలని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా, మండల స్థాయి అధికారులను కలెక్టర్ అభినందించారు ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో పౌర సమాచార అధికారి, సహాయ పౌర సమాచార అధికారి, అప్పిలేట్ అధికారులు ఈ చట్టం లో పొందుపరిచిన ప్రతి అంశం పైన అవగాహన ఉంటే ప్రతీ దరఖాస్తు కి సమాధానాన్ని ఇవ్వడం సులభమని పేర్కొన్నారు. ఎప్పటికప్పుడు అధికారులు వారి క్రింది స్థాయి సిబ్బంది కి చట్టం మీద అవగాహన కలిగించే కార్యక్రమాలను చేపట్టాలన్నారు. సమావేశం లో అదనపు కలెక్టర్ బెన్షలోమ్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, ఆర్టిఐ జిల్లా నోడల్ అధికారి సుహాసిని, ఆర్డీవో గోపీ రామ్, జెడ్పి సీఈవో మాధురి షా,కలెక్టరేట్ ఏవో శ్రీకాంత్,అన్ని శాఖలకు సంబంధించిన జిల్లా స్థాయి అధికారులు వారి సిబ్బంది పాల్గొన్నారు.




## భూగర్భ జలాల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

### భూగర్భ జలాల పెంపు కై విస్తృత చర్యలు చేపట్టాం

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ జిల్లా సూర్యప్రతినిధి, అక్టోబర్ 8, మేజర్ న్యూస్: జిల్లాలో భూగర్భ జలాలను పెంపొందించేందుకు వివిధ శాఖల ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలను నిర్వహించామని తద్వారా భూగర్భ నీటిమట్టంలో గణనీయంగా మార్పు వచ్చిందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్‌ తెలిపారు. భూగర్భ జల అంచన సమావేశం బుధవారం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అధ్యక్షతన కలెక్టరేట్ లో జరిగింది. జిల్లా భూగర్భ జలాధికారి సిహెచ్ నర్సింహులు జిల్లా లో గల భూగర్భ వనరుల వివరాలను వివిధ శాఖల అధికారులకు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ వివిధ శాఖల అధికారుల భాగస్వామ్యం తో జిల్లా లో భూగర్భ జల వనరులను సంరక్షించడంతో పాటు భూగర్భ జలాలను పెంపొందించడానికి జిల్లాలో గణనీయంగా ఇంకుడు గుంతల నిర్మాణం, సోక్ పిట్స్ మొదలగు చర్యలను తీసుకున్నమన్నారు.భూగర్భ జల వనరుల సంరక్షణ పైన ప్రత్యేక దృష్టి పెట్టాలని, అలాగే భూగర్భ జలవనరులను మెరుగుపరచడానికి తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు కలెక్టర్ సూచనలు ఇచ్చారు. అదేవిధంగా, భూగర్భ జల ఉపసంహరణ నిబంధనలు – 2023 నిబంధనలను సంబంధిత శాఖల అధికారులు సమర్థంగా అమలు చేయాలన్నారు. సమావేశం లో డి ఆర్డీ ఓ, డి ఏ ఓ, డి సి ఓ, జిల్లా ఉద్యనవన శాఖ అధికారి తదితరులు పాల్గొన్నారు.

## రూ. 20 లక్షల గంజాయి పట్టివేత



హసన్పర్తి, అక్టోబర్ 8, మేజర్ న్యూస్ (సూర్య): పశ్చిమ బెంగాల్ కు చెందిన ఇద్దరు వ్యక్తులు తరలిస్తున్న రూ.20 లక్షల 50 వేల విలువ చేసే గంజాయిని బుధవారం కాకతీయ యూనివర్సిటీ పోలీసులు పట్టుకున్నారు. హనుమకొండ ఏ.సి.పి నర్సింహారావు తెలిపిన వివరాల ప్రకారం.. రూ.20 లక్షల 50 వేల విలువ చేసే గంజాయిని ట్రాన్స్ పోర్ట్ చేస్తున్న పశ్చిమ బెంగాల్ రాష్ట్రానికి చెందిన ఇద్దరు వ్యక్తులను పక్క సమాచారంతో కాకతీయ యూనివర్సిటీ పోలీసులు పట్టుకున్నారని, వారిని విచారించగా బెంగాల్ రాష్ట్రము నాకు చెందిన రాను హో సైన్ అనే వ్యక్తి గత నాలుగు నెలల క్రితం తన సొంత గ్రామం నుండి గంజాయి సప్లయ్ చేసే కృష్ణ చంద్ర బర్మన్ అనే వ్యక్తి దగ్గర నుండి తన వద్ద ఉన్న డబ్బులతో గంజాయిని కొనుగోలు చేసి సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ కూలీల అడ్డ వద్ద అమ్మేసరికి తనకు అధిక లాభం రావడంతో అట్టి డబ్బులను జల్సాలకు ఖర్చు చేసుకున్నాడు. ఇట్టి విషయాన్ని తన చిన్ననాటి స్నేహితుడు మహమ్మద్ మియా వ్యక్తి కి తెలియజేసి మనమిద్దరం గంజాయి ట్రాన్స్ పోర్ట్ చేసి అమ్ముతే అధిక డబ్బులు సంపాదించవచ్చునని అనుకున్నారు. వీరిద్దరూ కలసి గత నెలలో చెరో ఒక లక్ష రూపాయలను రెడి చేసుకొని గంజాయి అమ్మే కృష్ణ చంద్ర బర్మన్ వద్ద రూ. 2 లక్షలతో మొత్తం 41 కిలోల గంజాయి ని కొనుగోలు చేసి లగేజ్ బ్యాగులలో ఎవ్వరికి అనుమానం రాకుండా ప్యాక్ చేసుకొని ఈనెల 4న కోచ్ బేహార్ రైల్వే స్టేషన్ లో సికింద్రాబాద్ కు వెళ్ళే రైలు ఎక్కి వస్తుండగా వీరిద్దరూ పోలిస్ వారిని చూసి భయపడి ఈనెల 6న మహబూబాబాద్ రైల్వే స్టేషన్ లో దిగారు. అక్కడ నుండి బస్సులో హనుమకొండ బస్ స్టేషన్ కు వచ్చి మంగళవారం హైవే లొకేషన్ చూసుకొని ముచ్చెర్ల క్రాస్ వద్ద దిగి సికింద్రాబాద్ కు వెళ్ళుటకు లారీలు అపే క్రమంలో వారిని పట్టుకొని అదుపులోకి తీసుకొని గంజాయి సిజ్ చేసినారు. వారి దగ్గర మూడు సెల్ ఫోన్స్ సీజ్ చేసి రిమాండ్తరలించినట్లు తెలిపారు. ఇతర రాష్ట్రాలకు చెందిన వ్యక్తులపై ప్రత్యేక నిఘా పెడుతామని అన్నారు. ఈ సందర్భంగా హనుమకొండ ఏసిపి కాకతీయ ఇన్స్పెక్టర్ సుంకరి రవికుమార్ ఇన్స్పెక్టర్, ఎస్సు ఏ.కళ్యాణ్ కుమార్ ను, పెట్రోలింగ్ పోలీసులను అభినందించినారు.

# జిల్లా ఆసుపత్రిలో నిర్లక్ష్యం తారాస్థాయికి..!



- ల్యాబ్ రిపోర్టులు ఆలస్యం, పేషెంట్లకు ఇబ్బందులు
- స్కానింగ్ పరిమితం, మూలకుపడ్డ 2-డిఈకో మిషన్
- పైకప్పు నుంచి నీరు కారుతుంటే కూడా స్పందనలేని అధికారులు
- మెడికల్ కాలేజీ వచ్చినా సేవలు మాత్రం అంతంతే
- ప్రభుత్వ దవాఖానాలో ప్రైవేటు షాంపిల్స్ టెస్టులు.?
- మంత్రి ఇలాఖాలో వైద్యాధికారుల నిర్లక్ష్య వైఖరి
- గర్భిణీలు, పేషెట్ల నుంచి వసూళ్లు

ములుగు టౌన్, అక్టోబర్ 8, మేజర్ న్యూస్ సూర్య : జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలు పూర్తిగా శిథిలస్థితిలో ఉన్నాయని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ములుగు జిల్లాలో ప్రధాన ఆరోగ్య కేంద్రం తోపాటు తాజాగా ఏర్పాటైన మెడికల్ కాలేజీ ఉన్నా ఈ ఆసుపత్రి ప్రజలకు సమర్థవంతమైన వైద్యసేవలు అందించలేకపోతోంది. వైద్యులు, సిబ్బంది నిర్లక్ష్యం అక్రమ వ్యవహారాలు తారస్థాయికి చేరడంతో అబాసు పాలవుతోంది. ప్రతీరోజు వందలాదిమంది పేషెంట్లు ఈ ఆసుపత్రిని ఆశ్రయిస్తుంటే, ల్యాబ్ టెస్టుల నుంచి స్కానింగ్ వరకు అన్ని విభాగాల్లోనూ జాప్యం, నిర్లక్ష్యం అలవాటుగా మారింది. ఎప్పోడో పొద్దున ల్యాబ్ కు వచ్చిన వారికి టెస్ట్ చేసినా రిపోర్ట్ కోసం మాత్రం సాయంత్రం లేదా మరుసటి రోజు వరకు వేచి చూడాల్సి వస్తోందని రోగులు ఆరోపిస్తున్నారు. పేషెంట్ క్రిటికల్ పరిస్థితిలో ఉన్నా సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలున్నాయి.






## - పరిమిత స్కాన్లు..



అల్ట్రా స్కానింగ్ సెంటర్లో రోజుకు పరిమిత సంఖ్యలో మాత్రమే స్కాన్లు నిర్వహిస్తున్నారు. స్కానింగ్ కోసం టోకెన్ తీసుకున్నా చాలామంది రోగులు గంటల తరబడి వేచి ఉండాల్సి వస్తోంది. తెలిసిన వారికి ముందు పంపించడంతోపాటు జాబితాలో పేరు లేనివారికి కూడా అప్పటిదప్పుడే పేర్లు రాసి స్కానింగ్ చేస్తున్నారు. ఆడ, మగ వారికి ఒకే రూములో కేవలం పరదాలు అడ్డుపెట్టి స్కానింగ్ చేయడం పరిపాటిగా మారింది. నిండు గర్భిణీలు ఆపసోపాలతో వస్తే సిబ్బంది మాటలతో తీవ్ర ఆందోళన చెందుతు న్నారు. రోజుకు కొన్ని స్కాన్లు పేరిట వైద్యాధికారుల పట్టింపు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ల్యాబుల్లో టెస్ట్ రిపోర్టులు సైతం సక్రమంగా రావడంలేదని, షాంపిల్ తీసుకున్నా ఫలితాలు తారుమారుగా రావడం, పాత ఫార్మాట్లు ఉపయోగించడం ఆందోలన కలిగిస్తోంది. ఆస్పత్రి సూపరిం టెండెంట్ పర్యవేక్షణ లోపంతోపాటు సిబ్బందిపై పట్టులేకపోవడంతో ఈ సమస్య తలెత్తుతోందని ఆరోపణలు ఉన్నాయి.



## గుండె స్కానింగ్ కోసం వరంగల్ పోవుడే..

ములుగు జిల్లా ఆస్పత్రికి వచ్చే రోగులకు సంబంధిత విభాగాల ప్రత్యేక వై ద్యులు పరీక్షలు జరిగి ఏదైనా ఆపరేషన్ అవసరముంటే 2డీ ఈకో స్కాన్ రాస్తున్నారు. అయితే రేడియాలజీ విభాగంలో 2డీ ఈకో మిషన్ అందుబా టులో ఉన్నప్పటికీ ఆపరేటర్ లేడనే సాకుతో ప్రైవేటుకు రిఫర్ చేస్తున్నారు. లేదంటే హన్మకొండలోని కేఎంసీ లేదా ఎంజీఎంకు వెళ్లి స్కానింగ్ తీసుకు రమ్మని ఉచిత సలహా ఇస్తున్నారు. ఈలోపు రోగికి సంబంధించి పరిస్థితి విషమించే అవకాశాలు ఉన్నా వైద్యాదికారులు పట్టింపు లేకుండా వ్యవహ రిస్తున్నారు. మిషన్లు ఉంచుకొని ఆపరేటర్ లేడంటూ సాకులు చెప్పడం ఏంటని ప్రజలు, ప్రజా సంఘాల నాయకులు ప్రశ్నిస్తున్నారు.

## దుర్గంధం వెదజల్లుతున్న ఆస్పత్రి

ప్రతీ రోజు వందలాదిమంది రోగులు ఆస్పత్రికి వివిధ కారణాలతో వచ్చిపో తుండగా సానిటేషన్ నిర్వహణ సక్రమంగా ఉండటం లేదు. కాంట్రాక్టర్ నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోంది. కింది స్థాయి సిబ్బందిపై వేదింపులు కూడా ఉన్నట్లు ఆరోపణలు ఉన్నాయి. వర్షం పడితే ఉరుస్తుండటం గమనార్హం. మరోవైపు మెడిసిన్ ఇచ్చే చోట పైన రెండు అంతస్థులు ఉన్నా కూడా లీకేజీలు కనిపిస్తున్నాయి. పైన ఉన్న బాత్రూం వాటర్ లీకవుతున్నాయని పలువురు



కంప్లెయింట్ ఇచ్చినా పట్టించుకున్న పాపాన పోవడంలేదు. ల్యాబ్, స్కానింగ్ పరిసరాల్లో మూత్రశాలలు, మరుగుదొడ్లు ఉండగా నిర్వహణ లోపంతో ముక్కుపుటలు అదిరిపోయేలా వాసన వస్తోంది. దీంతో మూత్రశాలలకు తాళాలు పడ్డాయి. పేషెంట్లు ఎటు వెళ్లాలో తెలియక ఇబ్బందులు పడుతున్నారు. ఆస్పత్రికి రోగం నయం చేసుకోవడానికి వస్తే కొత్త రోగాలు తగిలించుకుపోయేలా ఉన్నాయని ఆరోపిస్తున్నారు.

## మెడికల్ కాలేజీ వచ్చినా నిర్లిప్త సేవలే..


ములుగు జిల్లాకు ప్రత్యేక మెడికల్ కాలేజీ కేటాయించబడి తరగతులు




ప్రారంభమవుతున్నాయి. నిష్ణాతులైన ప్రొఫెసర్లు అందులో ఉన్నారు. వీరి పర్యవేక్షణలో రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాల్సి ఉండగా మౌలిక సదుపాయాల కల్పనలో నిర్లక్ష్యం వహిస్తున్నారని, పేషెంట్లకు సరైన చికిత్స అందడంలేదని రోగులు ఆరోపిస్తున్నారు. కావాల్సిన పరికరాలు, నిపుణ వైద్యులు అందుబాటులోకి రావడంలేదని ప్రజలు వాపోతున్నారు. దీంతో ములుగు నుంచి ఇటు వరంగల్, ఏజెన్సీ నుంచి అటు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల ఆసుపత్రులకు రిఫరెన్సులు అధికమవుతున్నట్లు తెలుస్తోంది. డెంటల్ విభాగంలో పరికరాలు అందుబాటులో లేవని, కంటి పరీక్షల విభాగంలో పరీక్షల కోసం అవసరమైన కంప్యూటర్ పనిచేయడం లేదని సిబ్బంది సాకులు చెబుతున్నారు. కంటి వెలుగు పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం అందించిన పదికి పైగా యంత్రాలు ఇప్పుడు ఎక్కడున్నాయో తెలియడంలేదరు. డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధుల పరీక్షల కోసం కావాల్సిన కిట్లు అందుబాటులో లేకపోవడంతో టెస్టులు నిర్వహించకపోతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నా యి. పేషెంట్లను సమన్వయం చేయాల్సిన సెక్యూరిటీ సిబ్బంది రోగులతో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆస్పత్రిలో ఆక్సిజన్ ప్లాంట్ ఉన్నా ఉత్పత్తి లేకపోవడంతో బయటి నుంచి సిలిండర్లను కొనుగోలు చేసి అంతంత మాత్రంగానే వినియోగిస్తున్నారు.

## పేషెంట్ల నుంచి సిబ్బంది వసూళ్లు..

రోగం వచ్చి ఆస్పత్రికి వచ్చి అడ్మిట్ అయిన పేషెంట్ల నుంచి కిందిస్థాయి సిబ్బంది వసూళ్లకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. డెలివరీ వార్డులో బెడ్ షీట్లు మార్చాలన్నా, ఆపరేషన్ అయిన తరువాత చేయాల్సిన సేవలకూ డబ్బులు ఇస్తేనే సేవలు అన్న చందంగా మారింది. సుదూర ప్రాంతాల నుంచి చేతిలో గవ్వలేకుండా వచ్చే నిరుపేదలను ముక్కు పిండి వసూలు చేస్తున్నారు. ఈ తతంగంపై పలుమార్లు ఫిర్యాదులు అందినా వైద్యాధికారులు స్పందించడంలేదని పేషెంట్లు బాహాటంగానే విమర్శిస్తున్నారు. ఇటీవల ఓ పేషెంట్ వద్ద నుంచి డబ్బులు తీసుకున్న ఫొటో బయటకు రావడంతో ప్రభుత్వ ఆస్పత్రిలో సేవలపట్ల తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రోగులతో మర్యాదగా ప్రవర్తించడం లేదనే విమర్శలు ఉన్నాయి. అదేవిధంగా ప్రైవేటు ల్యాబ్ ల నుంచి షాంపిల్స్ తీసుకెళ్లి ప్రభుత్వ దవాఖానాలో పరీక్షలు



జరిపుతున్నట్లు ఆరోపణలున్నాయి. ప్రభుత్వ ఆస్పత్రులలో మిషన్లు పనిచేయడం లేదని బ్లడ్ షాంపిల్స్ కోసం ప్రైవేటు ల్యాబ్ లకు వెళ్లమని సూచిస్తూ ఒక్కో టెస్టుకు రూ.700ల నుంచి రూ.2వేల వరకు వసూళ్లు చేస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. జిల్లా ఆస్పత్రి అయినా కూడా ఎలాంటి పర్యవేక్షణ లేకపోవడంతో సిబ్బంది ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. రోగులపట్ల మర్యాదగా ప్రవర్తించకుండా గొడవలకు దిగుతున్నారు. పారిశుధ్యం సక్రమంగా లేకపోవడంతో కొత్త రోగాలు వెంట తీసుకెళ్లాల్సి వస్తోందని రోగులు వాపోతున్నారు. ఆసుపత్రిలో సేవలపట్ల వైద్య ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి, అవినీతి, నిర్లక్ష్యంపై సమగ్ర విచారణ చేపట్టాలని, మౌలిక వసతులను కల్పించాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు.



**రోగులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా చర్యలు తీసుకుంటాం : డాక్టర్ చంద్రశేఖర్, సూపరింటెండెంట్, ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి,**

ములుగు జిల్లా వివిధ సమస్యలతో వచ్చే రోగులకు అసౌకర్యం కలుగకుండా చర్యలు తీసుకుంటాం. ఇప్పటికే పలుమార్లు వైద్యసిబ్బందితో సమావేశమై సూచనలు చేశాం. రోగులతో మర్యాదగా నడుచుకోవాలి. అన్ని రకాల సేవలను అందుబాటులోకి తీసుకువచ్చేందుకు కావాల్సిన ఏర్పాట్లు చేపడుతున్నాం. ఆస్పత్రిలో ఏవైనా సమస్యలుంటే ఫిర్యాదు చేయవచ్చు. అత్యవసర సేవల్లో ఎలాంటి ఇబ్బందులు లేవు. ఆక్సిజన్ ప్లాంట్ ను వినియోగంలోకి తీసుకువస్తాం. రోగులు అధైర్య పడొద్దు.

# ట్రాఫిక్ నియంత్రణకై పోలీస్, మున్సిపల్ కలసి పనిచేద్దాం

### వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్



హనుమకొండ సూర్య ప్రతినిధి, అక్టోబర్ 8, మేజర్ న్యూస్: ట్రాఫిక్ నియంత్రణతో పాటు రోడ్డు ప్రమాదాల నివారణకై పోలీసులు, మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు సమన్వయంతో పని చేయాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు.వరంగల్ ట్రై సిటీ పరిధిలో రోజు రోజుకి వాహనాల సంఖ్య పెరిగి పోతుండడంతో ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయి. ఈ సమస్యను అధిగమించేందుకు వరంగల్ పోలీస్ కమిషనర్, వరంగల్ గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చాహత్ బాజ్ పాయి ఆధ్వర్యంలో ట్రాఫిక్, మున్సిపల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నగరంలో పార్కింగ్ స్థలాల ఏర్పాటు, రోడ్ల ఆక్రమణలు, ప్రధాన రోడ్ల మార్గంలో వాహనదారులకు ప్రమాదకంగా మారిన గుంతల మరమ్మత్తులు, వడ్డేపల్లి, కాళోజి సెంటర్, తెలంగాణ జంక్షన్, మడికొండ చౌరస్తా మరో రెండు ప్రాంతాల్లో నూతనంగా ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు, ప్రధానంగా రోడ్లపై వ్యాపార సైన్ బోర్డుల తొలగింపుతో పాటు వ్యాపార సముదాయాల్లోని సెల్లారుల్లో వాహనాలు మాత్రమే పార్కింగ్ చేసే విధంగా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా ప్రధాన రోడ్డు మార్గం లోని డివైడర్ల ఎత్తును పెంచాలని, అలాగే రోడ్లపై వినియోగంలో లేని కరెంటు, టెలిఫోన్ స్తంభాల తొలగించడం, వర్షాకాలంలో వరద నీరు రోడ్లపై నిలిచి




వాహన రాక పోకలకు ఇబ్బందులు కలిగే ప్రాంతాల్లో వరద నీరు సాఫీగా పోయేందుకు తీసుకోవాల్సిన చర్యలపై ట్రాఫిక్ అదనపు డీసీపీ ప్రభాకర్ రావు మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుక వచ్చారు. ట్రాఫిక్ అధికారులు సూచనలపై మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ నగరంలో ట్రాఫిక్ నియంత్రణ కోసం పోలీస్, మున్సిపల్ అధికారులు కలసి పని చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. ముఖ్యంగా రోడ్డు ప్రమాదాల నివారణకై గుంతలు పడిన ప్రాంతాలతో పాటు డివైడర్ల ఎత్తు పెంపు ప్రాంతాలకు సంబంధించి పూర్తి వివరాలు ట్రాఫిక్ అధికారులు అందజేయాలని, ముఖ్యంగా ట్రై సిటీలో పార్కింగ్ స్థలాల గుర్తించేందుకు పోలీస్, మున్సిపల్ అధికారులు క్షేత్ర స్థాయిలో సందర్శించి పార్కింగ్ కు అనువైన ప్రాంతాలను గుర్తింపు, రోడ్లపై ఆక్రమణల తొలగింపుపై మున్సిపల్ కమిషనర్ సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ట్రాఫిక్ సమస్యలు పరిష్కరించడానికి పోలీస్, మున్సిపల్ శాఖల సంయుక్త సమన్వయం అత్యంత అవసరం అన్నారు. ఇరువురు శాఖలు కలసి పనిచేస్తేనే నగర ట్రాఫిక్ సాఫీగా సాగి రోడ్డు ప్రమాదాలను తగ్గించగలం అని సీపీ పేర్కొన్నారు.సమావేశంలో ట్రాఫిక్ ఏసీపీ సత్యనారాయ, ఇన్స్ స్పెక్టర్లు సీతా రెడ్డి, వెంకన్న, సుజాత తో పాటు మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

# క్షయ వ్యాధి అంతం మన పంతం



### జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి రవి రాథోడ్

### క్షయ వ్యాధిపై నెలవారి సమీక్ష సమావేశం

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 8, మేజర్ న్యూస్ (సూర్య): క్షయ వ్యాధి అంతం మన పంతమని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి రవి రాథోడ్ అన్నారు. బుధవారం ఐ.డి.ఓ.సి లోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో జిల్లా వైద్యఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి రవి రాథోడ్ సంబంధిత ఆధికారులతో క్షయ వ్యాధి నెలవారి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ, రెండు వారాల మించి దగ్గు ఉన్న వారందరినీ, గుర్తించి తెమడ పరీక్ష చేయించాలని, అవసరమైతే ఎక్స్రే కూడా తీయించడానికి గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ కి పంపించాలని, టీబీ వ్యాధి ఆరు నెలలు మందులు వాడినచో నయం చేయబడుతుందని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో స్ఫుటం క్యాంప్స్ పెట్టాలని, జిల్లాలో క్షయ వ్యాధి అంతం చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ విజయకుమార్, డబ్ల్యూహెచ్వో కన్సల్టెంట్ డాక్టర్ బ్లేస్సి, కె.వి.రాజు హెల్త్ ఎడ్యుకేటర్,టీబీ కోఆర్డినేటర్ నీలిమా శ్వేత, అశోక్, సీనియర్ ట్రీట్మెంట్ సూపర్వైజర్, ల్యాబ్ టెక్నీషియన్ తదితరులు పాల్గొన్నారు.

# మణప్పురం మేనేజర్ను మోసం చేసిన వ్యక్తి అరెస్ట్

### టౌన్ సీఐ గట్ల మహేందర్ రెడ్డి




మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 8,మేజర్ న్యూస్ (సూర్య ): మణప్పురం మేనేజర్ ని మోసం చేసిన వ్యక్తి ని అరెస్ట్ చేసినట్లు మహబూబాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి తెలిపారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం... మహబూబాబాద్ టౌన్ పరిధిలోని మణప్పురం ఫైనాన్స్ లిమిటెడ్ బ్రాంచ్ మేనేజర్ వద్దకు బానోత్ కళ్యాణ్ అనే వ్యక్తి వచ్చి తన యొక్క బంగారం వేరే బ్యాంక్ లో తాకట్టులో ఉందని, ఆ బంగారాన్ని విడిపించి మీ బ్యాంకుకు మార్టిగేజ్ చేసుకోవాలని కళ్యాణ్ మాటలు నమ్మి బ్రాంచ్ మేనేజర్ మార్టిగేజ్ కు కావలసిన మొత్తం రూ. 6,22,000 నిందితుని అకౌంట్ కి ట్రాన్స్ఫర్ చేశారు. నిందితుడు బంగారం విడిపించకుండా తన స్వంత అవసరాలకు వాడుకుని మణప్పురం ఫైనాన్స్ లిమిటెడ్ వారిని మోసం చేసి తప్పించుకు తిరుగుతున్న గతంలో ఎఇఒ గా పని చేసి సస్పెండైన బానోత్ కళ్యాణ్ అనే నిందితున్ని అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరిచి రిమాండ్ కు తరలించామని మహబూబాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి తెలిపారు.

### సులభతర దరఖాస్తు విధానాన్ని అందుబాటులోకి తేవాలి

### హెల్ప్ డెస్క్‌ను ఏర్పాటు చేయాలి

### ప్రొహిబిషన్, ఎక్సైజ్ వరంగల్ డివిజన్ డిప్యూటీ కమిషనర్ జి.అంజన్ రావు



భూపాలపల్లి, సూర్య ప్రతినిధి అక్టోబర్ 08 మేజర్ న్యూస్: మద్యం షాపులకు సులభతర దరఖాస్తు విధానం అమలు చేయాలని ప్రొహిబిషన్, ఎక్సైజ్ వరంగల్ డివిజన్ డిప్యూటీ కమిషనర్ జి.అంజన్ సిబ్బందిని ఆదేశించారు. బుధవారం జిల్లా ఎక్సైజ్ కార్యాలయాన్ని ఆయన సందర్శించారు ఈ సందర్భంగా ఆయన 2025-27 సంవత్సరాల ఏ4 మద్యం షాపుల దరఖాస్తు ప్రక్రియను పర్యవేక్షించి, సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. దరఖాస్తుదారులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా సులభతర దరఖాస్తు విధానం అమలు చేయాలని ఆదేశించారు.అభ్యర్థులు సౌకర్యవంతంగా దరఖాస్తు చేసుకునేలా దరఖాస్తు ఫారాలను అందుబాటులో ఉంచడం, అప్లికేషన్ ఫీజు చెల్లించేందుకు అవసరమైన చలానాలను సమయానికి జనరేట్ చేయడం దరఖాస్తుదారులకు మార్గదర్శకత్వం అందించేందుకు హెల్ప్ డెస్క్‌ను ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ వి. శ్రీనివాస్, భూపాలపల్లి, కాటారం, ములుగు, ఏటూరునాగారం స్టేషన్ల ఎక్సైజ్ సి.ఐలు సిబ్బంది పాల్గొన్నారు.



# ఎన్నికల నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు చేయాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

### ఎంపీడీవో కార్యాలయంలో

### నామినేషన్ల స్వీకరణ ఏర్పాట్ల పరిశీలన

### లక్నెపల్లి పోలింగ్ కేంద్రాన్ని క్షేత్ర స్థాయిలో

### పరిశీలించిన కలెక్టర్

### మోడల్ ఇందిరమ్మ పరిశీలన



నల్లబెల్లి (నర్సంపేట), అక్టోబర్ 8 మేజర్ న్యూస్ సూర్య: స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు పటిష్ట ఏర్పాటు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. బుధవారం వరంగల్ జిల్లాలోని నర్సంపేట మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ స్వీకరణ కేంద్రంలో ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించి సమర్థ నిర్వహణకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎన్నికల సామాగ్రి, రిటర్నింగ్, సహాయ అధికారి స్వీకరణ గదులను, జనరల్ అబ్జార్వర్, వ్యయ పరిశీలకుల గదులు, ఎన్నికల సిబ్బంది, తదితర అంశాలను కలెక్టర్ పరిశీలించారు. నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ పారదర్శకంగా సజావుగా జరగాలని, నామినేషన్ల స్వీకరణకు సంబంధించి తీసుకోవలసిన భద్రతా చర్యలు, పాటించాల్సిన విధానాలు, ప్రజలకు అందుబాటులో ఉండే సౌకర్యాలపై సమీక్షించారు. ఏలాంటి పొరపాట్లు, ఆలస్యం లేకుండా నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ పక్కాగా జరగాలని, భద్ర తాపరంగా పోలీస్ విభాగంతో సమన్వయం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా నర్సంపేట మండలంలోని లక్నెపల్లి గ్రామంలోని జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో ఏర్పాటుచేసిన మూడు పోలింగ్ కేంద్రాలను కలెక్టర్ సందర్శించి పోలింగ్ కేంద్రాల్లో ఉన్న మౌలిక సదుపాయాలు ర్యాంపులు, దివ్యాంగులు వృద్ధుల కోసం అవసరమైన సదుపాయాలు తదితర అంశాలను కలెక్టర్ పరిశీలించారు. ప్రతి ఓటర్ సురక్షిత వాతావరణం లో ఓటు హక్కు వినియోగించుకునేలా వాతావరణం కల్పించాలని అధికారులను కోరారు. నర్సంపేట ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో నిర్మిస్తున్న మోడల్ ఇందిరమ్మ ఇండ్ల పురోగతిని కలెక్టర్ పరిశీలించి వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట జిల్లా పరిషత్ సీఈఓ రామిరెడ్డి, డిపిఓ కల్పన, ఆర్డీఓ ఉమారాణి, ఎంపీడీవోలు శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.





# కనీస మద్దతు ధరకు పత్తి కొనుగోలు చేయాలి



### రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలి

### అడిషనల్ కలెక్టర్ అశోక్ కుమార్

భూపాలపల్లి, సూర్య ప్రతినిధి అక్టోబర్ 08 మేజర్ న్యూస్: కనీస మద్దతు ధరకు పత్తి కొనుగోలు చేయాలని రైతులు నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ జిన్నింగ్ మిల్లులకు పత్తిని తీసుకు రావాలని పత్తి కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన మౌలిక వసతుల కల్పనపై దృష్టి పెట్టాలని అడిషనల్ కలెక్టర్ అశోక్ కుమార్ అన్నారు. మంగళవారం అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, జిల్లా మార్కెటింగ్, పోలీస్, వ్యవసాయ, విద్యుత్, రవాణా, తూనికలు కొలతలు అధికారులతో పత్తి కొనుగోలు ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 2025-26లో జిల్లాలో 98,260 ఎకరాలలో పత్తి సాగు జరిగిందని, 11,79,000 క్వింటాళ్ల పత్తి దిగుబడి వచ్చే అవకాశం ఉందని తెలిపారు. అక్టోబర్ మాసం తర్వాత పత్తి దిగుబడి ప్రారంభమవుతుందని, నవంబర్, డిసెంబర్ నెలల్లో అధికంగా పంట రాక ఉంటుందని వివరించారు.ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర కంటే తక్కువగా మార్కెట్లో రేటు పలికితే వెంటనే సీసీఐ కేంద్రాల ద్వారా మద్దతు ధర కల్పించాల్సి ఉంటుందని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలో సీసీఐ ద్వారా పత్తి కొనుగోలు చేసేందుకు భూపాలపల్లి, కాటారం , చిట్యాల మార్కెట్ పరిధిలో మొత్తం 5 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.పత్తి తేమ శాతం 8 శాతంఉన్నప్పుడు కనీస మద్దతు ధర రూ 8,110-గా ఉందని అన్నారు రైతులు తమ పత్తిని మధ్యవర్తులు లేదా దళారులకు అమ్మకుండా, కనీస మద్దతు ధర కంటే తక్కువ ధర పలికినప్పుడు సీసీఐ కేంద్రాలలో అమ్మాలని సూచించారు.ఈ సమావేశంలో జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి, అడిషనల్ ఎస్పి నరేష్ కుమార్, విద్యుత్ శాఖ ఎస్ ఈ మల్చూర్, జిల్లా అగ్నిపక అధికారి వి సతీష్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి బాబూరావు, జిల్లా తూనికలు కొలతల అధికారి శ్రీలత, రవాణా శాఖ అధికారి సంధాని, సీసీఐ అధికారులు, జిన్నింగ్ మిల్లు యజమానులు, మార్కెట్ కార్యదర్శులు పాల్గొన్నారు.



### ఈవీఎం గోదామును పరిశీలించిన కలెక్టర్

### జిల్లా ఎన్నికల అధికారి రిజ్వాన్ బాషా షేక్

జనగామ జిల్లా సూర్య ప్రతినిధి, అక్టోబర్ 8, మేజర్ న్యూస్: జిల్లా కలెక్టర్ , ఎన్నికల అధికారి రిజ్వాన్ బాషా షేక్ బుధవారంఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం, జనగామ సమగ్ర జిల్లా కార్యాలయ సముదాయంలో ఉన్న ప్రధాన ఈవీఎం గోదామును అదనపు కలెక్టర్ బెన్న లోమ్ తో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా, కలెక్టర్ భద్రతా నమోదు పుస్తకం, సీసీ కెమెరాల పని తీరు, నియంత్రణ పద్ధతులను పరిశీలించారు. భద్రత ప్రమాణాలను కట్టుదిట్టంగా అమలు చేయాలని పోలీసు సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో శ్రీకాంత్, జనగామ తహసీల్దార్ హుస్సేన్ , ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రజా పోరాటాలను బలోపేతం చేయడమే జీవికి మనమిచ్చే ఘనమైన నివాళి

### సిపిఐ ఎం జిల్లా కార్యదర్శి బి రెడ్డి సాంబశివ

వెంకటాపురం నూగూరు అక్టోబర్ 8 సూర్యా మేజర్ న్యూస్ ఒంగోలు నుండి బతుకుదెరువు కోసం వెంకటాపురం వచ్చిన గుర్రం వెంకటేశ్వరరావు సిపిఐ ఎం పార్టీ చేస్తున్న ప్రజా పోరాటాల పట్ల ఆకర్షితులయ్యారని సిపిఐ ఎం జిల్లా కార్యదర్శి బి రెడ్డి సాంబశివ అన్నారు ములుగు జిల్లావెంకటాపురంఏజెన్సీలో సిపిఎం పోరాటాలను బలోపేతం చేయడమే గుర్రం వెంకటేశ్వర్లు మనం ఇచ్చే ఘనమైన నివాళి అని సిపిఐ ఎం జిల్లా కార్యదర్శి బి రెడ్డి సాంబశివ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలోని సిపిఐ ఎం పార్టీ కార్యాలయం ఆవరణలో కామ్రేడ్ గుర్రం వెంకటేశ్వరరావు 15వ వర్ధంతి సభ గ్యానం వాసు అధ్యక్షతన జరిగింది. ఈ సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న బి రెడ్డి సాంబశివ మాట్లాడుతూ.. ఒంగోలు నుండి బతుకుదెరువు కోసం వెంకటాపురం వచ్చిన గుర్రం వెంకటేశ్వరరావు సిపిఐ ఎం పార్టీ చేస్తున్న ప్రజా పోరాటాల పట్ల ఆకర్షితులయ్యారన్నారు. మండలంలో సిపిఐ ఎం పార్టీ ఆధ్వర్యంలో చేస్తున్న పోరాటాల్లో చురుగ్గా పాల్గొన్న కురవ వెంకటేశ్వరరావు. పార్టీలో






అంచలంచలుగా ఎదుగుతూ మండల కార్యదర్శి స్థాయికి ఎదిగారన్నారు. పార్టీ ఆదేశాల మేరకు తనకున్న వ్యాపారాలను పక్కనపెట్టి పార్టీ కోసం పూర్తి కాలం కార్యకర్తగా పనిచేసిన వ్యక్తి గుర్రం వెంకటేశ్వర్లు అన్నారు. ఎర్ర జెండా ఊపిరిగా కడవరకు మార్క్సిజం వీడని వ్యక్తి జీవి అన్నారు. మండలంలో రాబోయే స్థానిక ఎన్నికల్లో ఎర్రజెండా ఎగరవేయడమే లక్ష్యంగా కార్యకర్తలందరూ ముందుండి పనిచేయడమే జీవికి మనమిచ్చే ఘనమైన నివాళి అన్నారు. తోలుతా జీవి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సిపిఐఎం మండల కార్యదర్శి గ్యాంనం వాసు, జిల్లా కమిటీ సభ్యులు కుమ్మరి శ్రీను, కట్ల చారి, మండల కమిటీ సభ్యులు దేవమని, నరసింహారావు, పరిశీక రాంబాబు, తోట నాగేశ్వరరావు, గుర్రం పుల్లారావు పార్టీ కార్యకర్తలు, సానుభూతిపరులు తదితరులు పాల్గొన్నారు.

# రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో యువత సత్తా చాటుదాం



### కాంగ్రెస్ పార్టీ అధిష్టానం సూచించిన అభ్యర్థులను గెలిపించుకుందాం

### ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేద్దాం

గోవిందరావుపేట, అక్టోబర్ 7 (మేజర్ న్యూస్ సూర్య): స్థానిక సంస్థలు ఎన్నికల్లో యువత సత్తా చాటాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యూత్ ప్రధాన కార్యదర్శి రాకేష్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర మంత్రి వర్యులు సీతక్క ఆదేశాలమేరకు, జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచనమేరకు మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు చింత క్రాంతి ఆధ్వర్యంలో యూత్ కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయగా ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాకేష్, జిల్లా యూత్ అధ్యక్షులు ఇస్సార్ ఖాన్, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు మారం సుమన్ రెడ్డి హాజరై స్థానిక సంస్థ ఎన్నికల్లో యువత సత్తా చూపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాకేష్ మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో అవలంబించిన వ్యూహాలను. కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన పథకాలను బిఆర్ఎస్ పార్టీ చేసిన అవినీతి అక్రమాలను ప్రజలలోకి విస్తృతంగా తీసుకెళ్లి కాంగ్రెస్ పార్టీ విజయానికి బాటలు వేయవలసిందిగా కోరారు. జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇస్సార్ ఖాన్ మాట్లాడుతూ యూత్ కాంగ్రెస్ నాయకులు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో యువతకు ఉన్న ప్రాముఖ్యత మరియు ఎన్నికల్లో పోటీ చేసేటటువంటి యువతకు, అభ్యర్థులకు ప్రతి కార్యకర్త సహకారం అందిస్తూ, ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్నటువంటి పథకాలను విస్తృత స్థాయిలో ప్రచారం చేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అధిక మెజారిటీతో గెలిపించుకోవాలని, యువత ఉత్సాహంగా పనిచేసే రాబోయే రోజుల్లో మంచి పదవుల్లో ఉంటారని అన్నారు. నియోజకవర్గ యూత్ అధ్యక్షులు సుమన్ రెడ్డి



మాట్లాడుతూ సీతక్క  మీద తప్పుడు ప్రచారాలు చేస్తున్న బీజేపీ, బీఆర్ఎస్ నాయకులకు ఈ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం సూచించిన అభ్యర్థులను గెలిపించుకునే బాధ్యత మనందరిపై ఉన్నదని, ఎన్నికల్లో యూత్ కాంగ్రెస్ నాయకుల సత్తా చూపించాలి అని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పెండెం శ్రీకాంత్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గొంది కిరణ్,మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కోరం రామ్మోహన్, యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్, జక్కు రణదీప్ గౌడ్, మండల యూత్ ప్రధాన కార్యదర్శి పొన్నం సాయి, యూత్ గ్రామ అధ్యక్షులు కొల్లు శ్రీనివాస్ రెడ్డి, వివిధ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు,జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు, నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



# తాడిచెర్ల టూ భూపాలపల్లి రోడ్డుకు లైన్ క్లియర్

### స్టేజ్ టూ పర్మిషన్ కు అనుగుణంగా జిఓ రిలీజ్ చేసిన ప్రభుత్వం

### నెరవేరనున్న ప్రజల చిరకాల కోరిక

### కృషి చేసిన మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు

### మాజీ ఎంపిపి చింతలపల్లి మలహల్ రావు



మల్హార్, అక్టోబర్ 08 మేజర్ న్యూస్ సూర్య : ఖమ్మంపల్లి, తాడిచెర్ల టూ భూపాలపల్లి రోడ్డు కు వయా కిషన్రావుపల్లి పల్లి అటవీ మార్గంగా భూపాలపల్లి 01 5ఇంక్లైన్ గని వరకు ఇటివల స్టేజ్ టూ పర్మిషన్ వచ్చిన విషయం తెలిసిందే. కాగా స్టేజ్ టూ పర్మిషన్ కు అనుగుణంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 101 రిలీజ్ చేయడం జరిగింది. కిషన్రావుపల్లి అటవీ రోడ్డుకు సంబంధించిన అన్ని అనుమ తులు పూర్తిగా వచ్చినట్లు మాజీ ఎంపిపి చింతలపల్లి మలహల్ రావు తెలిపారు. త్వరలోనే అటవీ మార్గంగా రోడ్డు పనులు ప్రారంభం అవుతాయని స్టేజ్ టూ పర్మిషన్ కు అనుగుణంగా ప్రభుత్వం జీవో 101 రిలీజ్ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అతి త్వరలోనే ఈ రోడ్డు పనులు ప్రారంభం అవుతాయని మండలంలోని ఆయా గ్రామాల ప్రజలు ఎదురు చూస్తున్న చిరకాల కోరిక నెరవేరవుతుందని దీనికి సహకరించిన తెలంగాణ రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు కు మండల ప్రజల తరుపున మాజీ ఎంపిపి చింతలపల్లి మలహల్ రావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

### వర్ధన్నపేట ఎస్ఐ మెరుగు రాజు



వర్ధన్నపేట అక్టోబర్ 08 మేజర్ న్యూస్ సూర్య : సమాజంలో జరుగుతున్న సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వర్ధన్నపేట ఎసై మేరుగు రాజు అన్నారు. బుధవారం వర్ధన్నపేట ఆర్టిసి బస్టాండ్లో సైబర్ నేరాలపై ప్రయాణికులకు అవగహన కల్పించారు. ఈ సందర్భంగా ఎసై రాజు మాట్లాడుతూ సైబర్ నేరగాళ్లు అన్లైన్ వేదికగా అమాయకులను మోసం చేస్తున్నారని అన్నారు. సోషల్ మీడియాలో స్నేహితులు, బంధువుల పేర్లపై అకౌంట్ క్రియేట్ చేసి అత్యవసరంగా డబ్బు సాయం కావాలని, లక్షలు, కోట్లు విలువ చేసే లాటరి తగిలిందని, ముందుగా కొంత డబ్బు కట్టాలని మోసం చేయడం లాంటి ఫోన్ కాల్స్ మాటలు నమ్మి మోసపోయిన అమాయకుల అకౌంట్లో నుంచి డబ్బులు కాజేస్తారని అన్నారు. సైబర్ నేరాల్లో డబ్బులు పోగొట్లుకున్నట్లయితే వెంటనే జాతీయ హెల్ప్ లైన్ టోల్ ఫ్రీ నం 1930తో పాటు కేంద్ర రాష్ట్ర ప్రభత్వాలు నిర్వహిస్తున్న వెబ్ సైట్ లేదాపోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలన్నారు. అలా చేస్తే పోగోట్టుకున్న సోమ్మును సైబర్ నేరగాళ్ల ఖాతాల ను ౦ట బదిలీ కాకుండా చర్యలు తీసుకునే అవకాశం ఉందన్నారు. ఈ కార్యాక్రమంలో పోలీస్ సిబ్బంది, ప్రయాణికులు, తదితరులు పాల్గోన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ మోసాల కార్డు పంపిణీ

## బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గంప రాంబాబు

వెంకటాపురం పూడూరు అక్టోబర్ 8 సూర్యా మేజర్ న్యూస్: కాంగ్రెస్ 22 నెలల క్రితం మాయ మాటలు చెప్పి అంతులేని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత తెలంగాణ రాష్ట్ర ప్రజలను ఎలా మోసం చేశారు అనేది కళ్లకు కట్టినట్టుగా కార్డు పై ముద్రించి ప్రజలకు పంపిణీ చేశారు కాంగ్రెస్ పార్టీ హామీల్లో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రజలకు చెల్లించాల్సిన మొత్తం ఎంత అనే అంశాన్ని ప్రజలకు వివరిస్తున్న బీఆర్ఎస్. కాంగ్రెస్ బాకీ కార్డును ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ బాకీ కార్డును విడుదల చేసి తదుపరి వెంకటాపురం మండల కేంద్రంలోని ప్రజలకు మహిళలకు బాకీ కార్డును అందజేశారు బీఆర్ఎస్ నాయకులు గంప రాంబాబు మాట్లాడుతూ నాలుగు ఎకరాల రైతులకు రైతు భరోసా కింద ఎంత బాకీ పడింది? మహిళలకు నెలకు రూ. 2,500 చొప్పున ఎంతవుతుంది? చేయూత ఎంత చెల్లించాల్సి ఉంది? దివ్యాంగులకు నెలకు రూ. 6 వేల చొప్పున చెల్లిస్తే ఎంతవుతుంది? కల్యాణలక్ష్మి/ షాదీముబారక్తోపాటు తులం బంగారం, విద్యా భరోసా కార్డుకు ఎంత? కౌలు రైతులకు చెల్లించాల్సిన మొత్తం ఎంత? రైతు కూలీలకు ఇప్పటి వరకు ఎంతైంది? వంటి వివరాలను పొందుపరిచింది. బీఆర్ఎస్ పంపిణీ చేసిన బాకీ కార్డు రైతులు, మహిళలు, వృద్ధులు, పింఛన్దారుల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లి వచ్చే స్థానిక సంస్థ ఎన్నికల్లో 420 హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీకి స్థానిక సంస్థ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని తెలియజేశారు . ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి డర్ర దామోదర్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వేల్పూరి లక్ష్మీనారాయణ, సిటెం రవికుమార్, గుముడుంబా శ్రీనివాస్, ఉపాధ్యక్షులు జాగర శివాజీ యాదవ్ యూత్ అధ్యక్షులు కొండపర్తి నాని, శాంత మూర్తి యాదవ్, యువ నాయకులు గడ్డం వివేక్, మాజీ వార్డు సభ్యులు కిరణ్, వేల్పూరి రవి, కన్నా రెడ్డి, ఆదినారాయణ, మాజీ మహిళా అధ్యక్షురాలు జానకమ్మ, తదితరులు పాల్గొన్నారు.







# రైతులు విద్యుత్ సిబ్బంది సేవలు వినియోగించుకోవాలి



**- డి ఈ టి, వరంగల్ రూరల్ ఇంచార్జ్ ఆనందం**

**- పొలం బాట కార్యక్రమం నిర్వహించిన విద్యుత్ అధికారులు**

వర్ధన్నపేట అక్టోబర్ 8 మేజర్ న్యూస్ సూర్య: రైతులు స్వతహాగా విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ల వద్ద ఫీజులు వేయడం గాని లైన్లో ముట్టుకోవడం గానీ చేయవద్దని విద్యుత్ సిబ్బంది సేవలను సద్వినియోగం చేసుకోవాలని డిఏటి వరంగల్ ఇన్చార్జి ఆనందం అన్నారు. విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో బుధవారం మండలం లోని ఇల్లంద గ్రామంలో ఎస్ ఎస్ 21/100 ఎస్ ఎస్172/100 డీటీర్ (ట్రాన్స్ ఫారం) పొలం బాట కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా డి ఈ టి, వరంగల్ రూరల్ ఇంచార్జ్ ఆనందం, వర్ధన్నపేట ఏడిఈ నటరాజ్, వర్ధన్నపేట ఏఈ బి తరుణ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రైతులకు డిఇటి పలు సూచనలు చేశారు. రైతులు ఎవరు కూడా స్వతహాగా లైన్ వరకు గాని ఫీజులు గాని వేసుకోకూడదని మా యొక్క సిబ్బందికి తెలియజేసి పనులు చేయించాల్సిందిగా తెలిపారు. విద్యుత్ ప్రమాదాలు జరగకుండా మా యొక్క సిబ్బంది చే పనులు చేయించవలసిందిగా తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో వదలుగా ఉన్న వైరులు సరి చేసినారు. అలాగే ఎస్ ఎస్ 172/100 కెవిఎ ట్రాన్స్ఫారం లో ఐదు మిడిల్ పోల్స్ వేయడం జరిగినది. అలాగే ఎస్ ఎస్ 21/100 కెవిఎ ట్రాన్స్ఫర్ లో ట్రాన్స్ఫార్మర్ యొక్క మెయింటెనెన్స్ చేయడం జరిగినది. ఇందులో ఒక బుష్ రాడు మేల్ ఫిమేల్ కాంటాకట్స్ 11 కేవీ వైరింగ్ పూర్తిగా డి టి ఆర్ మెయింటెనెన్స్ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఇల్లంద లైన్మెన్ లక్ష్మణ్ . ఏఎల్ఎం బి సుమన్, ప్రశాంత్, శేఖర్, జేఎల్ఎం బి విజయ్, టి రాజు , రైతులు మునుకుంట్ల ఐలయ్య, కుమ్మం రాములు, బొంతల మల్లయ్య, ఎండి. యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.



## సంతోష్ బౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి మార్కెట్ చైర్మన్ వెంకటయ్య

వర్ధన్నపేట అక్టోబర్ 8 మేజర్ న్యూస్ సూర్య. వర్ధన్నపేట మండలంలోని నల్లబెల్లి గ్రామానికి చెందిన వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మల్యాల దేవేందర్ కుమారుడు మల్యాల సంతోష్ మంగళవారం మరణించగా బుధవారం వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య వారి నివాసానికి వెళ్లి సంతోష్ బౌతిక దేహానికి పూల మాల వేసి నివాళులర్పించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ క్రమంలో వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కార్యదర్శి శ్రీనివాస్ రాజు, మార్కెట్ సూపర్ వైజర్ భూక్య వెంకన్న, మార్కెట్ సిబంది పాల్గొన్నారు.

# రమణారెడ్డి సేవలను విమర్శించడం సరికాదు

### కాంగ్రెస్ నాయకుల అసత్య ప్రచారానికి ప్రజలే సమాధానం చెబుతారు

### మాజీ రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షుడు హింగె మహేందర్



రేగొండ, అక్టోబర్ 08, మేజర్ న్యూస్ (సూర్య): భూపాలపల్లి నియోజకవర్గ అభివృద్ధి వెనుక ఉన్న పేరు మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డిదేనని, అలాంటి నాయకుడిని విమర్శించడం సరికాదని మాజీ రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షుడు హింగె మహేందర్ స్పష్టం చేశారు. మండల కేంద్రంలో బుధవారం బీఆర్ఎస్ టౌన్ అధ్యక్షుడు కోలేపాక భిక్షపతి ఆధ్వర్యంలో మీడియా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా హింగె మహేందర్ మాట్లాడుతూ.. మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి చేసిన అభివృద్ధి పనుల మీదే నేడు కాంగ్రెస్ నాయకులు ఫోటోలు పెట్టుకుంటున్నారు. బుగులోని ఆలయ జాతరకు నిధులు మంజూరు చేసినా, అటవీ అనుమతులు రాకపోవడంతో పనులు ఆగిపోయాయి. ఈ సత్యాన్ని తెలుసుకోకుండా కాంగ్రెస్ నాయకులు మాటల మాయాజాలంతో ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. జిల్లా ఆసుపత్రిని నిర్మించి ప్రజలకు సౌకర్యం కల్పించిన రమణారెడ్డి, అక్కడికి వచ్చే పేదలకు సొంత ఖర్చుతో భోజనం అందించిన గొప్ప మనసు గల నాయకుడని, అలాంటి వ్యక్తిని విమర్శించడం కాంగ్రెస్ పార్టీకి సిగ్గుచేటన్నారు. మేము ప్రభుత్వం మరచిన హామీలపై సహేతుకంగా ప్రశ్నిస్తుంటే, ప్రజల్లో వస్తున్న ఆదరణను చూసి కాంగ్రెస్ నాయకులు తట్టుకోలేక అసత్య ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో ప్రజల తీర్పు కాంగ్రెస్ అహంకారానికి సమాధానం చెబుతుందన్నారు. ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభంజనం సృష్టించడం ఖాయమని, అభ్యర్థులు భారీ మెజారిటీతో గెలుస్తారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాక్స్ వైస్ చైర్మన్ పాపిరెడ్డి, బీఆర్ఎస్ కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు ఏనుగు లింగారెడ్డి, నాయకులు పసుల రత్నాకర్, తడక శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



## పోచమ్మ గుడి వరకు మట్టి రోడ్డు వేయాలి

### ఏఎమ్మార్ వైస్ ప్రెసిడెంట్ ప్రభాకర్ రెడ్డి కి వినతి పత్రం అందజేత

మల్హార్, అక్టోబర్ 08 మేజర్ న్యూస్ సూర్య : మండల కేంద్రమైన తాడిచెర్ల లోని ఎస్సీ కాలనీకి సమీపం ఉన్న పోచమ్మ గుడికి మట్టి రోడ్డు తో పాటు ఊర చెరువు కట్ట పై ఉన్న తుమ్మ చెట్లు తొలగించి మట్టి రోడ్డు వేయాలని బుధవారం తాడిచెర్ల గ్రామానికి చెందిన పలువురు నాయకులు ఏఎమ్మార్ వైస్ ప్రెసిడెంట్ ప్రభాకర్ రెడ్డి కి వినతి పత్రం అందజేశారు. ఎస్సీ కాలనీ పోచమ్మ గుడి రోడ్డుతో పాటు, ఊర చెరువు కట్ట పైనా రోడ్డు అస్తవ్యస్తంగా ఉండడంతో రైతులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు నాయకులు తెలిపారు. రైతుల సమస్యలను ఏఎమ్మార్ అధికారులు పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాజీ సర్పంచ్ దన్నపనేని అశోక్ రావు, మాజీ ఉపసర్పంచ్ ఉప సర్పంచ్ ఇందారపు చంద్రయ్య, కేసారపు చంద్రయ్య, బొబ్బిలి రాజు గౌడ్, మాచర్ల సమ్మయ్య, అంగజాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజల కోసం పోరాడే సిపిఐని గెలిపించండి

### ఉప్పుగళ్ళ గ్రామంలో సిపిఐలో చేరిన యువకులు



జఫర్ గడ్, అక్టోబర్ మేజర్ న్యూస్ సూర్య: స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై నిరంతరం పోరాడే సిపిఐ పార్టీని స్థానిక సంస్థల ఎన్నికల్లోసిపిఐ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మండల కార్యదర్శి జువారి.రమేష్ కోరారు.బుధవారం మండలంలోని ఉప్పుగళ్ల గ్రామంలో సిపిఐ పార్టీ సమావేశం పెండ్యాల. సమ్మయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మండల కార్యదర్శి జువారి రమేష్ హాజరై నూతనంగా పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో యువకులు రాజకీయంగా చైతన్యం కావాలన్నారు వీర తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య స్ఫూర్తితో సమ సమాజ స్థాపన కోసం పనిచేయాలన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో ఉప్పుగళ్ల గ్రామంలో సిపిఐ ఎర్రజెండా ఎగురవేయాలని కోరారు ఈ సమావేశంలో పార్టీ మండల నాయకులు అన్నెపు అజేయ్, జాఫర్ మంద బుచ్చయ్య సాయిలు ఎర్రం సతీష్ ఎర్రం మధు శంకర్ వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు

## వనదేవతల హుండీల ఆదాయం 27 లక్షలు



తాడ్వాయి అక్టోబర్ 08మేజర్ న్యూస్ సూర్య : సమ్మక్క సారలమ్మల హుండీల ఆదాయమును బుధవారం మేడారంలోని కళ్యాణ మండపంలో లెక్కించారు. సమ్మక్క హుండీ ఆదాయం 15 లక్షల 16 వేల 975 రూపాయలు సారలమ్మ హుండీ ఆదాయం10 లక్షల 9625 రూపాయలు, గోవిందరాజు హుండీ ఆదాయం 41వేల 950 రూపాయలు, పగిడిద్దరాజు 36వేల 321 ఇతర నోట్స్ 8900, మొత్తం 20 హుండీల ఆదాయం 27 లక్షల 177 రూపాయలు వచ్చినట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి వీరస్వామి తెలిపారు.ఈ కార్యక్రమంలో దేవాదాయశాఖ ఇన్స్పెక్టర్ సునీత, పూజార్ల సంఘం అధ్యక్షుడు జగ్గారావు, దేవాదాయ శాఖ అధికారులు, పోలీస్ సిబ్బంది,పూజారులు తదితరులు పాల్గొన్నారు.

## జస్టిస్ రామకృష్ణ గవాయిపై దాడి హేయమైన చర్య

### టిజి ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మంత్రి రాజబాబు



మల్హార్, అక్టోబర్ 08 మేజర్ న్యూస్ సూర్య :భారతదేశంలో పవిత్ర దేవాలయంగా పిలవబడే సుప్రీంకోర్టులో జస్టిస్ రామకృష్ణ గవాయ్ పై దాడికి యత్నించడం హేయమైన చర్య అని టిజి ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మంత్రి రాజబాబు బుధవారం ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోర్టులో ఏ జడ్జి అయినా, జిల్లా జడ్జి అయిన, హైకోర్టు జడ్జి అయిన, సుప్రీంకోర్టు జడ్జి అయినా,రాజ్యాంగంలో పొందుపరిచిన చట్టాల అనుకూలంగానే జడ్జిలు తన తీర్పు ఇవ్వడం జరుగుతుంది,ఏ జడ్జి అయినా తన సొంత నిర్ణయాలు తీసుకోవడం జరగదు,చట్టం ముందు అందరూ సమానులు అన్నారు. ,100 మంది నేరస్తులు తప్పించుకున్న పరవాలేదు, కానీ ఒక నిర్దోషికి మాత్రం శిక్ష పడకూడదు అనేది భారత రాజ్యాంగం యొక్క సూత్రం అని ఇప్పటివరకు ఏ కోర్టు జడ్జి అయినా చట్టానికి వ్యతిరేకంగా ఒక్క తీర్పు ఇచ్చిన దాఖలాలు లేవు అని చెప్పారు. తన బందు ప్రీతి తో కుటుంబ సోదర భావంతో, లాభాపేక్షతో తీర్పు ఇవ్వడం చట్టవిరుద్ధం, మరియు అతి ఘోరమైన నేరం, అలా చేస్తే ఏ కోర్టు జడ్జి అయిన జైలు కెళ్లడం జరుగుతుంది, ఈ విషయాలన్నీ కూడా తెలిసి జడ్జిపై దాడి చేయడం, ఒక హెయమైన చర్యగా అయన అభివర్ణించారు. దాడి చేసిన న్యాయవాది పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## వామ్మో దొంగలు..?

### లారీ టైర్లతో పాటు, బ్యాటరీలు, డీజిల్ దొంగతనం

### వరుస దొంగ తానాలతో హడలెత్తి పోతున్న లారీ యజమానులు



మల్హార్, అక్టోబర్ 08 మేజర్ న్యూస్ సూర్య : మండలంలోని కొయ్యుర్ గ్రామంలోని మూసి ఉన్న పెట్రోల్ బంకులో నిలిపి ఉన్న లారీ టిఎస్ 25 – టి 3004 అనే లారీ కి బిగించి ఉన్న నాలుగు టైర్లతో పాటు స్టెపిన్ టైర్ ను గుర్తు తెలియని దొంగలు ఎత్తుకెల్లిన సంఘటన చోటు చేసుకుంది. బుధవారం బాధితుడు తెలిపిన కథనం ప్రకారం కొయ్యురు ఇండియన్ పెట్రోల్ బంకు లో లారీ నిలిచి ఉన్న లారీకి ఉన్న నాలుగు టైర్లతో పాటు,ఒక లిఫ్ట్ టైర్ ను, రెండు బ్యాటరీస్ తోపాటు 120 లీటర్ల డీజిల్ ను కూడా దొంగలు దోచుకెల్లినట్లు తెలిపారు. ఇదే కొయ్యూరు లో వారం రోజుల క్రితం రెండు లారీలలో సుమారు 500 లీటర్ల డీజిల్ దొంగతనం జరిగినట్లు తెలుస్తోంది. ఈ సంఘటనల పై కొయ్యురు పోలీస్ స్టేషన్లో బాధితుడు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.



## స్థానిక సంస్థల ఎన్నికలలో

# సిపిఎం అభ్యర్థులనే గెలిపించండి

### - సిపిఎం జిల్లా కార్యదర్శి సాద్దుల శ్రీనివాస్



డోర్నకల్ అక్టోబర్08: మేజర్ న్యూస్ (సూర్య): సిపిఎం పార్టీ డోర్నకల్ మండల కమిటీ సమావేశం మండలంలోని పెరుమాండ్లసంకీస గ్రామంలో మండల కమిటీసభ్యులు బొబ్బ వేంకటరెడ్డి అధ్యక్షతన జరిగింది. మహబూబాబాద్ సిపిఎంపార్టీ జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ ముఖ్యతిధిగా పాల్గొని ఈ అక్టోబర్ నెల లో జరిగే ఎంపిటీసి,జడ్పీటిసి స్థానిక సర్పంచ్ ఎన్నికలలో ప్రజల పక్షాన పోరాడే సిపిఎం పార్టీఅభ్యర్థులను గెలిపించాలని పిలుపు నిచ్చారు. మండలంలో జడ్పీటీసితో పాటు పెరుమాండ్ల సంకిస,వెన్నారం గొల్లచర్ల, చిలుకోడు,బూర్గుపాడు ఐదు ఎంపీటీసి స్థానాలు మరియు సర్పంచులుగా పెరుమాండ్ల సంకిస,వెన్నారం,గొల్లచర్ల చిలుకోడు స్థానాలలో పోటీచేయ్యాలని పార్టీ మండల కమిటీ నిర్ణయించిందని తెలిపారు ఈ మండల కమిటి సమావేశంలో పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు శెట్టి.వెంకన్న జిల్లాకమిటీ సభ్యులు బొమ్మన అశోక్ కుమార్ మండల కార్యదర్శి ఉప్పనపల్లి శ్రీనివాస్ మండలకమిటి సభ్యులు జాగర్ల ముడి.ప్రసాద్, బొబ్బ.లక్ష్మి,కొడవండ్ల సైదులు వెంకట్రాములు గండు.రవి,దేవేందర్,ఎండీ నవాబ్ అన్నేగాని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా పోషణ మాసోత్సవాలు

### - పౌష్టికాహారం,పరిశుభ్రత పై అవగాహన

కేసముద్రం,అక్టోబర్ 8: ఐసీడీఎస్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 16వ తేదీ వరకు నిర్వహిస్తున్న పోషణ్ అభియాన్ (పోషణ మాసం) కార్యక్రమంలో భాగంగా బుధవారం కేసముద్రం మండలం, పెనుగొండ సెక్టార్ లోని రంగాపురం అంగన్ వాడీ కేంద్రంలో పోషణ మాసోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రంగాపురం గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన పోషణ్ అభియాన్ కార్యక్రమానికి అంగన్ వాడీ సూపర్వైజర్ ఆర్. విజయ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.. పిల్లలు బాలికలు, గర్భిణీ స్త్రీలు, పాలిచ్చే తల్లులలో పోషకాహార లోపాన్ని తగ్గించేందుకు అంగన్ వాడీ టీచర్లు వారికి సలహాలు,సూచనలు అందజేయాలని తెలిపారు. నేటి సుపోషిత కిశోర బాలికలే రేపటి శక్తివంతమైన మహిళలని, తల్లులు బాలింతలు, గర్భిణీ స్త్రీలు వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలని సూపర్వైజర్ ఆర్. విజయ సూచించారు. ఈ సందర్భంగా వివిధ రకాల పండ్లు, కూరగాయలు, పాలు,గుడ్లు, ఆకు కూరలు,పప్పు దినుసుల ప్రదర్శన ఏర్పాటుచేసి పౌష్టికాహారం పై తల్లులు, గర్భిణీ స్త్రీలు, బాలింతలు, పిల్లలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడీ టీచర్లు కన్న జయమ్మ, ఎల్.ధనలక్ష్మి, ఎం.క్రాంతి, పి.పద్మజ తో పాటు పలువురు ఆయాలు,చిన్నారుల తల్లులు,గర్భిణీ స్త్రీలు, బాలింతలు పాల్గొన్నారు.





# ఎంపిటీసీ క్లస్టర్ బిఆర్ఎస్ పార్టీ శ్రేణులతో సమావేశం

- స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఓడించాలి
- మాజీ ఉపసర్పంచ్ ఎలిక సోమన్న



కొడకండ్ల అక్టోబర్ 8 మేజర్ న్యూస్ (సూర్య): కొడకండ్ల మండలంలోనీ ఏడునుత్తుల గ్రామంలో బుధవారం నిర్వహించిన ఎంపీటీసీ క్లస్టర్ సమావేశం లో భాగంగా మాజీ ఉపసర్పంచ్ ఎలికట్టె సోమన్న మాట్లాడుతు కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో విఫలం అయింది. అందుకు టిఆర్ఎస్ నాయకులు బుధవారం కాంగ్రెస్ బాకీ కార్డులను ప్రచారం అస్త్రంగా ఉపయోగించి, ఇప్పుడు వచ్చే స్థానిక ఎన్నికల్లో మన పార్టీ అభ్యర్థి అధిక మెజారిటీతో గెలిపించాలి అని అన్నారు. ఇట్టి సమావేశం గ్రామ పార్టీ అధ్యక్షులు దూదిగామ లింగయ్య మాజీ వైస్ ఎంపీపీ మిట్టపెల్లి వీరసోములు ఎఫ్ఎస్ సి ఎస్ డైరెక్టర్లు చెన్నబోయిన యాకన్న , మదేబోయిన కుమార్ మండలం పార్టీ అధ్యక్షులు సిందే రామోజీ, మాజీ మార్కెట్ చేర్మెన్ పేరం రాము, ఎఫ్ ఎస్ సి ఎస్ వైస్ చేర్మెన్ మేటి సోమరాములు, సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ దేశగాని సతీష్ గౌడ్, ఎస్టి సెల్ అధ్యక్షులు భూక్యా మంగ్యా,, పాలేపు సతీష్, కప్పల శ్రీనివాస్, పనస రాజు ఏడునూతుల గ్రామ పెద్దలు నాయకులు యూత్ మరియు సోషల్ మీడియా నాయకులు పాల్గొన్నారు.

# జస్టిస్ సిజే గవాయి పై దాడిపట్ల ఖండన

- జిల్లా ఉపాధ్యక్షులు జిన్నా లచ్చయ్య



మరిపెడ,అక్టోబర్ 08, మేజర్న్యూస్ (సూర్య):సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయిపై సుప్రీంకోర్టు ఆవరణలోనే ఆర్ఎస్ఎస్ ముసుగులోని ఉన్న మతోన్మాద న్యాయవాదిని కఠినంగా శిక్షించాలని, అరాచక న్యాయవాది బూటు కాలితో దాడి చేసిన ఘటనను ఖండిస్తున్నట్లు కేవీపీఎస్ మహబూబాద్ జిల్లా ఉపాధ్యక్షులు జిన్నా లచ్చయ్య అన్నారు. బుధవారం ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సంఘటనకు వ్యతిరేకంగా కెవిపిఎస్ రాష్ట్రవ్యాప్త నిరసనలు చేపట్టాలని కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ పిలుపునిస్తుందనీ తెలిపారు. అత్యున్నతమైన న్యాయస్థానం న్యాయమూర్తి పై బూట్ కాలుతో దాడి చేసే ప్రయత్నం చేయబోయిన న్యాయవాదిని కఠినంగా శిక్షించి ప్రజాస్వామ్యాన్ని రక్షించాలని ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వాన్ని కోరారు. అంతేగాక ఆ న్యాయవాది చేత సిజిఏ కు క్షమాపణ చెప్పించాలని డిమాండ్ చేశారు. భారత రాజ్యాంగం ద్వారా అందరికీ అన్ని హక్కులు కల్పించిందని, మనువాద భావజాలంతో న్యాయస్థానంలో దాడికి పూనుకోవడం సిగ్గుచేటుఅన్నారు. ఇలాంటి ఘటనలు పునరావతం కాకుండా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు

## సర్పంచ్ కావాలంటే

# కోతులను పట్టాల్సిందే!



### - దంతాలపల్లి మండలంలో ఒక కొత్త చర్చ

దంతాలపల్లి,అక్టోబర్ 8 మేజర్ న్యూస్ (సూర్య): దంతాలపల్లి మండలంలోని పలు గ్రామాల్లో ఒక కొత్త చర్చ మొదలైంది. సర్పంచ్ కావాలనుకునే నాయకులు ఇప్పుడు అభివృద్ధి పనుల కంటే 'కోతుల బాధ పై దృష్టి పెట్టాల్సిన పరిస్థితి వచ్చింది. పంట పొలాలు, ఇళ్లు, పల్లెలు, గల్లీల్లో విస్తారంగా తిరుగుతున్న కోతుల గుంపులు రైతులకు, గ్రామస్థులకు తలనొప్పిగా మారాయి. ఇంటింటా తిండి పదార్థాలు దోచుకోవడం, పంటలు నాశనం చేయడం, చిన్నపిల్లలను వెంబడించడం వంటివి గ్రామాల రోజువారీ సమస్యలుగా మారాయి.సర్పంచ్ ఎన్నికల్లో బరిలో నిలిచే అభ్యర్థులకు గ్రామస్తులు,గ్రామ యువకులు కోదుల సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నారు. ఎన్నికల్లో వృధా ఖర్చులు పెట్టకుండా గ్రామస్తులను,రైతులను ఇబ్బంది పెడుతున్న కోతుల బెడదను తొలగించాలని, కోతుల సమస్యను పరిష్కరించడానికి నిర్దిష్టమైనటువంటి హామీ ఇచ్చిన వారిని ఎన్నికల్లో మద్దతిస్తామని అంటున్నారు.







## మొన్న కాంగ్రెస్ కండువా

# నిన్న బీఆర్ఎస్ కండువా

- కాంగ్రెస్ విలువలతో కూడిన రాజకీయాలు చేయాలని హితవు
- కాంగ్రెస్ ఇచ్చే తాయిలాలకు ఆశపడి భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు
- బిఆర్ఎస్ తోనే సంక్షేమం అభివృద్ధి జరుగుతుంది
- బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తీగల దయాకర్ గౌడ్

దేవరుప్పుల అక్టోబర్ 08 మేజర్ న్యూస్ (సూర్య): పాలకుర్తి నియోజకవర్గంలోని దేవరుప్పుల మండలంలో రాజకీయ పరిణామాలు ఆసక్తి కరంగా మారాయి. సోమవారం మండల కేంద్రంలోని దాదాసాహెబ్ కాలనీ బిఆర్ఎస్ పార్టీకి చెందిన కార్యకర్తలు సాక్షాత్తు పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి సమక్షంలో దాదాపు 30 కుటుంబాలు కాంగ్రెస్ కండువాలు కప్పుకొని కాంగ్రెస్ లో చేరారు. బుధవారం కాంగ్రెస్ లో చేరిన అదే 30 కుటుంబాలు కాంగ్రెస్ ను వీడి బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తీగల దయాకర్ గౌడ్ మండల ముఖ్య నాయకుల ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు తీగల దయాకర్ గౌడ్ మాట్లాడుతూ విలువలతో కూడిన రాజకీయాలు చేయాలని హితవు పలికారు. కాలనీలో కార్యకర్తలు యువత కాంగ్రెస్ ఇచ్చే తాయిలాలకు ఆశపడి భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని, బీఆర్ఎస్ తోనే సంక్షేమం, అభివృద్ధి జరుగుతుందన్నారు. దాదాసాహెబ్ కాలనీ వాసులంతా బీఆర్ఎస్ వైపేనని, ఎర్రబెల్లి దయాకర్ రావు వెంటే ఉంటారని అన్నారు. ఈ సందర్భంగా బుధవారం కాంగ్రెస్ పార్టీని వీడి బీఆర్ఎస్ లోకి చేరిన కార్యకర్తలకు గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ముఖ్య నాయకులు ఏల సుందర్ గ్రామ పార్టీ అధ్యక్షులు లొడంగి వెంకటేశ్వర్లు నాయకులు జోగు సోమ నరసయ్య చిలుపురం సోమయ్య జోగు ఐలుమల్లు షేక్ కమాల్ మునీర్ సుభాన్ దాదాసాహెబ్ కాలనీ కార్యకర్తలు పాల్గొన్నారు.





## టెట్ పై రివ్యూ పిటిషన్ వేయాలి

- సిలబస్ మార్చాలి క్వాలిఫై మార్క్స్ మార్చాలి
- టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మురళీకృష్ణ





కేసముద్రం,అక్టోబర్ 8: ఉపాధ్యాయులకు టెట్ అర్హత తప్పనిసరి చేస్తూ సుప్రీంకోర్టు ద్విసభ్య ధర్మాసనం ఇటీవల తీర్పు ఇచ్చిన నేపథ్యంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మురళీకృష్ణ బుధవారం కేసముద్రం మండలంలోని పలు పాఠశాలను సందర్శించి ఉపాధ్యాయులతో చర్చించారు. ఈ సందర్భంగా మురళీకృష్ణ మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం టెట్ పైన సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ రివ్యూ పిటిషన్ వేయాలని, 2010 తర్వాత నియామకమైన ఉద్యోగులందరికీ టెట్ క్వాలిఫికేషన్ ఉందని, అంతకు ముందు ఉన్న ఉపాధ్యాయులకు టెట్ అవసరం లేదని గతంలో చెప్పినప్పటికీ ఇప్పుడు దాన్ని తప్పనిసరి చేస్తూ టెట్ అర్హత సాధించడానికి కేవలం రెండు సంవత్సరాల గడువు ఇవ్వడం ఇబ్బందికరంగా మారిందని అన్నారు. అలాగే సిలబస్ అసంబద్ధంగా ఉండటం వల్ల ఉపాధ్యాయులు ఇబ్బందులు ఎదుర్కోవా ల్సి వస్తుందని, క్వాలిఫై మార్క్స్ 60 శాతం నుండి 50 శాతం కు తగ్గించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే ఈ విషయమై తమిళనాడు, కేరళ ప్రభుత్వాలు సుప్రీంకోర్టు లో రివ్యూ పిటిషన్ వేయడం జరిగిందని, అదేవిధంగా ఎస్ టి ఎఫ్ ఐ సైతం రివ్యూ పిటిషన్ వేయడం జరిగిందని ఆయన గుర్తు చేశారు . తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సైతం వెంటనే సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్ వేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో టీఎస్ యూటిఎఫ్ మహబూబా బాద్ జిల్లా కార్యదర్శి హుస్సేన్, మండలఅధ్యక్షులుశ్రీను,మండల కోశాధికారి కల్యాణ్ పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి డిపాజిట్ రాకుండా ఓడించాలి

- మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పేరు రాము



కొడకండ్ల అక్టోబర్ 8 మేజర్ న్యూస్ (సూర్య) కొడకండ్ల మండలం లోని కడగుట్ట తండ గ్రామపంచాయతీలో క్లస్టర్ ఎంపిటిసి గ్రామంలో బీఆర్ఎస్ గ్రామ పార్టీ ఆధ్వర్యంలో ఎంపీటీసీ క్లాస్టర్ గ్రామాల్లో బిఆర్ఎస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించి రాబోయే జడ్పీటీసీ,ఎంపీటీసీ, సర్పంచ్ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు.ఈ సమావేశం లో స్థానిక సంస్థ ల ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థలను గెలుపు దిశగా అందరు కలిసి పనిచేయాలి అని పిలుపు నిచ్చారు.ఈ సమావేశం అనంతరం కాంగ్రెస్ బాకీ కార్డులనుతో ఇంటి ఇంటికి తిరుగుతూ కార్డులను పంచి ఎన్నికల ప్రచారం కోసం వచ్చిన కాంగ్రెస్ నాయకులను ఈ కాంగ్రెస్ బాకీ కార్డులను చూపించి ఈ హామీలు ఏమైయ్యాయి అని నిలదీయండి అని ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ క్లస్టర్ ఇంచార్జి లు, గ్రామా అధ్యక్షులు, మాజీ సర్పంచ్ లు, మాజీ ఉప్పాసర్పచులు, నాయకులు యూత్ సోషల్ మీడియా నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# గవాయిపై దాడి చేసిన మతోన్మాదిని శిక్షించాలి

## - బీఎస్పీ జిల్లా నాయకులు డాక్టర్ రాపాక శ్రీశైలం

దేవరుప్పుల అక్టోబర్ 08 మేజర్ న్యూస్ (సూర్య): దేశంలో అత్యున్నత న్యాయ స్థానమైన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్ గవాయిపై మతోన్మాది న్యాయవాది రాజేష్ కిషోర్ అనే మతోన్మాదిని కఠినంగా శిక్షించాలని బీఎస్పీ జనగామ జిల్లా నాయకులు సామాజిక సేవ కార్యకర్త డాక్టర్ రాపాక శ్రీశైలం డిమాండ్ చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ జస్టిస్ బీఆర్ గవాయిపై సనాతన ధర్మం ముసుగులో జరిగిన మనువాద దాడిని బహుజన్ సమాజ్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు. దేశ న్యాయ వ్యవస్థ చరిత్రలో ఒక చీకటి రోజు భారత రాజ్యాంగం న్యాయ వ్యవస్థ స్వతంత్రత లౌకిక ప్రజాస్వామ్యంపై జరిగిన దాడిగానే పార్టీ భావిస్తుందని ఈ దేశంలో దళితులకు అత్యున్నత పదవులు దక్కుతున్నప్పటికీ ఆధిపత్య కులాల నుండి అవమానాలు మాత్రం తప్పడం లేదు. దీనికి ప్రత్యక్ష సాక్ష్యమే జస్టిస్ బీఆర్ గవాయిపై జరిగిన దాడి. ఈ దేశంలో వేల ఏళ్లుగా అవమానాలకు గురవుతున్న జాతులకు ఆత్మగౌరవం దక్కాలంటే రాజ్యాధికారం దక్కాలి రాజ్యాధికారం దక్కనంత కాలం మన జాతులకు అవమానాలు, అణిచివేతలు, దాడులు చెప్పవని అన్నారు. ఈ దేశంలో రిజర్వేషన్ల ద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీ,బిమైనారిటీ వర్గాలకు చెందిన వ్యక్తులు ఎంతటి ఉన్నత స్థాయి పదవులు అనుభవించినా సరే, వాళ్ళకు ఆత్మగౌరవం, రక్షణ రెండూ ఉండవని, ఇంతకాలం అవమానాలు, అణిచివేతలకు గురైన వర్గాల ప్రజలే ఇప్పుడు దేశాన్ని పాలించాల్సిన అవసరం ఉంది. అప్పుడు మాత్రమే మన జాతులకు సామాజిక న్యాయం, ఆత్మగౌరవం దక్కుతుందన్నారు. డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ కలలు కన్న రాజ్యాధికార సాధన కోసం మాన్యవార్ కాన్షీరామ్ బీఎస్పీని స్థాపించారని ఉత్తర్ ప్రదేశ్ లో దళితులకు రాజ్యాధికారం దక్కేలా కృషి చేశారు. బెహన్ కుమారి మాయావతి ఈ లక్ష్యాన్ని సాధించేందుకు మనువాదులతో అహర్నిశలు పోరాటం చేస్తుందన్నారు. అందుకే ఎన్నికలు ఏవైనా.. ఏనుగు గుర్తుకు ఓట్లేసి, బీఎస్పీని గెలిపిద్దాం! ఆత్మగౌరవంతో బతుకుదాం!! జస్టిస్ బి.ఆర్.గవాయికి బీఎస్పీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందని నేడు రాష్ట్ర వ్యాప్తంగా బీఎస్పీ నాయకులు, కార్యకర్తలు అన్ని జిల్లా కేంద్రాలు, నియోజకవర్గ కేంద్రాలు, మండల కేంద్రాల్లో మీడియా సమావేశాలు నిర్వహించి ఈ దాడిని తీవ్రంగా ఖండించాలి. తెలుగు నేలపై మహాత్మా పూలే, అంబేద్కర్ ఆశయాల స్ఫూర్తితో పోరాడుతున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ కుల సంఘాల, ప్రజా సంఘాల నాయకులు మతోన్మాది న్యాయవాది రాజేష్ కిషోర్ అనే మతోన్మాదిని కఠినంగా శిక్షించే వరకు నిరసనలు తెలుపాలని అన్నారు.



# స్థానిక ఎలక్షన్లలో కాంగ్రెస్‌ని నమ్మేవారే కరువు

## - ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం పడ్డ బకాయిలను ఈ 'బాకీ కార్డు ఉద్యమం' ద్వారా గుర్తుచేస్తున్నాయ్
## - మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి



చెన్నారావుపేట అక్టోబర్ 8 మేజర్ న్యూస్ సూర్య : బిఆర్ఎస్ తీసుకొచ్చిన బాకీ కార్డ్ ఉద్యమంలో భాగంగా చెన్నారావుపేట మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షుడు బాల్నే వెంకన్న ఆధ్వర్యంలో బి ఆర్ఎస్ తీసుకొచ్చిన బాకీ కార్డ్ ఉద్యమంలో భాగంగా బి ఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పాల్గొని.. ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ పార్టీ ఇచ్చినటువంటి హామీలను నిలబెట్టుకోలేకపోయిందని కార్డు రూపంలో ప్రతి ఒక్కరికి వివరించారు.అనంతరం ఈ సందర్భంగా పెద్ది సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ%ౌ% కాంగ్రెస్ ఎన్నికలకు ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీల్లో దేనినీ పూర్తిగా అమలు చేయలేకపోయిందని విమర్శించారు. "ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం పడ్డ బకాయిలను ఈ 'బాకీ కార్డు ఉద్యమం' ద్వారా గుర్తు చేస్తున్నామని. మోసపూరిత హామీలపై ప్రజల్లో చైతన్యం నింపుతాం" అని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ప్రతి ఒక్కటి నెరవేరే విధంగా ఈ ఉద్యమం స్ఫూర్తిదాయకంగా తీసుకెళ్తామని ప్రజల్లో ఈ ఉద్యమం ద్వారా స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని నమ్మే వారు ఉండరని ఇక ముందు జరగబోయే ఎలక్షన్లలో బి ఆర్ఎస్ జండా ప్రతి ఇంట నిలబడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బాల్నే వెంకన్న ,మండల ఎన్నికల కన్వీనర్ జక్క అశోక్ యాదవ్, పిఎసిఎస్ చైర్మన్లు,చింతకింది వంశీ , మురహరి రవి.మాజీ జెడ్పిటిసి పత్తి నాయక్ ,మాజీ ఎంపీపీ,మండల అధికార ప్రతినిది కంది కృష్ణ చైతన్య,మండల వర్కింగ్ ప్రెసిడెంట్లు అనుముల కుమారస్వామి .అమ్మ రాజేష్. కొండ వీటి ప్రదీప్ కుమార్ ,మండల ప్రధాన కార్యదర్శి భూక్య రవీందర్.డైరెక్టర్లు.ఉపాధ్యక్షులు, మండల కార్యదర్శులు, కార్యదర్శిలు, కోశాధికారి, మండల యూత్ ప్రెసిడెంట్,అన్ని గ్రామ పార్టీ అధ్యక్షులు,యూత్ నాయకులు,మాజీ ప్రజా ప్రతినిధులు ,మాజీ సర్పంచ్లు, మాజీ ఎంపీటీసీలు ,మాజీ వార్డు మెంబర్ లు,మండల నాయకులు, కార్యకర్తలు,పార్టీ నాయకులు ,బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు





# శ్రీసోమేశ్వరుడి హుండీ ఆదాయం రూ26,27,977





పాలకుర్తి అక్టోబర్ 08 మేజర్ న్యూస్ (సూర్య): పాలకుర్తి శ్రీ సోమేశ్వర లక్ష్మీనర్సింహస్వామి ఆలయ హుండీ ఆదాయం రూ.26,27,977 సమకూరినట్లు ఈఓ సల్వాది మోహన్ బాబు తెలిపారు. 2025 మార్చి 21 నుంచి 2025 అక్టోబర్ 08వరకు భక్తులు హుండీలో సమర్పించిన 201 రోజుల కానుకల ఆదాయాన్ని బుధవారం ఆలయం కళ్యాణ మండపంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ భువనగిరి ఇన్స్పెక్టర్ ఎన్ నిఖిల్ పర్యవేక్ష ణలో లెక్కించారు. అమెరికా కరెన్సీ నోట్లు 32 (317 డాలర్లు), ఉగాండా 1(5000 సీలింగ్స్ ), ఇంగ్లాండ్ 1(5 పౌండ్స్), కొరియా ఓన్1(1000), యూరోపియన్ 1(10) యూరోలు వచ్చిన్నట్లు ఈఓ తెలిపారు. హుండీ లెక్కింపులో ఆలయ సూపర్డెంట్ కొత్తపల్లి వెంకటయ్య, ఆలయ ప్రధాన అర్చకుడు దేవగిరి లక్ష్మన్న, ఆలయ సిబ్బంది. శ్రీసోమేశ్వర,రాజరాజేశ్వరి సేవా ట్రస్ట్ సభ్యులు,తెలంగాణ గ్రామీణ వికాస్ బ్యాంక్ సిబ్బంది, స్థానిక పోలీస్ సిబ్బంది,పాల్గొన్నారు.

# కుక్క కాటును నిర్లక్ష్యం చెయ్యొద్దు

## - వైద్యాధికారి డాక్టర్ సరోజ



చెన్నారావుపేట అక్టోబర్ 8 మేజర్ న్యూస్ సూర్య: కుక్క కోతి కరిచిన వెంటనే రన్నింగ్ టాప్ కింద 15 నుండి 20 నిముషాల పాటు సబ్బుతో కడుగాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సరోజ సూచించారు. కరిచిన గాయం పైన ఎలాంటి కట్టు కట్టకుండా చూడాలన్నారు. ఈ మధ్య కాలంలో కుక్క కాటుతో రేబిస్ వ్యాధి సోకి మరణించిన వార్తలు తరుచుగా



వింటున్నామని, ప్రజలు సకాలంలో చికిత్స తీసుకుంటే వ్యాధిని అరికట్టి మరణాలు సంభవించ కుండా చూడవచ్చని తెలిపారు. కుక్క, కోతితో పాటు పిల్లి,ఎలుక కరిచిన వెంటనే తగు జాగ్రత్తలు తీసుకోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సంప్రదిస్తే అంటి రేబిస్ టీకాలు వేస్తున్నామని తెలిపారు. గత నెలలోనే కుక్క కాటుతో 22 మందికి, కోతి కాటుతో 23 మందికి, ఎలుక కాటుతో 5 గురికి, పిల్లి కాటుతో ముగ్గురికి మొత్తం 53 మందికి టీకాలు వేసినట్లు తెలిపారు. అక్టోబర్ నెలలో కుడా కేసుల సంఖ్య బాగా పెరిగిందని ప్రజలు కుడా వాటి బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

# ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలి




## - వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

పాలకుర్తి అక్టోబర్ 08 మేజర్ న్యూస్ (సూర్య): పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారుల పట్ల అధికారులు, సిబ్బంది మార్యాదపూర్వాకంగా వ్యవహరించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ పాలకుర్తి పోలీస్ అధికారులకు సూచించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ బుధవారం పాలకుర్తి పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేశారు. తనిఖీలకై పోలీస్ స్టేషన్ చేరుకున్న పోలీస్ కమిషనర్ కు పోలీస్ అధికారులు ముందుగా పుష్పాగుచ్చాలను అందజేసి స్వాగతం పలకగా సాయుధ పోలీసులు సీపీకి గౌరవ వందనం చేశారు. పోలీస్ కమిషనర్ పోలీస్ సిబ్బంది నిర్వహించిన పరేడ్ తో పాటు కిట్ ఆర్టికల్స్ తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా సీపీ పోలీస్ స్టేషన్ పరిసరాలను, వివిధ కేసుల్లో సీజ్ చేసిన వాహనాలను పరిశీలించి కేసు వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్టేషన్ సంబంధించిన పలు రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పెండింగ్ కేసులు, కోర్టు కేసులు, ప్రస్తుతం దర్యాప్తులో వున్న కేసులకు సంబంధించి పోలీస్ కమిషనర్ క్షుణ్ణంగా తనిఖీ చేసి అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు అనంతరం సిబ్బందిని శాఖపరమైన సమస్యలను అడిగి తెలుసుకున్నారు. చివరగా పోలీస్ కమిషనర్ స్టేషన్ ఆవరణలో మొక్కలను నాటారు. పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రజల నమ్మకాన్ని కలిగించడంతో పాటు, పోలీస్ వ్యవస్థ పట్ల ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించాలంటే ప్రతి పోలీస్ ఉద్యోగి నిజాయితీ, నిబద్ధతతో విధులు నిర్వహించాలి. ప్రజల సమస్యలకు తక్షణ స్పందనతోపాటు, మర్యాదపూర్వకంగా వారి ఫిర్యాదులు ఆలకించాల్సిన బాధ్యత అందరిపై ఉంది" అని సీపీ పేర్కొన్నారు. ఈ తనిఖీల్లో వెస్ట్ జోన్ డీసీపీ రాజమహేంద్రనాయక్, ఏసీపీ నర్సయ్య, పాలకుర్తి సిఐ జానకీరాం రెడ్డి, ఎస్. ఐ లు పవన్ కుమార్, లింగా రెడ్డి సిబ్బంది తదితరులు వున్నారు.





# జడ్పీటీసీ స్థానానికి పోటీకి సిద్ధమవుతున్న సిపిఐ

## - జిల్లా కార్యదర్శి విజయసారది

గార్ల అక్టోబర్ 8 మేజర్ న్యూస్ (సూర్య): సిపిఐ గార్ల మండలం సమితి సమావేశం స్థానిక గిరిప్రాసాద్ భవనంలో సోబనబోయిన కృష్ణమూర్తి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయసారథి పాల్గొని మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిత్యం పోరాటాలు చేస్తున్నటువంటి సిపిఐ పార్టీని ప్రజలు ఆదరించాలని బిఆర్ఎస్ బిజెపి లకు వ్యతిరేకంగా కలిసి వచ్చే శక్తులతో కలిసి స్థానిక ఎన్నికల్లో పోటీ చేయనున్నట్లు తెలిపారు. గార్ల ప్రధాన సమస్య అయినటువంటి పాకాల యేటి పై హై లెవల్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని దశాబ్దికాలంగా అనేక ఉద్యమాలు నిర్వహిస్తూ ప్రజలకు చేదోడు వాదోడుగా ఉంటున్నటువంటి సిపిఐ పార్టీని ఆదరించాలని ప్రజలను కోరారు. బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ కోసం నిరంతరం ఉద్యమిస్తూ ఈ ప్రాంత నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు రావాలంటే బయ్యారం ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేయాలని అనేక ఉద్యమాలు నిర్వహించినటువంటి పార్టీ సిపిఐ పార్టీ అని అన్నారు. కావున గార్ల మండలంలో నాలుగు ఎంపీటీసీ స్థానాల్లో ఒక జడ్పీటిసి స్థానంలో నిలబడుతున్నటువంటి సిపిఐ అభ్యర్థులను ప్రజలు ఆదరించి గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కట్టెబోయిన శ్రీనివాస్ మండల కార్యదర్శి జంపాల వెంకన్న పోతుల నరసింహారావు ధూపాటి జనార్ధన్ కట్టెభోయిన బిక్షమయ్య వీరన్న కోటేశ్వరి మాగం లోకేష్ గుండాతదితరులు పాల్గొన్నారు.




# తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ నాన్ గెజిటెడ్ అసోసియేషన్ మండల అధ్యక్షుడిగా గుగులోత్ వీరన్న



చెన్నారావుపేట అక్టోబర్ 8 న్యూస్ సూర్య : తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ నాన్ గెజిటెడ్ అసోసియేషన్ చెన్నారావుపేట మండల కార్యవర్గాన్ని బుధవారం జిల్లా కార్యదర్శి అంజద్ ఖాన్,రాష్ట్ర అధ్యక్షులు కొండమల్ల రవి ఆధ్వర్యంలో మండల అధ్యక్షునిగా గుగులోతు వీరన్న మరియు గౌరవ అధ్యక్షునిగా ఎర్రబోయిన రవీందర్, కార్యదర్శిగా వై విజయశంకర్ని ఉపాధ్యక్షులుగా మొహమ్మద్ అంకుష్ మరియు గుగులోత్ అశోక్, కోశాధికారిగా తెప్ప చిరంజీవి తో పాటు పూర్తి కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ధరావత్ సంతోష్, బక్కి రాజేందర్, దేగల రాజు, ఒగ్గుల నరేందర్, గంధం దేవేందర్, సామంతుల రాకేష్, దార్ల నరసింహస్వామి తో పాటు రెవెన్యూ నాన్ గెజిటెడ్ సిబ్బంది మరియు తదితర ఉద్యోగులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు నేడు యధావిధిగా నోటిఫికేషన్ ఇవ్వడం హర్షణీయం

## – బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు తాటిపాముల వెంకట్రాములు



హనుమకొండ టౌన్, అక్టోబర్ 8 ,మేజర్ న్యూస్ సూర్య: రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ 9 ని వ్యతిరేకిస్తూ రెడ్డి జాగృతి తరఫున వేసిన పిటిషన్ల పై బుధవారం ఇరువైపులా జరిగిన వాదనలు సుధీర్ఘంగా విన్న హైకోర్టు నేడు మధ్యాహ్నం 2-15గంటలకు వాయిదా వేసింది. నామినేషన్స్ వేయకుండా స్టే ఇవ్వాలని పిటీషనర్స్ కోరగా కోర్టు నిరాకరించడం హర్షణీయం. నేడు స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేయడానికి ఎన్నికల సంఘానికి అవకాశం లభించింది . ఇది బీసీ పోరాటాలకు శుభ పరిణామంగా బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు తాటిపాముల వెంకట్రాములు ఒక ప్రకటనలో హర్షం ప్రకటించారు. బీసీలకు రిజర్వేషన్ కోసం చిత్తశుద్ధితో కృషి చేసిన రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టులో వాదనలు వినిపించిన న్యాయవాదులకు అభినందనలు తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థలలో 42 శాతం బీసీలకు రిజర్వేషన్ కల్పిస్తూ శాసనసభలో ఏకగ్రీవంగా ఆమోదించి కేంద్రానికి బిల్లు పంపిస్తే కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ లో ఆమోదించి రాజ్యాంగంలోని తొమ్మిదో షెడ్యూల్లో చేర్చితే ఎలాంటి ఇబ్బందులు లేకుండా స్థానిక ఎన్నికలు ఏనాడోజరిగేవన్నారు. మోడీ ప్రభుత్వం బీసీ వ్యతిరేక విధానాలే ఇందుకు కారణమన్నారు. బీసీ డిమాండ్స్ సాధనకై బీసీలంతా ఐక్యంగా పోరాడాలని వెంకట్రాములు పిలుపునిచ్చారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలి

## – జిల్లా వైద్యాధికారి రవి రాథోడ్



నెల్లికుదురు అక్టోబర్ 8 మేజర్ న్యూస్(సూర్య): ఆరోగ్య కేంద్రంలో పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి రవి రాథోడ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్యాధికారి ఆకస్మిక తనిఖీచేసి,రోగులతోవారి ఆరోగ్య సమస్యలనుఅడిగి తెలుసుకుని,వారితో కాసేపు ముచ్చటించారు. అనంతరం ఆయన మాట్లాడు తూ ఆరోగ్య కేంద్రంలో రోగులకు అందుబాటులో వైద్యులు ఉంటూ ఎటువంటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని అన్నారు. ఆరోగ్య కేంద్ర ఆవరణంలో పాలుచెట్లు నాటేలా, ఆరోగ్య కేంద్రంలో పలు అభివృద్ధి పనులు త్వరలో చేపట్టే దిశగాచర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి శారద,వైద్య సిబ్బంది ఉన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపే లక్ష్యం

- ప్రజల ఆశలు ఆకాంక్షలను నెరవేర్చేది కాంగ్రెస్ మాత్రమే
- కార్యకర్తలంతా సమన్వయంతో కృషి చేస్తే విజయం మనదే
- కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు నల్ల శ్రీరాములు



దేవరుప్పుల అక్టోబర్ 8 మేజర్ న్యూస్ (సూర్య): పాలకుర్తి నియోజకవర్గం శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం మండలంలోని పెద్దమడూర్, సింగరాజుపల్లి, సీతారాంపురం, కడవెండి, అప్పిరెడ్డిపల్లి ఎంపిటిసి పరిధిలోని గ్రామాల్లో ఎన్నికల సమీక్షా సమావేశం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమాలలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నల్ల శ్రీరాములు ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ గత కొంత కాలంగా కాంగ్రెస్ పార్టీ పాలనలో ప్రజా సంక్షేమం, అభివృద్ధి, సమానత్వం ప్రధాన సూత్రాలుగా అమలు అవుతున్నాయని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రజల పక్షాన నిలబడే ఏకైక పార్టీ అని, ప్రజల నమ్మకాన్ని గెలుచుకున్న పార్టీ అని చెప్పారు. పాలకుర్తి నియోజకవర్గంలో ఎమ్మెల్యే శ్రీమతి యశస్విని రెడ్డి నాయకత్వంలో అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా జరుగుతున్నాయని గుర్తు చేశారు. రహదారుల విస్తరణ, నీటి సదుపాయాలు, విద్యుత్ సరఫరా మెరుగుదల, పాఠశాలలు అంగన్వాడీ సెంటర్లకు నూతన భవనాల నిర్మాణం, మహిళా సంఘాల బలోపేతం వంటి పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల జీవితాలను మార్చుతున్నాయని చెప్పారు. అలాగే పార్టీ నాయకులు మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి ఎంపిటిసి సర్పంచ్ స్థానాన్ని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవాలని, ప్రతి కార్యకర్త తానే అభ్యర్థి అన్న భావనతో గ్రామాల్లోకి వెళ్లి ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు. ఈ ఎన్నికలు కేవలం స్థానిక సంస్థలవి కాదని, ప్రజా అభివృద్ధి దిశగా కాంగ్రెస్ పార్టీకి మరింత బలం చేకూర్చే సమరమని పేర్కొన్నారు. ప్రజల ఆశలు ఆకాంక్షలు నెరవేర్చేది కాంగ్రెస్ పార్టీ మాత్రమే అని, ప్రజలతో కాంగ్రెస్ ప్రజల కోసం కాంగ్రెస్ అన్న నినాదంతో పార్టీ ముందుకు సాగుతోందని తెలిపారు. కాంగ్రెస్ నాయకులు చివరగా ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ.. ప్రజా సంక్షేమం కోసం తపించే కాంగ్రెస్ ప్రభుత్వానికి మద్దతు ఇవ్వాలని, గ్రామాభివృద్ధి కోసం ప్రతి ఓటు కాంగ్రెస్ పక్షాన వేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కాసారపు ధర్మారెడ్డి, మాజీ మండల అధ్యక్షులు ఉప్పల సురేష్ బాబు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, సెల్ మండల అధ్యక్షులు ఇనుముల నాగరాజు, భూక్య సజ్జన్ నాయక్, కాడబోయిన గణేష్, గులాం రసూల్, మండల యూత్ అధ్యక్షులు పులిగిల్ల వెంకన్న నాయకులు రామచంద్రు నాయక్ బోనగిరి యాకస్వామి, దావెర అనిల్ కుమార్, రెడ్డిరాజుల రమేష్, బానోతు భాస్కర్, ఆయా గ్రామల అధ్యక్షులు కార్యకర్తలు యువజన నాయకులు సోషల్ మీడియా కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.



## పిఆర్టియు మండల ప్రధాన కార్యదర్శిగా యాకూబ్ పాషా





పెద్దవంగర, అక్టోబర్ 8 (సూర్య న్యూస్) పిఆర్టియు మండల సర్వసభ్య సమావేశం మండల అధ్యక్షుడు గంగిశెట్టి రమేష్ కుమార్ అధ్యక్షతన బుధవారం జరిగింది. పెద్దవంగర మండలంలోని కిష్ట తండా ప్రాథమిక పాఠశాలలో సాయంత్రం జరిగిన సర్వసభ్య సమావేశంలో పిఆర్టియు మండల ప్రధాన కార్యదర్శిగా పోచంపల్లి పాఠశాలలో పనిచేస్తున్న మొహమ్మద్ యాకుబ్ పాషాను ఏకగ్రీవంగా ఎన్నుకున్నామని అధ్యక్షుడు రమేష్ ప్రకటించారు. ఈ సందర్భంగా ఇంతకుముందు మండల ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులుగా పదోన్నతి పొందిన వెలిదే సురేష్ కుమార్ ను శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మిర్యాల సతీష్ రెడ్డి మాట్లాడుతూ పిఆర్టియు ఆధ్వర్యంలో నిరంతరం ఉపాధ్యాయుల సమస్యలపై పోరాటం చేస్తున్నామని, పెండింగ్ బిల్లులు, హెల్త్ కార్డులు అతి త్వరలో రావడానికి కృషి చేస్తున్నామని, 317 బాధితులను దశలవారీగా సొంత జిల్లాలకు పంపించడంలో పిఆర్టియు కృషి ఎంతగానో ఉందని స్పష్టం చేశారు. ఉత్తమ ఉపాధ్యాయులుగా సన్మానం పొందిన ఉపాధ్యాయులను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షుడు మిర్యాల సతీష్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి చాగార్లముడి శ్రీధర్, ఎన్నికల పరిశీలకులుగా నెల్లికుదురు మండల ప్రధాన కార్యదర్శి గొట్టిముక్కుల శ్రీనివాస్ రెడ్డి, భూసాని సోమయ్య, రాష్ట్ర బాధ్యులు శివరాత్రి అంజయ్య, జిల్లా బాధ్యులు, మండల బాధ్యులు విద్యాసాగర్, బాలరాజు, శ్రీధర్, శ్రీనివాస్ రెడ్డి, వేణు మాధవ్, వెంకట శ్రీనివాస్ రావు, రవి, కవిరాజు, సత్యనారాయణ, వెంకటేశ్వర్లు, సురేష్, ప్రదీప్, సురేందర్, వాణి, సువర్ణ, మహబూబి, రామతార పాల్గొన్నారు.

## ప్రజల అపూర్వ ఆదారణతో ప్రైమ్ 9 న్యూస్ 3 మిలియన్ సబ్ స్క్రైబ్ పూర్తి



జనగామ టౌన్ అక్టోబర్ 8మేజర్ న్యూస్ సూర్య: అశేష ప్రేక్షధారణ పొందిన ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న ప్రైమ్9 న్యూస్ ఛానల్ కు జనగామ మార్కెట్ చైర్మెన్ శివరాజ్ యాదవ్ అభినందనలు తెలియజేశారు ప్రజల అపూర్వ ఆధారణతో ప్రైమ్ 9 న్యూస్ 3 మిలియన్ సబ్ స్క్రైబ్ పూర్తి చేసుకున్న సందర్భంగా జనగామ మార్కెట్ చైర్మెన్ భానుక శివరాజ్ యాదవ్ కార్యాలయంలో కేక్ కట్ చేసి ఘనంగా సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జనగామ మార్కెట్ చైర్మెన్ శివరాజ్ యాదవ్ మాట్లాడుతూ... ప్రైమ్ 9 న్యూస్ యాజమాన్యానికి ప్రతినిధులకు శుభాకాంక్షలు తెలియజేశారు వాస్తావాలను ప్రజల ముందుంచడంలో ముందడుగు వేస్తూ నిజాలను నిర్భయంగా విలువలతో కూడిన వార్తలను ప్రసారం చేస్తూ ఉన్నత శిఖరాలను చేరుకోవాలని ఆకాంక్షించారుఈకార్యక్రమంలో స్థానిక మీడియా మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ భక్త ఆంజనేయ స్వామి ఆలయం లో ప్రత్యేక పూజలు చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



కొడకండ్ల అక్టోబర్ 8 మేజర్ న్యూస్ (సూర్య) : త్వరలో జరగబో స్థానిక సంస్థఎలక్షన్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు, అన్ని ఎంపీటీసీ, జెడ్పిటిసి, సర్పంచ్, స్థానాలను విజయం సాధించాలని, ఆ స్వామివారి ఆశీర్వాదాలు ఉండాలని, మొక్కులు చెల్లించడం జరిగింది. ఈకార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్ , కొడకండ్ల మండల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి గంజి ప్రసాద్ రెడ్డి, మంగళ పెల్లి రామచంద్రయ్య ,సీనియర్ నాయకులు వెంగళరావు, సునీల్ రెడ్డి ,పసునూరి మధుసూదన్ ,వనం మోహన్, దేశగాని నాగరాజు ,అందే యాకయ్య, ధర్మారపు బిక్షపతి, రాజేష్ నాయక్, యాకేష్ యాదవ్, వెంకట్రావు వెంకట్రాము, శ్రీనివాస్ ఉప్పలయ్య రవీందర్ మనోహర్ పాల్గొన్నారు.

## మెడికల్ సీట్లు సాధించిన పాలకుర్తి విద్యార్థులు





పాలకుర్తి అక్టోబర్ 08 మేజర్ న్యూస్ (సూర్య): పాలకుర్తి మండల కేంద్రం లోని ప్రగతి విద్యానిలయంలో పదవ తరగతి వరకు విద్యనభ్యసించిన తీగారం గ్రామానికి చెందిన పోగు శ్రావణి ఎంబిబిఎస్ లో సీటు సాధించిందని ప్రిన్సిపాల్ వీరమనేని వెంకటేశ్వరరావు తెలియజేశారు. శ్రావణి మిగతా విద్యార్థులకు ప్రేరణగా నిలిచిందని, పాఠశాల స్థాయిలో అందించిన బేసిక్స్ ఆమె ఎదుగుదలకు ఉపయోగపడ్డాయని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఆమెకు ఎంబిబిఎస్ సీటు రావడం పట్ల గ్రామస్తులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.అదేవిదంగా పాలకుర్తి మండల కేంద్రానికి చెందిన పెనుగొండ కుశల ఇంటర్ లో 986 మార్కులు మొదటి పయత్నంలోనే సాధించి ఎంబీబీఎస్ నల్గొండ ప్రభుత్వకళాశాల లో సీటు సాధించింది.పదవ తరగతి వరకు హన్మకొండలో విద్యను అభ్యసించి 9.8 పాయింట్స్ సాధించిన కుశల ఇంటర్ శ్రీ చైతన్య హైదరాబాద్ లో పూర్తి చేసి మొదటి ప్రయత్నంలోనే ఎంబిబిఎస్ సీటు సాధించడం పట్ల తల్లిదండ్రులు పెనుగొండ వెంకటేశ్వర్లు, మిత్రులు, శ్రేయోభిలాషులు సంతోషం వ్యక్తం చేశారు.

# హరితహారం చెట్లు అక్రమంగా నరికివేత






దంతాలపల్లి, అక్టోబర్ 8 మేజర్ న్యూస్ (సూర్య):పల్లెలు పచ్చగా ఉండాలనే ఉద్దేశంతో ప్రభుత్వం హరితహారం పథకాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టి రహదారులు,ప్రధాన సముదాయాల వద్ద చెట్లను నాటించారు.పల్లెలను పచ్చని గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు కోట్లాది రూపాయలు ఖర్చు చేసి చేపట్టిన (ఆవెన్యూ ప్లాంట్స్) చెట్లను మండలంలోని వేములపల్లి నుండి రామానుజపురం గ్రామం వరకు ఉన్న ఆర్అండ్బి రహదారి వెంట రోడ్ల వైపు ఉన్న చెట్లను సగం వరకు నరికి వేస్తున్నారని పర్యావరణ ప్రేమికులు, మండల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బుధవారం రోడ్డు పక్కన ఉన్న చెట్లను సగం వరకు నరికి వేస్తున్న దృశ్యాలు ప్రజలకు,పర్యావరణ ప్రేమికుల కంటపడగా ఇన్ని రోజులు ఏపుగా పెరిగిన చెట్లు ఎంతో ఆహ్లాదాన్ని ఇచ్చాయని, పచ్చని చెట్లు లేక రోడ్డు బోసిపోయి కనిపిస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు పక్కన ఆర్అండ్బి, పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో నాటిన చెట్లను ఎవరి అనుమతులతో నరికి వేస్తున్నారని,ఎందుకు నరికి వేస్తున్నారని ప్రశ్నిస్తున్నారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నాటిన చెట్లను అక్రమంగా నరికిన వారిపై చర్యలు తీసుకోవాలని పర్యావరణ ప్రేమికులు,ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# ధర్మపీఠంపై దాడి

## - మనువాదుల దుర్మార్గాన్ని ఖండించిన ప్రజా సంఘాలు



భీమదేవరపల్లి, అక్టోబర్ 08(మేజర్ న్యూస్ సూర్య): సనాతన ధర్మం పేరుతో ధర్మపీఠంపై దాడి చేసిన మనువాదుల దుర్మార్గాన్ని ఖండిస్తూ ప్రజా సంఘాలు తీవ్ర నిరసన వ్యక్తం చేశాయి. గత 6వ తేదీన దేశ సర్వోన్నత న్యాయస్థానమైన సుప్రీం కోర్టు న్యాయమూర్తి బి.ఆర్. గవాయిపై న్యాయవాది రాకేష్ కిషోర్ బూటు విసిరి అవమానపరిచిన ఘటన దేశవ్యాప్తంగా కలకలం రేపిన విషయం తెలిసిందే. ఈ ఘటనను ఖండిస్తూ, బుధవారం ముల్కనూర్ లోని ప్రధాన రహదారిపై బైఠాయించి ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా చెప్యాల ప్రకాష్ మాట్లాడుతూ దళిత వర్గానికి చెందిన సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తిపై దాడి చేయడం అంటే భారత రాజ్యాంగంపై దాడి చేసినట్లే అని, ధర్మపీఠాన్ని అవమానపరచడం సనాతన ధర్మం పేరుతో మనువాదులు దేశ ప్రజాస్వామ్య వ్యవస్థను కించపరచడానికి నిదర్శనం అన్నారు. ఈ సంఘటన ప్రపంచ దేశాల ముందు భారత ప్రతిష్ఠను దిగజార్చిందని, పేర్కొన్నారు. అలాగే ప్రధాని నరేంద్ర మోడీ ఈ ఘటనపై మౌనం వహించడం సిగ్గుచేటు అన్నారు. బిజెపి, ఆర్ఎస్ఎస్ నేతలు మనువాద సిద్ధాంతాన్ని రెచ్చగొడుతున్నాయని మండిపడ్డారు. సుప్రీం న్యాయమూర్తిపైనే ఇలాంటి దాడి జరిగితే, సామాన్యులపై, దళితులపై, మైనార్టీలపై, మహిళలపై ఎలాంటి దాడులు జరుగుతాయో ఊహించవచ్చని ఆయన అన్నారు. ఈ సంఘటనకు కేంద్ర ప్రభుత్వం నైతిక బాధ్యత వహించి ప్రధాన మంత్రి ప్రజలకు క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నియోజకవర్గ కన్వీనర్ కవ్వ లక్ష్మారెడ్డి, డ్యాగల సారయ్య, ఆదరి శ్రీనివాస్, రేణిగుంట్ల బిక్షపతి, తూముల సదానందం, మాట్ల వెంకటస్వామి, అంబాల చక్రపాణి, బొల్లంపల్లి ప్రకాష్, వేముల జగదీష్, కాదాసు ప్రవీణ్, తాడూరి చిరంజీవి, సాతూరి రాజమౌళి, గొర్రె తిరుపతి, ఎర్ర కార్తీక్, మంచాల చంద్రమౌళి, తాళ్లపల్లి జగన్, ఒగ్గే శేఖర్, రావుల తిరుపతి, తాళ్లపెల్లి అయిలయ్య, పారునందుల సురేష్ తదితరులు ఉన్నారు.




# ప్రజాసేవే పోలీస్ సంక్షేమం




ఇనుగుర్తి, అక్టోబర్ 08, మేజర్ న్యూస్ (సూర్య): ప్రజాసేవే పోలీసుల సంక్షేమమని, శిక్షించడమే కాదు ప్రజలను రక్షించడం కూడా పోలీసుల ప్రధాన లక్ష్యమని ఇనుగుర్తి ఎస్ఐ కరుణాకర్ నిరూపించుకున్నారు. ఇనుగుర్తి మండలానికి నూతనంగా వచ్చిన పోలీస్ శాఖ ప్రమాదాలు జరుగు స్థలాలను గుర్తించి రోడ్డు మార్గానికి అడ్డుగా ఉన్న ముళ్ళ చెట్లను,తుప్పలను తొలగించి వాహనల రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. బుధవారం ఆయన సొంత ఖర్చులతో జెసిబి వాహనాన్ని ఏర్పాటు చేసి ఇనుగుర్తి బేటి చెరువు కట్టమీద రహదారికి ఇరువైపులా ఉన్న ముళ్ళ చెట్లను తొలగించి రోడ్డు విశాలంగా ఉండేలా ఏర్పాటు చేశారు. ఎస్ఐ కరుణాకర్ గొప్ప సహృదయానికి,సేవభావానికి ఇనుగుర్తి మండల ప్రజలు, వాహనదారులు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ రమేష్, మౌనేందర్,బిజెపి మండల అధ్యక్షులు సందీప్ పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే దొంతిని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



చెన్నారావుపేట అక్టోబర్ 8 మేజర్ న్యూస్ సూర్య: ఎమ్మెల్యే దొంతి ని చెన్నారావుపేట కాంగ్రెస్ నాయకులు పరామర్శించారు..నర్సంపేట నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి తల్లి కాంతమ్మ ఇటీవల మరణించగా మండల కాంగ్రెస్ నాయకులు ఆమె చిత్ర పటానికి పూలమాల వేసి,నివాళులు అర్పించి. ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట మార్కెట్ కమిటీ డైరెక్టర్ కోరె కుమార స్వామి, కుండే సదాశివుడు, బొంత శీను ,ప్రతాప రెడ్డి, మారెల్లి కుమార స్వామి తదితరులు పాల్గొన్నారు.

# వరి పొలాన్ని ధ్వంసం చేసిన కోతుల గుంపు



లింగాలఘనపురం అక్టోబర్ 8 మేజర్ న్యూస్ సూర్య : లింగాలఘనపురం మండల కేంద్రంలో కోతులు ఓ వరి పొలాన్ని ధ్వంసం చేశాయి. లింగాలఘనపురానికి చెందిన జాగిళ్ల పురం పెద్ద ఉప్పలయ్య తనకున్న రెండు ఎకరాల్లో వారిని సాగు చేశాడు. వరి చేను అంతా ఈని పొట్ట దశలో ఉంది. ఈ దశలో కోతుల గుంపు వరి చేనుపై దాడి చేసి వరి గొలుసులను నేలపాలు చేశాయి. ఈ సంఘటనలో ఉప్పలయ్యకు 30 గుంటల వరి పంట ధ్వంసం అయింది. 50 వేల నష్టం వాటిల్లింది.కోతుల బెడద నుంచి రక్షించాలని రైతులు జిల్లా అధికారులను.ప్రభుత్వాన్ని కోరారు.

# నిద్రపోతున్న నిఘా నేత్రాలు

**- ప్రజల సహకారంతో ఏర్పాటు చేసిన పట్టించుకోని అధికారులు పాలకులు**
**- సీసీ కెమెరాలు పనిచేయక సంఘటన జరిగితే ముందుకు సాగని దర్యాప్తు**



నడికుడ అక్టోబర్ 8 మేజర్ న్యూస్ సూర్య : గతంలో పోలీస్ శాఖలో ఏఎస్పీగా పనిచేసిన సుదేంద్ర దత్ తమ సిబ్బందితో పరకాల పట్టణం నడికుడ మండల కేంద్రంలో పాటు ప్రతి గ్రామంలో సమావేశం ఏర్పాటు చేసి ఒక సీసీ కెమెరా 100 మంది పోలీస్ ల తో సమానమని సీసీ కెమెరాలు ఏర్పరచుకునేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని దాంతో నేరాలు అదుపులో ఉండడమే కాకుండా సంఘటన జరిగినప్పుడు అందుకు సంబంధించిన సమాచారాన్ని సీసీ కెమెరాలు రికార్డు చేయడంతో ప్రజలకు న్యాయం జరుగుతుందని సీసీ కెమెరాలు ఉన్న పనిచేస్తున్నాయని భయంతో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులు అందుకు భయపడడంతో సమాజంలో నేలలు తగ్గుతాయని ప్రతి ఒక్కరికి నచ్చ చెప్పడంతో సీసీ కెమెరాలు బిగించేందుకు ప్రతి గ్రామంలో ముందుకు వచ్చారు. దాంతో పట్టణాలు పల్లెలు అని తేడా లేకుండా ప్రతి గ్రామాలలో సీసీ కెమెరాలు అందుకు సంబంధించిన సాఫ్ట్వేర్ను అనుసంధానం చేసి కరెంటు పోల్లు ఎత్తుగా ఉన్నటువంటి చెట్లకు కేబుల్ వైర్ల ద్వారా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి దాన్ని స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయాల్లో రికార్డు అయ్యే విధంగా చర్యలు తీసుకున్నారు. సీసీ కెమెరాలను సరైన మరమ్మతులు చేపట్టడంలో ప్రజా ప్రతినిధులు నిర్లక్ష్యం వహించడం మూలంగా అవి పని చేయకుండా అయ్యాయి. గతంలో వరుస దొంగతనాలు జరిగిన సందర్భంలో ఆ సీసీ కెమెరాలు అనుమానితుల సమాచారం సీసీ కెమెరాలు నమోదు కావడంతో పోలీసులు కేసులు ఛేదించి నిందితులకు శిక్ష పడేలా నిరుపేదలకు న్యాయం జరిగింది. తర్వాత పాలకులు సీసీ కెమెరాలు పనిచేయక పోయిన వాటిని మరమ్మతులు చేయకపోవడంతో అలంకారప్రాయంగా మిగిలాయని ఆరోపణలు వినవస్తున్నాయి. గ్రామాలలో అసంఘిక కార్యకలాపాలు భయపడే పరిస్థితి ఉండేది. గ్రామాలు పట్టణాల్లో ఏమైనా సమావేశాలు ఏర్పడిన సందర్భంలో జరిగిన సంఘటనలను విచారణ జరిపే క్రమంలో సీసీ కెమెరాలు సహాయాన్ని పోలీసులు తీసుకొని వెళ్లేవారు. సంవత్సరాలు గడిచిన తర్వాత సీసీ కెమెరాలు పట్టించుకోకపోవడంతో అవి అలంకారప్రాయంగా మారాయని పలువురు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. సీసీ కెమెరాలు పనిచేయక పోవడంతో పగలు కూడా ఇళ్లలో దొంగలు పడి విలువైన వస్తువులు అపహరణకు గురైనప్పటికీ అందుకు సంబంధించిన పోలీసులకు లభించకపోవడం విచారణ ముందుకు జరగక పోవడంతో నిరుపేదలు నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాబోవు రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికలు జరుగుతున్నాయి అని ప్రచారం జరుగుతున్న సందర్భంలో కొద్ది రోజులలో ప్రతి గ్రామంలో సభలు సమావేశాలు ప్రచార కార్యక్రమాలతో జరగనున్నాయి. ఆ సమావేశాల్లో అగ్రనేతలతో పాటు మండల జిల్లా స్థాయి నాయకుల సైతం పాల్గొన్నటువంటి సభలలో నిరసనలు కానీ ఎన్నికలకు ప్రలోభాలు కానీ పాల్పడినటువంటి సమాచారం సేకరించడంలో సీసీ కెమెరాలు ఉన్నట్లయితే వీలవుతుందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి గతంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు రిపేర్ చేయించి తిరిగి అమర్చేల చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు

# నమ్మబలికి గద్దెనెక్కారు



**- గెలుపే లక్ష్యంగా పనిచేయాలి**
**- మాజీ మంత్రి రెడ్యానాయక్**

కురవి అక్టోబర్ 8 మేజర్ న్యూస్ (సూర్య): కాంగ్రెస్ పార్టీ ఆరు అబద్ధపు హామీలతో ప్రజలను నమ్మబలికిఅధికారంలోకి వచ్చిందని మాజీ మంత్రి రెడ్యానాయక్ అన్నారు.బుధవారం కురవి మండలం బలపాల గ్రామం లో స్థానిక ఎన్నికల నేపథ్యం లో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి రెడ్యానాయక్ మాట్లాడారు.కార్యకర్తలు కలిసి కట్టుగా గెలుపే లక్ష్యంగా పని చేయాలని పిలుపునిచ్చారు. తాను ఓడిన గెలిచినా ప్రజల్లోనే,నియోజక వర్గం లోనే ఉన్నానని అన్నారు.ప్రస్తుత శాసనసభ్యులు ప్రజలను పట్టించుకున్న దాఖలాలు లేవని విమర్శించారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆరు గ్యారెంటీల కార్డుతో మోసపూరిత ప్రచారం చేసి ఆశతో ఓటేసిన ప్రజలను మోసం చేశారని అన్నారు.ఓటేయమని వచ్చిన కాంగ్రెస్ నాయకులను ప్రజలు ఆరు హమీల గ్యారంటీ ఏమైందని నిలదీయాలని సూచించారు.అనంతరం భారీచేరికలు జరిగాయి.పలు పార్టీలనుండి కార్యకర్తలు,నాయకులు గులాబీ గూటికి చేరారు.స్వయంగా రెడ్యానాయక్ పార్టీ కండువాను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమం లో బి ఆర్ ఎస్ జిల్లా సీనియర్ నాయకులు బజ్జూరి పిచ్చిరెడ్డి బి ఆర్ ఎస్ యూత్ రాష్ట్ర నాయకులు గుగులోత్ రవినాయక్.సీనియర్ నాయకులు ముండ్ల రమేష్ గోవర్ధన్ రెడ్డి,రాజునాయక్ బోజునాయక్ ,కొండపల్లి శ్రీదేవి గ్రామపార్టీ అధ్యక్షులు నామసైదులు ,భిక్షం రెడ్డి,చంద్రారెడ్డి ,బానోత్ రమేష్,సరియా,బానోత్ రాము బానోత్ గణేష్ మాలోత్ సూర్య ,బత్తుల వెంకన్న, రాంలాల్,రొయ్యల నాగేశ్వర రావు,గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



ఫలించిన బజ్జూరి వ్యూహం. బుజ్జగింపు తో ఎట్టకేలకు అలక వీడిన ముండ్ల రెడ్యా చెంతకు చేరడం తో నయజోష్.స్థానిక ఎన్నికల నేపథ్యంలో పార్టీ నాయకులు వ్యూహాలు ప్రతివ్యూహాలు రచిస్తున్నారు.గెలుపే లక్ష్యంగా ఎత్తుకు పై ఎత్తులు వేస్తున్నారు.గత ఎన్నికల్లో ఓటమి తర్వాత తీవ్ర అసంతృప్తి ఒకవైపు అనంతరం జరిగిన పరిణామాలతో కొంతకాలం గా బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు మాజీ రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు ముండ్లరమేష్ క్రియాశీల రాజకీయాలకు దూరంగా స్తబ్దతగా



ఉంటున్నారు.కొన్ని రోజులుగా బీ ఆర్ ఎస్ జిల్లా సీనియర్ నాయకులు బజ్జూరి పిచ్చిరెడ్డి ముండ్ల రమేష్ ను రెడ్యా చెంతకు చేర్చేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేశారు.ఎట్టకేలకు బజ్జూరి వ్యూహం ఫలించింది.బజ్జూరి బుజ్జ గింపుతో అలక వీడిన రమేష్ మాజీ మంత్రి రెడ్యా చెంతకు చేరారు.ముండ్ల రమేష్ రెడ్యా చెంతకు చేరడం తో బలపాల గులాబీ శ్రేణుల్లో నూతనోత్సాహం వెల్లివిరిసింది.సెల్ ఫోన్ లలో సెల్ఫీ లు, ఫోటోలతో రమేష్ అనుచరులు అభిమానులు సంబురాలు జరుపుకున్నారు.

# డిజిటల్ లైబ్రరీని ప్రారంభిస్తున్న రాపెల్లి వెంకటేశ్వర్లు





బచ్చన్నపేట అక్టోబర్ 8 మేజర్ న్యూస్ (సూర్య) : బచ్చన్నపేట మండల కేంద్రంలో డిజిటల్ లైబ్రరీ నీ ప్రారంభించిన సందర్భంగా నిర్వాహకులు రాపెల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈ యొక్క డిజిటల్ లైబ్రరీ కాన్సెప్ట్ ఇంతవరకు ఎక్కడ లేదు, మొట్టమొదటగా మనం మన జనగామ జిల్లా బచ్చన్నపేట లో ఈ యొక్క డిజిటల్ లైబ్రరీని (సొసైటీ ఆఫ్ డిజిటల్ ఎంటర్ప్రెనర్) వారి సహకారంతో ఏర్పాటు చేయడం జరిగింది. దీనిలో ముఖ్యంగా కలెక్షన్ ఆఫ్ డిజిటల్ ఎడ్యుకేషన్ రిసోర్సెస్, ఈ బుక్స్, స్టడీ మెటీరియల్, వీడియోస్ రూపకంగా పైవన్నీ జస్ట్ వన్ క్లిక్ ద్వారా ఒకే దగ్గర లైబ్రరీలో అందుబాటులో ఉండుటకు ఈ యొక్క సెంటర్ ను ఏర్పాటు చేయడం జరిగింది. డిజిటల్ లైబ్రరీ గ్రామీణ ఇండియా కనెక్టెడ్ స్మార్ట్ టుమారో అనే లక్ష్యంతో ఈ యొక్క కాన్సెప్ట్ తీసుకోవడం జరిగింది. ఇట్టి దీనిని బచ్చన్నపేట మండలంలో ఉన్న విద్యార్థిని విద్యార్థులు మరియు యువకులు ప్రజలందరూ ఉపయోగించుకోవాలని ఈ యొక్క సెంటర్ ద్వారా డిజిటల్ లైబ్రరీని స్థాపించడం జరిగింది. ఈ యొక్క లైబ్రరీలో సభ్యులుగా చేరి ఒక నెలలో 20 గంటలకు సంబంధించినటువంటి కోర్సును చేసుకోవచ్చు, లేదా నెలరోజులు లో 20 రోజులు ఈ యొక్క సేవలను పొందుటకు రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి అవకాశం ఉంటుంది. దీనికి అతి తక్కువగా నెలవారి రుసుం ఉంటుందని తెలిపారు. అలాగా ఈ డిజిటల్ లైబ్రరీ ద్వారా పిల్లలకు యువకులకు అవగాహన శిక్షణలో పాల్గొన్నందుకు వారికి సోర్స్ ఢిల్లీ వారిచే సర్టిఫికెట్ ప్రధానం చేయబడును. కావున మండల ప్రజలందరూ ఈ యొక్క డిజిటల్ లైబ్రరీని ఆదరించి మీరు సేవలను పొందగలరని ఆశిస్తున్నాము. ఈ కార్యక్రమంలో రాపల్లి జ్యోతి, ప్రసాదు, పురాణం శ్రీనివాస్, శివ కుమార్, శ్రీ రామకృష్ణ విద్యా మందిర్ విద్యార్థినీ విద్యార్థులు 10 లైబ్రరీ గురించి తెలుసుకోవడం జరిగింది.

# కర్రతో కొట్టిన వ్యక్తి అరెస్టు రిమాండ్ కు తరలింపు

దేవరుప్పుల అక్టోబర్ 08 మేజర్ న్యూస్ (సూర్య): ఓ వ్యక్తి మరో వ్యక్తిని కర్రతో కొట్టిన సంఘటన దేవరుప్పుల పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్సై సృజన్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. దేవరుప్పుల మండలంలోని సింగరాజుపల్లి గ్రామానికి చెందిన వారాల మల్లేష్ అనే వ్యక్తి అదే గ్రామానికి చెందిన పడకండి బ్రహ్మచారి అనే వ్యక్తిని సెప్టెంబర్ 23వ తేదీన కర్రతో కొట్టడం వల్ల బాధితుడి చేయి విరిగింది. బాధితుడు పడకంటి బ్రహ్మచారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టి ఇట్టి విషయంలో నిందితుడు వారాల మల్లేష్ ను బుధవారం అరెస్టు చేసి రిమాండ్ కు తరలించి కోర్టులో హాజరు పరచయం జరిగిందని దానికి కోర్టు అతనికి రిమాండ్ విధించనైనదని ఎస్సై తెలిపారు.

## విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ స్కాలర్షిప్‌లు

# చెల్లించడానికి నిధులు లేవా



### - ఏనుగుల రాకేష్ రెడ్డి

కాజీపేట అక్టోబర్ 08 మేజర్ న్యూస్ (సూర్య) టిఆర్ఎస్ నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేద ఎస్సీ ఎస్టీ విద్యార్థులకు వరమైన బెస్ట్ అవేలబుల్ స్కూల్స్ స్కీమ్ ను భూస్థాపితం చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర పన్నుతుంది. పలక బలపం పట్టి పాఠశాలల్లో ఉండాల్సిన చిన్నారులను రోడ్డున పడేసిన ఘనత రేవంత్ రెడ్డిదే, భరోసా కల్పించాల్సిన ప్రభుత్వమే బజారున పడేసింది. అండగా ఉండాల్సిన ప్రభుత్వమే ఆగం చేసింది. అంధకారంలోకి నెట్టేస్తుంది. కంటికి రెప్పలా కాపాడాల్సిన ప్రభుత్వమే కన్నీళ్లు పెట్టిస్తుంది. బెస్ట్ అవేలబుల్ స్కూల్స్ స్కీమ్ నిధులును తక్షణమే విడుదల చేయాలి అని డిమాండ్ చేశారు. బట్టి విక్రమార్క ఆర్థిక శాఖ మంత్రి కాదు వాయిదాల మంత్రిగా, వాటాల మంత్రిగా ఘనత సాధిస్తున్నారు. గురుకులాల్లో ఫుడ్ పాయిజన్, 2000 ప్రభుత్వ పాఠశాలల మూసివేత, గ్రూప్ - 1 లో గోల్ మాల్, బెస్ట్ అవేలబుల్ స్కూల్స్ స్కీమ్ నిధులు కేటాయించకపోవడం, పెండింగ్ లో ఉన్నా స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ లు విడుదల చేయకపోవడం, ఇవి రేవంత్ రెడ్డి విద్యా శాఖ మంత్రిగా 23 నెలల్లో సాధించిన ఘనత. రాష్ట్రంలో విద్యా వ్యవస్థ పూజారి లేని గుడి లాగా, పంతులు లేని బడి లాగా, వైద్యుడు లేని వైద్యశాల లాగా తయారయింది. 55 సార్లు రేవంత్ రెడ్డి డిల్లీకి గిరగిర తిరగడానికి, 200 కోట్లతో హెలికాప్టర్లలో తిరగడానికి డబ్బులు ఉన్నాయి. కానీ, విద్య వైద్యంపై ఖర్చు పెట్టడానికి మాత్రం లేవా అని సూటిగా ప్రశ్నించారు. గడిచిన 22 నెలల కాంగ్రెస్ పాలన చూస్తే రేవంత్ రెడ్డి పక్కా ప్రణాళిక తో కాంగ్రెస్ లోకి వచ్చి, కాంగ్రెస్ ను భూస్థాపితం చెయ్యడానికి కంకణం కట్టుకున్నట్టున్నట్లు కొట్టొచ్చినట్టు కనిపిస్తుంది. తెలుగు దేశంలో ఈయన పెత్తనం చేసే యాళ్లకు బ్యాగులతో దొరికి తెలుగు దేశం తెలంగాణ లో భూ స్థాపితం చేసాడు. కాంగ్రెస్ లోకి వచ్చిన తర్వాత 2018 లో ఈయన వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఊపితే %ు=ా% కి ఏకంగా 88 సీట్లు వచ్చి కాంగ్రెస్ గల్లంతు అయింది. అడ్డిమారీ గుడ్డి దెబ్బలో రాకరాక 10 ఏళ్ల తర్వాత భూమి ఆకాశం ఏకమయ్యే అన్ని హామీలు ఇస్తే అధికారంలోకి వచ్చింది. ఇప్పుడు ఈయనను ముఖ్యమంత్రిని చేసిన పాపనానికి కాంగ్రెస్ మీద పాత కోపం తీసుకుంటాండో, మళ్ళీ కాంగ్రెస్ లేవకుండా చేస్తాండో.. తెలంగాణ లో ఈయనే కాంగ్రెస్ మొదటి ముఖ్యమంత్రి అయ్యిండు కాబట్టి తెలంగాణ కు ఈయన చివరి కాంగ్రెస్ ముఖ్యమంత్రి అవ్వాలని కలకంటున్నాడో అర్థం కావడం లేదు. ఎందుకంటే, కాంగ్రెస్ తెచ్చిన ఏ పథకాన్ని రేవంత్ రెడ్డి సక్కగా నడవనివ్వడం లేదు. 108 ను, ఆరోగ్య శ్రీ ని రాష్ట్రంలో నడకుండా చేసిండు. 108 వాహనాలకు కనీసం డీజిల్ కూడా పోయడం లేదు. ఆరోగ్య శ్రీ బిల్లులు చెల్లించడం లేదు. ఆకరికి %ూ=% తెచ్చిన ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ లను కూడా పూర్తిగా నిలిపేసి రాష్ట్ర విద్యా వ్యవస్థ ను సర్వనాశనం చేస్తున్నాడు. 1990 లో దళిత, గిరిజన బిడ్డలకు నాణ్యమైన సి.బి.ఎస్.సి, ఆంగ్ల విద్యను అందించాలన్న గొప్ప లక్ష్యంతో అప్పటి ప్రభుత్వం ఉత్తమ అందుబాటులో ఉన్న పాఠశాల పథకం ను అందుబాటులోకి తేవడం జరిగింది. ఈ స్కీమ్ కింద రాష్ట్రంలో అత్యుత్తమమైన ప్రయివేటు రెసిడెన్షియల్, సెమీ రెసిడెన్షియల్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలను ప్రభుత్వం గుర్తించడం జరుగుతుంది. గత 5 ఏళ్లలో 10 వ తరగతి లో 90% ఉత్తీర్ణత సాధించి ఉన్న పాఠశాలలను, నాణ్యమైన విద్యను అందించే బోధనా సిబ్బంది, ఆహ్లాదకరమైన వాతావరణం ఉన్న పాఠశాలలను మాత్రమే ఎంపిక చేసి అందులో ప్రభుత్వమే సొంత ఖర్చులతో పేద, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులను చదివించే గొప్ప స్కీమ్ ఇది. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యాక అప్పటి వరకు కేవలం 80 పాఠశాలల్లో మాత్రమే బెస్ట్ అవేలబుల్ స్కూల్స్ స్కీమ్ అమల్లో ఉంటే వాటిని ఏకంగా సుమారు 200 లకు పెంచి, 8000 మంది విద్యార్థులు లబ్ధిదారులుగా ఉంటే ఏకంగా ఆ సాక్ష్య ఎస్సీ, ఎస్టీ పేద మధ్యతరగతి విద్యార్థుల సంఖ్యను 25,000 వేలకు పెంచడం జరిగింది. కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిననాటి నుండి సుమారు 30 వేల మంది ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు విద్యను అందిస్తున్న 200 బెస్ట్ అవేలబుల్ స్కూల్స్ కి రాష్ట్రం ప్రభుత్వం చెల్లించాల్సిన 180 కోట్ల పెండింగ్ నిధులను విడుదల చేయడం లేదు. ఎంతసేపు కమిషన్ల మీద కక్కుర్తి తప్ప తన కర్తవ్యం మీద శ్రద్ధ లేదు. ఎంతసేపు తదుపరి ఎన్నికలు గురించి తప్పా తదుపరి తరం గురించి ఆలోచనే లేదు. కమిషన్ల కోసం కడుతనంటున్న ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు మీద ఉన్న యావ.. రాష్ట్రంలో ప్రస్తుతం నడుస్తున్న పాఠశాలలను, కళాశాలలను నడవానిచ్చే దిక్కు లేదు. ఇంటిగ్రేటెడ్ తెచ్చి ఇంటర్నేషనల్ విద్య చెప్పేది దేవుడెరుగు కనీసం ఉత్తమ అందుబాటులో ఉన్న పాఠశాల పథకం లలో విద్యను అభ్యసిస్తున్న పేద ఎస్సీ, ఎస్టీ విద్యార్థులను గోస తీర్చడం మీద పెట్టాలి. రేవంత్ రెడ్డికి ఆయన ప్రభుత్వానికి బి.ఏ. ఎస్ విద్యార్థులు పలకలు చేతిలో పట్టుకొని అత్యంత దయనీయ స్థితిలో మాకు న్యాయం చేయండని రోడ్డెక్కితే కూడా కాంగ్రెస్ ప్రభుత్వానికి కనికరం లేదు. ఎందుకంటే, 180 కోట్ల పెండింగ్ నిధులు ఈ పేద విద్యార్థులకు విడుదల చేస్తే అందులో కమిషన్ రాదు. మంత్రులు జల్సాలు చేయడానికి, 55 సార్లు డిల్లీకి వెళ్లడానికి, హెలికాప్టర్లో చెక్కర్లు కొట్టడానికి, పక్క రాష్ట్రాల్లో ప్రచారాలు చేయడానికి డబ్బులు ఉన్నాయ్. కానీ, పేద మధ్యతరగతి విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ లు విడుదల చేయడానికి డబ్బు లేవా. మరి కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు వచ్చింది. సెటిల్మెంట్ లు చేసుకోవడానికి, ఇసుక క్వారీలు నడపడానికా.. ఒకవైపు పాఠశాలల యాజమాన్యాలు ఇన్నాళ్లు బి.ఏ.ఎస్ విద్యార్థులను కన్న బిడ్డల లెక్క చూసుకున్నారు. ప్రభుత్వం తమపై పెట్టిన బాధ్యత అనుకోని ఆ విద్యార్థులను స్వీకరించారు. కంటికి రెప్పలా ఇన్నాళ్లు కాపాడారు. వాళ్ళ పాఠశాలలు నడవలేని దుస్థితి వచ్చిన తర్వాత ఇప్పుడు ఆ బిడ్డలను మీ హక్కుల కోసం మీరే కోట్లాడండి, మేము ఈ నిద్రమొద్దు ప్రభుత్వాన్ని ఎంత ముల్లుకర్ర పొడిసినా సోయి రావడం లేదని తప్పనిసరి పరిస్థితిలో వాళ్ళను మనసు రాకున్నా మీరు రాకండి బిడ్డా అని చెప్పడం జరిగింది. కొంచం మనసును కటువుగా చేసుకొని ఆ పేద ఎస్సీ, ఎస్టీ బిడ్డలను గేటు అవతల ఆపితే అయినా రాష్ట్ర ప్రభుత్వం దిగిస్తుందని ఎంత ఆశపడ్డా కనికరం లేని ఈ కర్కశ కాంగ్రెస్ ప్రభుత్వం కనీసం కన్నెత్తి కూడా చూడటం లేదు. ఏ తల్లి అయినా తన ఒంట్లో సత్తువ ఉన్నంత వరకు ఆ బిడ్డలను బయట చేయి చాపకుండా చూసుకుంటుంది. అపోసపో్ప చేసి బిడ్డల కడుపు నింపుతుంది. కానీ, ఆ నిరుపేద ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల పాఠశాలల యాజమాన్యాలు ఆ పరిస్థితి దాటిపోయారు. ఇప్పుడు మీ నిర్వాకం వల్ల వాళ్ళే రోడ్డున పడే దుస్తితి దాపురించింది. పెట్టే చేతులనే నరికే మీ కాంగ్రెస్ ప్రభుత్వం వల్ల మొత్తం విద్యా వ్యవస్థే కుప్పకూలే పరిస్థితి దారపురించింది. ఇంకా కన్నతల్లికి బుక్కెడు బువ్వ పెట్టనోడు పినతల్లికి బంగారు గాజులు చేయిస్తా అన్నట్టు... ఉన్న పాఠశాలలు నడిచే దిక్కు లేదు, హాస్టల్స్ లో నాణ్యమైన భోజనం లేదురో అయ్యా అంటే 200 కోట్లతో ఒక్కో ఇంటిగ్రేటెడ్ పాఠశాల అని పొడుగు పొడుగు రాగాలు తీస్తున్నాడు. బి.ఏ.ఎస్ విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వమే తమ పిల్లల బాగోగులు చూస్తది. కంటికి రెప్పలా కాపాడుతది. మా పిల్లల భవిష్యత్ కు భరోసా దొరికిందని సంతోషపడుతుంటే బరోసా కల్పించాల్సిన ప్రభుత్వమే బజారున పడేసింది. అండగా ఉండాల్సిన ప్రభుత్వమే ఆగం చేసింది. అంధకారంలోకి నెట్టేస్తుంది. కంటికి రెప్పలా కాపాడాల్సిన ప్రభుత్వమే కన్నీళ్లు పెట్టిస్తుంది. విద్యా శాఖ స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి దగ్గరే ఉంది కాబట్టి తక్షణమే పెండింగ్ లోనున్న స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్, బి.ఏ.ఎస్ నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేయడం జరిగింది.

## పారా మెడికల్ డిప్లమా కోర్సు ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

జనగామ టౌన్ అక్టోబర్ 8 మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్ర పారామెడికల్ బోర్డు 2025 -26 విద్యా సంవత్సరానికి గాను రెండు సంవత్సరముల పారామెడికల్ డిప్లమా కోర్స్ ప్రవేశాల కొరకు నోటిఫికేషన్ జారీ చేయడం జరిగిందని ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ నాగమణి తెలిపారు.జనగామ ప్రభుత్వ వైద్య కళాశాలలో డిప్లమా ఇన్ మెడికల్ ఇమేజింగ్ టెక్నీషియన్ కోర్స్ (డి.ఎం.ఐ.టి.), డిప్లమా ఇన్ ఆప్తాలమిక్ అసిస్టెంట్ కోర్స్ (డి. ఓ. ఏ.) కోర్సులకు ఇంటర్ లో బైపిసి ఎంపీసీ చదివిన విద్యార్థుల నుండి దరఖాస్తులను కోరుతున్నా మన్నారు.ఒకవేళ బైపిసి ఎంపీసీ విద్యార్థులు లేనియెడల ఇంటర్ విద్య గల ఇతర సమాన అర్హత గల కోర్సు చేసిన వారి నుండి కూడా దరఖాస్తులను కోరుతున్నామన్నారు. దరఖాస్తు చేసుకునేవారు పారామెడికల్ వెబ్సైట్ www.tgpmb.telangana.gov.in. ద్వారా ఆన్లైన్ దరఖాస్తు చేసుకోవాలని తెలియజేశారు.

## కాంగ్రెస్ పార్టీని గ్రామస్థాయిలో మరింత బలోపేతం చేద్దాం

- పార్టీ అభ్యర్థుల గెలిపే కార్యకర్తల ప్రధాన లక్ష్యం
- స్థానిక సంస్థల ఎన్నికలపై సమీక్ష సమావేశం
- గ్రామ ఇంచార్జ్ పులిగిల్ల వెంకన్న యాదవ్



దేవరుప్పుల అక్టోబర్ 08 మేజర్ న్యూస్ (సూర్య): దేవరుప్పుల మండలంలోని కడవెండి గ్రామంలో బుధవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గ్రామ స్థాయి సమీక్షా సమావేశం ఘనంగా నిర్వహించబడింది. ఈ సమావేశంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ ప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, అలాగే పార్టీ అనుబంధ సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సమావేశంలో గ్రామ స్థాయి కార్యకలాపాలపై సమీక్షతో పాటు రాబోయే ఎన్నికల వ్యూహాలపై సవివరంగా చర్చించారు. పార్టీని గ్రామ స్థాయిలో మరింత బలోపేతం చేయడానికి చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. ప్రజల్లో కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, అభిప్రాయాలు మరింతగా చాటేందుకు ప్రచార కార్యక్రమాలను విస్తరించాలనే ప్రణాళికలు రూపొందించబడ్డాయి. ఈ సమావేశం పాలకుర్తి ఎమ్మెల్యే శ్రీమతి మామిడాల యశస్విని రెడ్డి తెలంగాణ రాష్ట్ర టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరామ్ ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ముఖ్య అతిథులుగా దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉప్పుల సురేష్ బాబు యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కడవెండి ఇన్‌చార్జ్ పులిగిల్ల వెంకన్న హాజరై పార్టీ బలోపేతంపై కీలక సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ది సోమయ్య, పసునూరి సుధాకర్, మరసాని శ్రీను, భాషిపాక సోమయ్య, గుమ్మడివెల్లి శ్రీనివాస్, దరగాని శ్రీను, భాషిపాక బిక్షపతి, పంతం అచ్చయ్య, భాషిపాక మహేందర్, కుమార్, రఫీ, బద్రు, వీర్యనాయక్, శంకర్, నర్సింహా, యాదగిరి, రమేష్, శ్రీనివాస్, శ్రీను, చొక్కయ్య, ఎల్లయ్య, అంజయ్య, నర్సింహా, సోమయ్య, కృష్ణ, మధు, నరేష్, శ్రీను, మాసంపెల్లి సాత్విక్ పటేల్ సోషల్ మీడియా జనగాం జిల్లా తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఈ నెల 10వ తేదీన ఉచిత హెూమియో వైద్య శిబిరం

### - డాక్టర్ మమత వెల్లడి

జనగామ టౌన్ అక్టోబర్ 8 మేజర్ న్యూస్ సూర్య : జనగామ లో ఈనెల 10వ తేదీ శుక్రవారం ధర్మకంచలో ఉన్న యూపీహెచ్సీ లో ఉదయం 10 గంటల నుండి ఉచిత హెూమియో వైద్య శిబిరం నిర్వహిస్తున్నందున ప్రజలు ఈ అవకాశాన్ని తప్పనిసరిగా వినియోగించుకోవాలని జిల్లా నోడల్ అధికారి డాక్టర్ మమత తెలిపారు హైదరాబాదులోని రామంతపూర్ ప్రభుత్వ హెూమియో కళాశాల వైద్య సిబ్బంది జిల్లాలో ఉచిత హెూమియో వైద్య శిబిరం నిర్వహించి మోకాళ్ళ నొప్పులు, నడుము నొప్పి, మధుమేహం, రక్తపోటు తదితర దీర్ఘకాలిక వ్యాధులకు మందులు అందజేస్తారని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# లోకల్ ఫైట్..గెలుపే టార్గెట్

- సత్తా చాటుతామనే ధీమాతో బీఆర్ఎస్, కాంగ్రెస్
- గట్టి పోటీ ఇస్తామంటున్న బిజెపి
- స్థానిక ఎన్నికల్లో నెగ్గేందుకు నేతల కసరత్తు
- టికెట్ కోసం ఆశావాహుల అభ్యర్థనలు
- గ్రామాల్లో కనిపిస్తున్న ఎన్నికల హడావిడి



నల్లబెల్లి, అక్టోబర్ 8 మేజర్ న్యూస్ సూర్య: స్థానిక సంస్థ ఎన్నికల్లో అన్ని పార్టీలు పోరులో నెగ్గేందుకు దృష్టి సారించాయి. ప్రధాన పార్టీలు కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి తమ సత్తాను నిరూపించుకునేందుకు రెడీగా ఉన్నా యి. నర్సంపేట నియోజకవర్గ వ్యాప్తంగా అధికార పార్టీ ఎదుర్కొంటున్న ఆరోపణలను, ప్రభుత్వ పథకాల్లో అవకతవకలను బూచిగా చూపిస్తూ ఎలాగైనా నల్లబెల్లి గడ్డపై జెండా ఎగర చెయ్యాలనే ఆలోచనతో బిఆర్ఎస్ పావులు కదుపుతుంది. వంద శాతం అమలవుతున్న పథకాలను, ప్రభుత్వం పై కావాలనే బిఆర్ఎస్ పార్టీ కుట్రపూరీతంగా నిందలు మోపుతోందని.. వాటిని తిప్పి కొట్టాలని కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలకు సూచనలు చేస్తున్నారు. ఈసారి ఎలాగైనా కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలకు ధీటుగా గట్టి పోటీ ఇచ్చేందుకు బిజెపి ముఖ్య నేతలతో తరచూ సమావేశాలను నిర్వహిస్తుంది. ముందుగా జడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికలు జరుగుతాయన్న ప్రచార నేపథ్యంలో పలు మండలాల నుండి ఆశావాహులు నమ్మిన నేతల వద్ద క్యూ కడుతూ అర్జీ పెడుతున్నారు. ఇటు సర్పంచ్ కావాలనుకునే వారితో పాటు తమ క్యాండెట్ కి టికెట్ కేటాయించాలనుకునే వారు పార్టీ ముఖ్య నేతలను ప్రసన్న చేసుకుని చెవిలో పేరు పడేలా విశ్వ ప్రయత్నాలు జరుపుతున్నారు. ఇక ఆశావాహులు అయితే తమ గ్రామాల్లో ఎలాగైనా మార్కులు కొట్టేయాలని, చెడు పేరు రాకుండా తల క్రిందులా తపస్సు చేస్తున్నారు. చిన్న చిన్న సమస్యలను తమ సొంత ఖర్చులతో పరిష్కారం చూపేందుకు కూడా వెనుకాడటం లేదంటే గ్రామాల్లో ఎన్నికల హడావుడి ఎలా ఉందో అర్థమవుతుంది.

**వరుస మీటింగులు.**

స్థానిక ఎన్నికలు నోటిఫికేషన్ విడుదల నేపథ్యంలో ముఖ్య కార్యకర్తలు, నేతలు తరచూ సమావేశాలు నిర్వహిస్తుండడంతో జిల్లాలో ఎన్నికల సందడి మొదలైందని చెప్పొచ్చు. పోటీ చేసే అభ్యర్థులను ఎన్నిక చేసేందుకు రివ్యూ మీటింగ్ లను కూడా నిర్వహించుకుంటున్నారు. బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి పార్టీలు నల్లబెల్లి గడ్డపై తమ పార్టీ జెండాను ఎగరవేయాలని కసరత్తు నిర్వహిస్తున్నాయి. ప్రధాన పార్టీల నేతలతో పాటు ఆశావాహులు కూడా అనేక శుభ, అశుభ కార్యక్రమాల్లో విరివిగా హాజరవుతూ పరామర్శలు, ఓదార్పులు, ఆశీర్వాదాలు అందిస్తూ జనాల్లో మెప్పు పొందే ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. వర్షాలకు, వరదలకు ప్రజలు ఇబ్బందులు పడకుండా, రాజకీయంగా లబ్ధి పొందేందుకు పలు పార్టీల నేతలు సహాయ సహకారాలు అందిస్తూ ప్రజాదరణ కోసం సేవా దృక్పథాన్ని చాటుతున్నారు. ఇలా పార్టీలన్నీ లోకల్ ఫైట్ లో ఎలాగైనా నెగ్గేందుకు సమాయత్తం అవుతున్నాయి.

**లీడర్లందరికీ సవాల్..**

నల్లబెల్లి మండల కేంద్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు రాజకీయ పార్టీలన్నింటికీ పెద్ద సవాలుగా మారాయని చెప్పుకోవచ్చు. కాంగ్రెస్, బిఆర్ఎస్ జిల్లాలో ఇప్పటికే బలంగా ఉన్నప్పటికీ భారతీయ జనతా పార్టీ స్థానిక పోరులో సత్తా చాటాలనే బలమైన ఆలోచనతో ఉంది. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ ప్రజల్లో మార్కులు కొట్టేయాలని బిఆర్ఎస్ కసరత్తు చేస్తుంటే... సంక్షేమ పథకాలు గూర్చి ప్రజలకు వివరించి సరికొత్త రికార్డు సృష్టించాలని అధికార కాంగ్రెస్ కార్యకర్తలకు సూచనలు చేస్తుంది. బిజెపి యువతను ఆకట్టుకునేందుకు కార్యరూపాన్ని దాల్చి పోటీలో నెగ్గాలని పట్టు పట్టి కూర్చుంది. ఇలా ప్రధాన పార్టీలన్నీ లోకల్ పోరులో ఎన్నికల్లో ఏ పార్టీ భవితవ్యం ఎలా ఉందో చూడాల్సి ఉంది.

# ఆటో కార్మికులకు అండగా ఉంటాం

- కాంగ్రెస్ నాయకులను ఎక్కడ కనపడితే అక్కడ నిలదీయాలి
- మాజీ చీఫ్ విప్, ప్రభుత్వ బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్






కాజీపేట అక్టోబర్ 08 మేజర్ న్యూస్ (సూర్య): ఆటో అన్నలకు కాంగ్రెస్ బాకీ కార్డులను ప్రత్యేకంగా తయారు చేసి ఆటో డ్రైవర్లకు అందజేసిన ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్. హనుమకొండ జిల్లాలోని కాజీపేట రైల్వే స్టేషన్ వద్ద ఆటో డ్రైవర్ల యూనియన్ ఆధ్వర్యంలో ఈ బాకీ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. కాంగ్రెస్ బాకీ కార్డుతో పాటు, ఆటో కార్మికులకు కాంగ్రెస్ ఎన్నికల హామీలు అమలుకు నోచుకోకపోవడంతో కాంగ్రెస్ ఆటో అన్నలకు బాకీ కార్డును ప్రత్యేకంగా తయారు చేసి ఈ రోజు ఆటో డ్రైవర్లకు అందించడం జరిగింది. గ్యారెంటీల పేరుతో ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఫ్రీ బస్సుతో ఆటో కార్మికుల పొట్టకొట్టిందని విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులను ఎక్కడపడితే అక్కడ నిలదీయాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అమలు గాని హామీలతో గద్దెనెక్కి అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని ఆరోపించారు. కేసీఆర్ 14 ఏళ్ల పాటు తెలంగాణ అంతట తిరిగి ప్రజల కష్ట సుఖాలను తెలుసుకొని తెలంగాణను సాధించి పదేళ్లపాటు సంక్షేమం, అభివృద్ధితో కూడిన పాలన అందించారని, దేశం మొత్తం కూడా తెలంగాణ వైపు చూసిందని అన్నారు. రాజ్యాంగంలో పొందుపరిచిన విధంగా విద్యా,ఉద్యోగ, ఉపాధి రంగాలలో ఎవరు ఊహించని రీతిలో అభివృద్ధి సాధించిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు కాని హామీలతో ఎన్నికల సమయంలో క్యారెంటీ కార్డు అని, ఆరు గ్యారెంటీలు అని, 420 హామీలతో పేరుతో గద్దెనెక్కినదని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాల ప్రజలకు అనేక హామీలు ఇచ్చి... ఏ వర్గం ప్రజలను కూడా న్యాయం చేయలేదని అన్నారు. ఏ వర్గాలకైతే కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందో ఆ వర్గం ప్రజలు తిరుగుబాటు చేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చినటువంటి హామీలను అమలు చేయాలని అడిగితే బీఆర్ఎస్ పార్టీ నాయకులపై, కార్యకర్తలపై అనేక కేసులు పెడుతూ చిత్రహింసలకు గురి చేస్తుందన్నారు. బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలకు కేసులు కొత్త కాదని, కేసులకు భయపడేది లేదన్నారు. కేంద్రంలో ఉన్నటువంటి బీజేపీ, కాంగ్రెస్ తో మీలాఖత్ అయి రాష్ట్రాన్ని అన్ని రంగాలలో దెబ్బతీస్తుందన్నారు. గ్యారెంటీలలో ఆటో కార్మికులకు నెలకు రూ.1000, వితంతువులకు రూ. 2500, వికలాంగులకు రూ.6000, విద్యార్థులకు స్కూటీలు ఇస్తానని మభ్యపెట్టి, గద్దెనకినటువంటి ప్రభుత్వం వాటిని 22 నెలలు అయినా అమలు చేయలేదని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆటో కార్మికుల బతుకులను చిందర వందర చేసిందని అన్నారు. అనేక మంది ఆటో కార్మికులు ఆత్మహత్య చేసుకున్నారని, దానికి కాంగ్రెస్ పార్టీ బాధ్యత వహించాలని అన్నారు. పాలన అంతా కూడా రివర్స్ గేర్ లో జరుగుతుందని, బీఆర్ఎస్ కార్యకర్తలు ప్రతి ఆటో కార్మికుని కాపాడుకుంటారని అన్నారు. కేసులకు భయపడేది లేదని కాంగ్రెస్ పార్టీకి దమ్ముంటే హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేశారు.

# కాంగ్రెస్ అభ్యర్థులను బంపర్ మెజారిటీతో గెలిపించుకుందాం

- బీఆర్ఎస్ నాయకుల విమర్శలను తిప్పికొట్టాలి
- కాంగ్రెస్ అభ్యర్థి గెలుపుకై సమన్వయంతో ముందడుగు వేయాలి
- గ్రామ పార్టీ అధ్యక్షులు ఉప్పుల ఉప్పులయ్య
- గ్రామ ఇన్చార్జ్ రెడ్డిరాజుల రమేష్

దేవరుప్పుల అక్టోబర్ 08 మేజర్ న్యూస్ (సూర్య): స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేయాలని, కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి పార్టీ ప్రతిష్టను పెంచాలని కాంగ్రెస్ దేవరుప్పుల గ్రామ పార్టీ అధ్యక్షులు ఉప్పుల ఉప్పులయ్య అన్నారు. బుధవారం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు మండల పార్టీ అధ్యక్షులు నల్ల శ్రీరాములు సూచనలతో దేవరుప్పుల మండల కేంద్రంలోని ఎంపీటీసీ అభ్యర్థి ఎంపికపై గ్రామ పార్టీ అధ్యక్షులు ఉప్పుల ఉప్పులయ్య ఆధ్వర్యంలో పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న గ్రామ ఇంచార్జ్ రెడ్డిరాజుల రమేష్ మండల ముఖ్య నాయకులు మాట్లాడుతూ పాత నాయకులు, కొత్తగా చేరిన నాయకులు కలిసి మెలిసి పనిచేస్తూ కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టను పెంచుతూ, త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను బంపర్ మెజారిటీతో గెలిపించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. రాజకీయ ఉనికి కాపాడుకునేందుకే బీఆర్ఎస్ పార్టీ నాయకులు కావాలని ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కాసారపు ధర్మారెడ్డి మండల యూత్ అధ్యక్షులు పులిగిల్ల వెంకన్న నాయకులు తోటకూరి పాండుకృష్ణ రెడ్డిరాజుల రమేష్ జక్కుల గంగరాజు ఆకుల సోమనసయ్య చిలుకూరి చంద్రమౌళి తోటకూరి వెంకన్న నీలారపు చిన్న వెంకన్న గ్రామ యూత్ అధ్యక్షుడు సంతోష్ మండల ముఖ్య నాయకులు కార్యకర్తలు గ్రామ నాయకులు యువజన నాయకులు సోషల్ మీడియా కోఆర్డినేటర్లు తదితరులు పాల్గొన్నారు.





# వామ్మో దొంగలు..?

**- లారీ టైర్లతో పాటు, బ్యాటరీలు, డీజిల్ దొంగతనం**
**- వరుస దొంగ తానాలతో హడలెత్తి పోతున్న లారీ యజమానులు**



మల్హర్, అక్టోబర్ 08 మేజర్ న్యూస్ సూర్య : మండలంలోని కొయ్యూర్ గ్రామంలోని మూసి ఉన్న పెట్రోల్ బంకులో నిలిపి ఉన్న లారీ టిఎస్ 25 - టి 3004 అనే లారీ కి బిగించి ఉన్న నాలుగు టైర్లతో పాటు స్టెపిన్ టైర్ ను గుర్తు తెలియని దొంగలు ఎత్తుకెల్లిన సంఘటన చోటు చేసుకుంది. బుధవారం బాధితుడు తెలిపిన కథనం ప్రకారం కొయ్యురు ఇండియన్ పెట్రోల్ బంకు లో లారీ నిలిచి ఉన్న లారీకి ఉన్న నాలుగు టైర్లతో పాటు,ఒక లిఫ్ట్ టైర్ ను, రెండు బ్యాటరీస్ తోపాటు 120 లీటర్ల డీజిల్ ను కూడా దొంగలు దోచుకెల్లినట్లు సుమారు తెలిపారు. దొంగిలించ బడిన వాటి విలువ సుమారు రూ 2.50 లక్షల రూపాయల విలువ ఉంటుందని తెలిపారు. ఇదే కొయ్యూరు లో గత వారం రోజుల క్రితం రెండు లారీలలో సుమారు 500 లీటర్ల డీజిల్ దొంగతనం జరిగినట్లు తెలుస్తోంది. ఈ సంఘటనల పై కొయ్యురు పోలీస్ స్టేషన్లో బాధితుడు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.



# గౌడ కులస్తులు రాజకీయంగా ఎదగాలి

**- సంఘాల బలోపేతమే లక్ష్యంగా పనిచేయాలి**
**- తెలంగాణ గౌడ సంఘం వ్యవస్థపాక అధ్యక్షులు పల్లె లక్ష్మణ్‌రావు గౌడ్**



భూపాలపల్లి సూర్య ప్రతినిధి అక్టోబర్ 08 మేజర్ న్యూస్: గౌడ కులస్తులు రాజకీయంగా ఎదగాలని సంఘాల బలోపేతమే లక్ష్యంగా పనిచేయాలని తెలంగాణ గౌడ సంఘం వ్యవస్థపాక అధ్యక్షులు పల్లె లక్ష్మణ్ రావు గౌడ్ అన్నారు. తెలంగాణ గౌడ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యావర్గ సమావేశం యాదగిరి గుట్టలో బుధవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ గౌడ సంఘం వ్యవస్థపాక అధ్యక్షులు పల్లె లక్ష్మణ్‌రావుగౌడ్ హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు గౌడ జాతి అభ్యున్నతి కోసం పాటుపడాలని సంఘాలకు ఐదు ఎకరాల భూమి కొసం ప్రభుత్వం తో మాట్లాడుతానన్నారు.ప్రతి జిల్లాకు ఒక ఎకరం భూమి కమ్యూనిటీ పవనాలు 9కోట్ల ఎక్సగ్రెషియా రావాల్సి ఉందని, ఈ విషయమై ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువే ల్తానని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలొ రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ గట్టు రమేష్ గౌడ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పట్టపురం ఏకాంతం గౌడ్ రాష్ట్ర సెక్రెటరీ జనగాం వెంకన్న గౌడ్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు శ్రీపతి ప్రభాకర్ గౌడ్ కార్యదర్శి మామిండ్ల శ్రీనివాస్ గౌడ్ గడ్డం సదానందం హన్మకొండ జిల్లా అధ్యక్షులు శ్రీపతి గోపి గౌడ్ ములుగు జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు ముంజాల బిక్షపతి గౌడ్ అధ్యక్షులు శ్రీకాంత్ గౌడ్ వరంగల్ జిల్లా అధ్యక్షులు కక్కెర్ల శ్రీనివాస్ కర్ణాటక నర్సింగం జనగామ జిల్లా అధ్యక్షులు రాజు గౌడ్ పాల్గొన్నారు.




## చేనేత కార్మికుడికి ఎమ్మెల్యే ఆర్థిక సహాయం



జనగామ టౌన్ అక్టోబర్ 8 మేజర్ న్యూస్ సూర్య : జనగామ మండలం ఎల్లంల గ్రామంలోని చేనేత కార్మికుడు బిర్రు వాసు 55సంవత్సరాలు ఆర్థిక ఇబ్బందులతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకు న్నాడు అతనికి ఇద్దరు కుమారులు ఒక కుమార్తె ఆర్థిక ఇబ్బందులతోనే చేనేత వృత్తిపై జీవనం కొనసాగిస్తున్నాడు వృత్తి కుటుంబ పోషణ ఇబ్బందిగా మారినందున చనిపోవడం జరిగింది. చనిపోవడం జరిగింది. ఎల్లంల గ్రామంలో చేనేత కార్మికుడి మరణవార్త తెలుసుకున్న జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి హైదరాబాదులో ఉన్నందున భారతి సొసైటీ ఇన్చార్జి అధ్యక్షులు గుర్రం నాగరాజు ద్వారా 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగినది.

## ఎన్నికల నామినేషన్ కౌంటర్ ఏర్పాటు

**- ఎంపీడీవో విజయ**

దంతాలపల్లి,అక్టోబర్ 8 మేజర్ న్యూస్ (సూర్య): దంతాలపల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో ఎన్నికల నామినేషన్ కౌంటర్ ను ఏర్పాటు చేసినట్లు ఎంపీడీవో విజయ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ






ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల నిర్వాహంలో భాగంగా నామినేషన్ కౌంటర్ ను ఏర్పాటు చేసినట్లు జరగబోవు స్థానిక ఎన్నికలకు అన్ని గ్రామాల్లో పోలింగ్ బూత్లను ఏర్పాటు చేసి, అన్ని సౌకర్యాలను కల్పించామని, ఎన్నికల్లో బూత్ లెవెల్ అధికారులు అనుసరించాల్సిన పద్ధతుల గురించి అవగాహన కల్పించినట్లు తెలిపారు.

## తెలంగాణ జానపద ఉద్యమ కళాకారులకు అండగా నిలుస్తా



పర్వతగిరి ( సెప్టెంబర్ 8) సూర్య న్యూస్: తెలంగాణ జానపద, ఉద్యమ కళాకారులకు అండగా నిలుస్తానని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత హామీ ఇచ్చారు. బుధవారం బంజారాహిల్స్ లోని తెలంగాణ జాగృతి కార్యాలయంలో తెలంగాణ జానపద, ఉద్యమ కళాకారులతో ఆమె సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ, తెలంగాణ వారసత్వ జానపద కళారూపాలను కాపాడుతూ రేపటి తరాలకు తెలియజేస్తోన్న కళాకారులు దుర్భర పరిస్థితుల్లో జీవనం సాగించడం విచారకరమన్నారు. కళాకారులకు గుర్తింపు కార్డులు, పింఛన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఒగ్గు డోలు, కోలాటం, బుర్రకథ, ఒగ్గు కథ, చిందు యక్షగానం, బంజారా కడ్డి తంత్రి, కూన పులిపటం, శారద కథలు, హరికథ, గోండి, తోటి, ఆదివాసీ, కిన్నెర తదితర జానపద కళారూపాలను పరిరక్షించేందుకు ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలన్నారు. జానపద కళల పరిరక్షణకు ప్రత్యేక పాలసీ రూపొందించి అమలు చేయాలన్నారు. ఈ సందర్భంగా వివిధ జానపద కళారూపాలను కళాకారులు ప్రదర్శించారు.